జిల్లాస్థాయి-2023 యువజన ఉత్సవాలు విజయవంతం చేయాలి
అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠీ

నవతెలంగాణ- ములుగు

2023 జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా యువ ఉత్సవ్ బ్రోచర్ విడుదల చేశారు. యువత ఈ పోటీలలో పాల్గొని ప్రతిభ చూపి దేశస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనాలని కోరారు. నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో, జిల్లా యువజన క్రీడా కార్యాలయం వారుసంయుక్తంగా జిల్లాలో ఈనెల 14న సోషల్ వెల్ఫేర్ జాకారం క్రీడా మైదానంలో ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఉత్సవాలు నిర్వహిస్తునఆనట్టు తెలిపారు. 15 నుంచి 29 సంవత్సరాల వయసు కలిగిన యువతకు ఐదు ఈవెంట్లలో పోటీలు నిర్వహిస్తారని అన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు నగదు పారితోషికం ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్వేష్, ఆర్డీవో రమాదేవి, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ ప్రేమలత, జిల్లా యువజన క్రీడా అధికారి పివిఆర్ చారి పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

బుధవారం 12 జులై 2023

1

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన నేరెళ్ల శంకర్ చిలువేరు రాజు, అంకం రాజుకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ఎంపీటీసీ శివశంకర్ గౌడ్ బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు అందజేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు బాధితులకు చెక్కు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్, ఘనపూర్ టౌన్ అధ్యక్షులు గుర్రం తిరుపతి గౌడ్, ఘనపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ముప్పిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు

'స్టేషన్' పంచాయతీ @ప్రగతిభవన్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యల పరస్పర ఆరోపణలు, విమర్శల పంచాయతీ ఎట్టకేలకు ప్రగతిభవన్‌కు చేరింది. మంగళవారం ఈ మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను పిలిచి మందలించడం చర్చనీయాంశంగా మారింది. 'తాటికొండ', 'కడియం'పై చేసిన ఆరోపణలపై వివరణ అడిగినట్లు సమాచారం. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ఇలాంటి వివాదాలు పార్టీకి ఇబ్బందిని కలిగిస్తాయని, ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కావద్దని, వివాదాన్ని ఇంతటితో ముగించాలని ఆదేశించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇదిలా ఉండగా 'కడియం'ను కూడా పార్టీ నాయకత్వం పిలిచి మాట్లాడుతుందా ? లేదా ? అన్న విషయం ఆసక్తికరంగా మారింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటుండడంతో పార్టీ శ్రేణులు అయోమయంలో పడిపోయాయి. 'కడియం'పై ఎమ్మెల్యే రాజయ్య వరుసగా వ్యక్తిగత ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో 'కడియం' సైతం 'తాటికొండ'పై తీవ్ర ఆరోపణలు చేశారు. పరస్పర ఆరోపణలతో పార్టీ ప్రతిష్ట తీవ్రంగా దెబ్బ తినే ప్రమాదం ఏర్పడింది. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఎస్సీ కాదని, ఆయన కూతురు బిసి సామాజికవర్గానికి చెందినదని, 'కడియం' అవినీతిపరుడని, ఆయన అవినీతితో సంపాదించిన ఆస్తుల వివరాలు తన వద్ద వున్నాయని తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్‌కౌంటర్ల సృష్టికర్త 'కడియం' అంటూ చేసిన ఆరోపణలు చర్చకు దారితీశాయి. ఈ విషయాలన్నింటినీ 'కడియం' పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో మరోమారు ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బహిరంగ విమర్శలకు దిగడంతో 'కడియం' సైతం ప్రెస్‌మీట్ పెట్టి రాజయ్యపై తీవ్ర ఆరోపణలు చేశారు. దళిత బంధు పథకంలో డబ్బులు తీసుకొని లబ్దిదారులను ఎంపిక చేశాడని, తన వద్ద సాక్ష్యాధారాలున్నాయని, సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నాడని 'తాటికొండ'పై ఆరోపణలు చేశారు. ఆయన కుటుంబం గురించి మాట్లాడితే ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. నేను అవినీతితో సంపాదించిన ఆస్తులను బయటపెడితే ఇప్పుడు నియోజకవర్గంలోని దళితులకు రాసిస్తానని 'కడియం' బహిరంగ సవాల్ విసిరారు. సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పెద్ద సంఖ్యలో ఎన్‌కౌంటర్లు జరిగాయి. అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా వున్న తాటికొండ రాజయ్య ఆ ఎన్‌కౌంటర్లకు బాధ్యత వహిస్తే, నేను ఎమ్మెల్యేగా వున్నప్పుడు జరిగిన ఎన్‌కౌంటర్లకు కూడా నేను బాధ్యత వహిస్తానన్నారు. ఈ వ్యవహారం బిఆర్ఎస్ పార్టీలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశంగా కావడంతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం ఎట్టకేలకు స్పందించింది.



తాటికొండ'కు మందలింపు..

'స్టేషన్'లో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల మాటలయుద్ధం ప్రగతిభవన్‌కు చేరింది. దీంతో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హైద్రాబాద్‌కు వెళ్లి ఆయన్ను కలుసుకున్నారు. ఈ క్రమంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇలాంటి వివాదాలు సృష్టించడం పార్టీకి నష్టదాయకమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కావద్దని 'తాటికొండ'ను మందలించినట్లు ప్రచారం జరుగుతుంది. 'కడియం'పై చేసిన ఆరోపణలపై వివరణ కోరినట్లు తెలిసింది. 'తాటికొండ' వివరణ ఇచ్చినా వివాదాలకు ఆస్కారం ఇవ్వద్దని స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. 'తాటికొండ'పై వచ్చిన ఆరోపణలపై కూడా వివరణ అడిగినట్లు ప్రచారం జరుగుతుంది.



'కడియం'ను పిలిచేనా..?

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం 'తాటికొండ'ను పిలిచి మందలించిన నేపథ్యంలో ఈ వివాదానికి సంబంధించి ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కూడా పిలుస్తారా ? లేదా ? అన్న చర్చ అటు బిఆర్ఎస్‌లో ఇటు బయట చర్చనీయాంశంగా మారింది. 'కడియం'పై వరుసగా ఆరోపణలు, వ్యక్తిగత ఆరోపణలు చేయడంతో 'తాటికొండ'ను మందలించడం బిఆర్ఎస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భవిష్యత్‌లో ఏ నియోజకవర్గంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పరిధులు, పరిమితులు దాటకుండా పార్టీ నాయకత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది.



4గురు ఇన్స్‌పెక్టర్లు, 17 మంది ఎస్సైలు బదిలీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నలుగురు ఇన్స్‌పెక్టర్లు, 17 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ పోలీసు కమిషనర్ ఏవీ రంగనాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్స్‌పెక్టర్ జి వెంకటరత్నం వీఆర్ నుండి పరకాలకు, పరకాల సిఐ పి కిషన్ వీఆర్‌కు, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ కె రామకృష్ణ గీసుగొండకు, గీసుగొండ సిఐ ఎస్ రాజు వీఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఎస్సై పేరు	ప్రస్తుత పోస్టు	బదిలీ
1. డి. విజయ్‌కుమార్	హసన్‌పర్తి	రాయపర్తి
2. బి. రాజు	రాయపర్తి	మడికొండ
3. డి. రాజు	టాస్క్‌ఫోర్స్	విఆర్
4. బి. శ్రవణ్‌కుమార్	స్టేషన్‌ఘన్‌పూర్	కొడకండ్ల
5. ఎల్. కొమురెల్లి	కొడకండ్ల	ఇంతేజార్‌గంజ్
6. వి. నవీన్‌కుమార్	దుగ్గొండి	ఐనవోలు
7. జి. వెంకన్న	ఐనవోలు	ఇంతేజార్‌గంజ్
8. ఇ. వీరభద్రరావు	శాయంపేట	పర్వతగిరి
9. డి. దేవేందర్	పర్వతగిరి	కమలాపూర్
10. ఇ. నర్సింహారావు	మడికొండ	టాస్క్‌ఫోర్స్
11. ఆర్. రణధీర్	కాజీపేటట్రాఫిక్	వరంగల్‌ట్రాఫిక్
12. ఆర్. రామారావు	వరంగల్‌ట్రాఫిక్	కాజీపేటట్రాఫిక్
13. జె. నాగరాజు	ఇంతేజార్‌గంజ్	స్టేషన్‌ఘన్‌పూర్
14. వంశీకృష్ణ	విఆర్ మిల్స్‌కాలనీ	టాస్క్‌ఫోర్స్
15. కె. కిషోర్	విఆర్	హసన్‌పర్తి
16. వి. చరణ్‌కుమార్	కమలాపూర్	విఆర్
17. ఎండి రవూఫ్	విఆర్	పాలకుర్తి



ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేడమే లక్ష్యం : జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ - ములుగు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎస్పీ గౌస్ ఆలం ఆదేశించారు. రాబోవు ఎన్నికలను సజావుగా జరిపించే క్రమంలో భాగంగా మంగళవారం తన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. గతంలో జరిగిన ఎన్నికలను, ఆయా ఎన్నికలలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు అనుగుణంగా మెరుగ్గా ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికను రూపొందించారు. గత ఎన్నికల సమయంలో ములుగు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లలో జరిగిన అవాంఛనీయ సంఘటనలు, క్రిటికల్ పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసులు వాటి వివరాలు పరిశీలించారు. రాబోవు ఎన్నికలలో మళ్లీ అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు వివరించారు. గత ఎన్నికల డేటాను తెప్పించుకొని రాబోవు ఎన్నికల సంబంధిత పనులపై చర్చించారు. 2018, 2019 ఎన్నికల సమయంలో నమోదైన నేరాల జాబితాను అధికారులందరిచే తెప్పించుకొని ఆ కేసుల ప్రస్తుత స్థితితో పాటు కేసుల సిడి ఫైల్‌లను తెప్పించుకున్నారు. ఆ సమయంలో జరిగిన నగదు స్వాధీనం స్థితి, నిర్దోషి కేసుల తీర్పు కాపీలు ఎఫ్ఐఆర్ సూచిక వంటి అంశాలను పరిశీలించారు. రాబోవు 2023-2024 ఎలక్షన్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ ప్రణాళికను సిద్ధం చేశారు. భౌతికంగా పోలింగ్ స్టేషన్లను సందర్శించి వాటి స్థితి గతులను, వాటి క్లిష్టత, దుర్బలత్వ ప్రమాణాలను తెలియజేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల డేటాను తెప్పించుకొని ప్రమాదానికి కారణాలను, గత సంవత్సరం సిడి ఫైల్‌లు, ఐఆర్ఏడి నివేదిక, హాట్ స్పాట్ సైట్‌లు వంటి అంశాలు, రోడ్డు భద్రతా చర్యలు వాటికి తీసుకోవాల్సిన చర్యలు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను పరిశీలించారు. గత సంవత్సరం వరదల వివరాలు ముంపు ప్రాంతాలను గుర్తిం చడం , వరద తాకిడిని తట్టుకుని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఇచ్చిన శిక్షణ వివరాలు, ప్రస్తుత వర్షాకాలంలో వరద సంసిద్ధత పై చర్చ నిర్వహించారు. పెండింగ్‌లో కేసుల పరిశీలన నిర్ధారణ వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సమావేశంలో ఓఎస్డీ అశోక్ కుమార్, ఏఎస్పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, అదనపు ఎస్పి సదానందం, ఎస్డిపిఓ రవీందర్, డీఎస్పి డిసిఆర్బి సుభాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు రంజిత్ కుమార్, శంకర్, రాజు, ఆర్ఐ ఎంటీఓ కిరణ్, ఎస్ఐలు తాజుద్దీన్, తిరుపతిరావు, కరుణాకర్‌రావు, వెంకటేశ్వర్లు, హరీష్, సురేష్, కృష్ణప్రసాద్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ- కాటారం

రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలనకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మంథని నియోజకవర్గంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంథని ఆర్డిఓ వీర బ్రహ్మాచారి మంగళవారం పర్యటించారు. కాటారం మండల కేంద్రంలోని 145, 146, 147 పోలింగ్ బూత్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికలు సక్రమంగా నిర్వహించడానికి పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట కాటారం తాసిల్దార్ జివాకర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు ఉన్నారు.

మేడిగడ్డ బ్యారేజీ 12 గేట్లుఎత్తివేత

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో కాళేశ్వరానికి వరద వస్తోంది. దీంతో అధికారులు మేడిగడ్డ బ్యారేజీ 12 గేట్లు ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. మంగళవారం మేడిగడ్డ బ్యారేజీకి 39560వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది దీంతో 12 గేట్లు తెరిచి 36వేల826 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నా రు. మేడిగడ్డలో 98.90 టీఎంసీల నీటి నిల్వకు చేరింది.ఎగువన కురుస్తున్న వర్షా లకు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యా రేజీలు జలకళను సంతరించుకుని పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. మహా రాష్ట్ర నుంచి వస్తున్న ప్రాణహిత నది జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదే వపూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి నదిలో చేరుతోంది. ఈ కారణంగా గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. అన్నారం బ్యారేజీలోకి ఎగువ నుంచి 12826 క్యూసెక్కుల నీరు వస్తోంది. బ్యారేజీ పూర్తి నీటి సామర్థ్యం 10.87 టీఎంసీలకుగాను ప్రస్తుతం 7.96 టీఎంసీల నీరు నిల్వ ఉంది. బ్యారేజీ పూర్తి నీటిమట్టం 119.00 మీటర్లకు గాను ప్రస్తుతం117.70 మీటర్ల నీరు ఉంది.

రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి : చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ- హన్మకొండ

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ వద్దు కేవలం మూడు గంటలు చాలు అని చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ హనుమకొండలోని కాళోజీ జంక్షన్ వద్ద కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల క్షేమం కోసం 24గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా, విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పథకాలను దేశవ్యాప్తంగా రైతులకు అందించాలనే సంకల్పంతో 'ఆప్ కీ బార్ కిసాన్ సర్కార్' అనే నినాదంతో కేసీఆర్ ముందుకెళ్తున్నారని అన్నారు. దేశమంతా ఇప్పుడు సర్కార్ అనే నినాదం మారు మోగుతోందని దేశ ప్రజలు, దేశ వ్యాప్తంగా రైతులు సీఎం కేసీఆర్ వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర రైతాంగానికి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పకుంటే తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని పాతర పెడతామని హెచ్చరించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి అనేక మంది రైతులను బలితీసుకుందని అన్నారు. కేంద్ర మంత్రుల కొడుకులు వారి వాహనాలతో తొక్కించి రైతులను హత్య చేశారని గుర్తుచేశారు. ఈ రెండు జాతీయ పార్టీలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. రైతుల గురించి ఆలోచించే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, చీకటి శారద ఆనంద్, పులి రజనీకాంత్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





వల్మిడి ఆలయ పనులు వేగవంతం చేయాలి
జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

నవతెలంగాణ-పాలకుర్తి

టూరిజం ప్యాకేజీలో వల్మిడీ ఆలయ పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య సూచించారు. మండలంలోని వల్మిడిలో జరుగుచున్న ఆలయ అభివృద్ధి పనులను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రామాలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కొండపై ఉన్న శ్రీ ఆండాళ్ అమ్మవారి గుడి, కోనేరు వద్ద సందర్శకుల సౌకర్యార్థం మెట్ల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, కొండపై ప్లాంటేషన్ ఏర్పాటు చేసి వేప, మేడి, అల్లో నేరేడు, ఉసిరి తదితర మొక్కలను నాటాలని సూచించారు. కొండ ప్రాంగణంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయ పనులు, తదితర పనుల పురోగతిపై సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అంతకుముందు మండల కేంద్రంలోని మన గ్రోమోర్‌ను జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్‌తో కలిసి సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. నాణ్యమైన విత్తనాలను అందించాలని ఆదేశించారు. అన్ని రకాల రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలోని లక్ష్మీనారాయణ పురం శివారులో గల మారమ్మ ఆలయ బండ వద్ద ఏర్పాటు చేసే హరిత హోటల్ నిర్మాణ ఏర్పాట్లపై అధికారులతో పరిశీలించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డిఓ గూడూరు రామ్‌రెడ్డి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు పిఆర్,ఆర్ అండ్ బి,మిషన్ భగీరథ, ఈఈలు చంద్రశేఖర్, హుస్సేన్, శ్రీనివాస్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి కెఆర్ లత, ఆర్డీఓ కృష్ణవేణి, టూరిజం అధికారి గోపాలరావు,తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, వ్యవసాయ అధికారిని పెద్దిరెడ్డి వరలక్ష్మీ, ఏఈఓ ముత్తినేని వెంకటేష్, ఆలయ సలహాదారు వీరమల్ల బాబురావు, సర్పంచ్ కత్తి సైదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతను పరిశీలించిన కలెక్టర్

లింగాలఘణపురం : మండలం లోని సిరిపురం గ్రామంలో పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న ఇంకుడు గుంతను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. మొక్కల సంరక్షణను తనిఖీ చేశారు. గ్రామ అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ మర్రి లక్ష్మీ భాస్కర్ రెడ్డి, డీఆండీఓ పీడీ రామిరెడ్డి, పీఆర్,ఆర్అండ్‌బీ, మిషన్ భగీరథ ఈఈలు చంద్రశేఖర్, హుస్సేన్, శ్రీనివాస్, ఉద్యానవనశాఖ అధికారి కెఆర్ లత, ఆర్డీఓ కృష్ణవేణి, కాంట్రాక్టర్ నరసింహారెడ్డి, టూరిజం అధికారి గోపాలరావు, డిఏఓ వినోద్‌కుమార్, తాహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

నవతెలంగాణ-వరంగల్/హన్మకొండ

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 2022 మార్చిన రూ.2వేలు పెంచుతున్నట్లు సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. కానీ, నేటి వరకు పెంచిన వేతనాలు ఇవ్వడం లేదని, ఏరియల్‌తో సహా చెల్లించాలని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనం వెయ్యి రూపాయలు కూడా ఐదు నెలల నుండి ఇవ్వడం లేదన్నారు. కోడి గుడ్డుకు అదనంగా రూపాయి నర వారే భరిస్తున్నట్టు చెప్పారు. అట్టి డబ్బులు ఇప్పటి వరకు ప్రభుత్వం ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. కార్మికుల పట్ల రాజకీయ ఒత్తిళ్ల మానుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే బడ్జెట్ కేటాయించి పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరారు. కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కొత్తగా మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. వారికి కనీస వేతనం నెలకు రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ మూడు రోజుల టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి పాల్గొని మాట్లాడుతూ ఎంతో పోరాడి సాధించుకున్న జీవో విడుదల చేసిందని ఎప్పటి నుండి పెంచిన వేతనాలు అమలు చేస్తారో నిర్దిష్టత లేదన్నారు. 2022 మార్చి 15నుండి ఏరియల్‌తో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం నిర్వహణకు ఏటా బడ్జెట్ కాకుండా ప్రభుత్వాలు కోతలు విధిస్తున్నాయని తెలిపారు. దీంతో కార్మికులు అప్పులు చేసి వంట చేయడంతో పాటు అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. కొత్త మెనూను ప్రభుత్వం సవరించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు రజిని, సారిక, అనసూర్య, జన్ను మేరీ, చింత ఎల్లమ్మ, దార సుజాత, అంకం మల్లికాంబ, పోలేపాక లక్ష్మీ, భైరవణ సర్వజన, అన్న ఉమా, కుమ్మరి రాజు, సీఐటీయూ నాయకులు గున్నాల ప్రభాకర్, యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.





పెంచిన వేతనలను వెంటనే చెల్లించాలి

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలను, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధర్మల రామ్మూర్తి కోరారు. మంగళవారం మూడు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా రెండవ రోజు హనుమకొండ డీఈఓ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. గత 22 సంవత్సరాల నుండి మధ్యాహ్నం భోజన కార్మికులుగా పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారని అన్నారు. వారికి రావలసిన బిల్లులు, గౌరవ వేతనాలు ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో మా ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్లాలని నిర్ణయించామని మా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు జీవో నంబర్ 8/2023 వెంటనే అమలు చేయాలన్నారు. వంట సరుకులు, కోడిగుడ్లు ,వంట పాత్రలు ,గ్యాస్ సిలిండర్లు ,స్టౌలు ప్రభుత్వమే సరఫరా చేస్తామని అన్నారని, ఇంతవరకు సరఫరా చేయలేదని అన్నారు. కేరళ ప్రభుత్వం రోజుకు 600 రూపాయలు చెల్లిస్తున్నట్టు తెలంగాణ ప్రభుత్వం కూడా చెల్లించాలని కోరారు. వందమంది విద్యార్థులు ఉన్నచోట 25 :1 పనిచేసే పద్ధతిలో నియమించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని 9 ,10 విద్యార్థులకు వడ్డించినందుకు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జక్కు రాజు గౌడ్, నిమ్మల రామ్మూర్తి, గడ్డం లలిత ,ల్యాగ విజయ బాసెట్టి అనిత, దామెర కవిత, ఎడ్ల మంజుల, సధిరం శాంత, విజయ,అజమత్ బేగం,జనగాని లక్ష్మి,కల్పన ,ఇందిరా తదితరులు పాల్గొన్నారు



పెండింగ్ బిల్లులు చెల్లించే వరకూ సమ్మె

నవతెలంగాణ-భూపాలపల్లి

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని, లేదంటే సమ్మె కొనసాగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. కొరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ 2022 ఫిబ్రవరిలో వంట కార్మికులకు వేతనం పెంచుతున్నట్లు అసెంబ్లీలో ప్రకటించడం జరిగిందని, కానీ జీతాలు అందని సందర్భంగా చేసిన మరొక పోరాటం వల్ల ఫిబ్రవరి 2023 జీతం పెంచుతున్నట్లు జీవో 8 విడుదల చేయడం జరిగిందన్నారు. నేటికి ఐదు నెలలు కావస్తున్న వేతనం చెల్లించలేదని అన్నారు. పెంచిన గౌరవ వేతనాలను చెల్లించాలని, పెండింగ్ బిల్లులు తొమ్మిది నెలల నుండి రావాల్సి ఉందని, అవి విడుదల చేయాలని కోరారు. తదితర సమస్యలు అన్నింటిని పరిష్కరించాలని కోరారు. మధ్యాహ్న భోజన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ, మధ్యాహ్న భోజన జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగురమేష్, కడారి భవాని, భాగ్య, పద్మ, భానుమతి,సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండలంలోని ఎంఆర్‌సి కార్యాలయం వద్ద మంగళవారం టోకెన్ సమ్మెలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షురాలు పద్మ, మండల అధ్యక్షురాలు శారద,కార్యదర్శి సమ్మక్క, వెంకటమ్మ పార్వతి, సుమలత, మల్లమ్మ, కమలమ్మ,బుజ్జమ్మ, జిల్లా గౌరవ అధ్యక్షులు.కుమ్మరి చిన్న లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

అటవీ గ్రామాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూపాలపల్లి



రాష్ట్ర ప్రభుత్వం అటవీ గ్రామాల అభివృద్ధికి కోట్ల నిధులు కేటాయించి ప్రత్యేక కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలం అటవీ గ్రామాలలో పర్యటించి నందిగామ,పంది పంపుల, అజాం నగర్ గ్రామలూ దాదాపు రూ. 5 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. పందిపంపుల గ్రామం నుండి స్తంభంపల్లి వరకు రూ.1.56 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన,పందిపంపుల గ్రామా గిరిజనులకు 79 ఎకరాల పోడు భూముల హక్కు పత్రాలను 22 మంది లబ్దిదారులకు అందజేశారు.అజాంనగర్ గ్రామంలో చిన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆజాంనగర్ గ్రామంలో రూ.5 లక్షలతో చిన్నకేశవ ఆలయం వరకు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. మున్నూరుకాపు, పెరక కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాలకు రూ.20 లక్షలతో శంకుస్థాపన చేసారు. ఆజాంనగర్ గ్రామం నుండి పెగడపల్లి గ్రామం వరకు రూ.30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం అజాంనగర్ గ్రామ కేంద్రంలో స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు, రైతు భీమా లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతు పక్షపాతిగా కేసీఆర్ నిలిచాడన్నారు. ప్రభుత్వ సహకారంతో అటవీ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. సభ వేధిక ద్వారా అజాంనగర్ గ్రామానికి మరో రూ.25లక్షలు కేటాయిస్తూ హామీ ఇచ్చారు.మూడవ సారి కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షు రాలు గండ్ర జ్యోతి, జడ్పీ వైస్ చైర్మన్ కల్లెపు శోభ రఘుపతిరావు, ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్, సర్పంచ్, ఎంపీటీసీ సునీత,మండల పార్టీ అధ్యక్షుడు పిన్రెడ్డి రాజిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మేటి రవీందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సీత్ల భవాని పండుగ

నవతెలంగాణ- తాడ్వాయి



గిరిజనులు ఏటా పెద్దపుశాల కార్తిలో నిర్వహించుకునే సీత్ల భవాని పండుగ ను మండలంలోని నార్లాపూర్ లంబాడీలు మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. గ్రామ పొలిమేర వద్ద గిరిజనుల ఆరాధ్య దైవాలను ఏడుగురిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పులతో యువతులు మహిళలు చిన్నారులు నృత్యాలు చేసుకుంటూ వెళ్లి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని ప్రజలు పశుపక్షాదులు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని నైవేద్యాలు సమర్పిం చారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ధారావత్ దేవా నాయక్ మాట్లాడుతూ సీత్ల భవాని పండుగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న గిరిజన, లంబాడీల సంస్కతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే పండుగ అన్నారు. ఉపసర్పంచ్ అజ్మీర రతన్ సింగ్, టిడిపి నియోజకవర్గస్థాయి నాయకులు ధారావత్ దేవానాయక్, మంగులాల్, తదితరులు పాల్గొన్నారు.



గోవిందరావుపేట : మండలంలోని పస్రా గ్రామంలో మంగళవారం బంజారా కుల సంఘాల ఆధ్వర్యంలో సమీప అడవిలో సిత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. డప్పు చప్పుళ్లతో... బంజారా సాంస్కతిక సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా పండుగను నిర్వహించారు. దాటుడుపండుగ చేసుకునే ఆనవాయితీ కొనసాగించాలని టేస్టా జిల్లా అధ్యక్షులు భూక్య సక్కునాయక్ అన్నారు. సాంసోత్ రాజన్న, భూక్య హాంజి నాయక్, లకావత్ షేట్యా నాయక్, మున్నానాయక్, బిక్య సోంలా, రాంబాబు, లక్కు, ఉమేష్, వెంకన్న, సుమలత, భద్రమ్మ, పీరమ్మ, హరిలాల్, గోపి, రవి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు సాధనకు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కింద జాతీయ అవార్డు సాధనకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం మండలంలోని మొట్లపల్లి గ్రామాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలోని వ్యక్తిగత, కమ్యూనిటీ మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, సిసి రోడ్లు, అంగన్వాడి సెంటర్, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు, గ్రామ సర్పంచ్‌కు సూచించారు. ఆయన వెంట డీఆర్‌డీఓ పీఓ పురుషోత్తం, తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీడీవో కష్ణవేణి, సర్పంచ్ నరహరి పద్మ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ కల్పన, ఎంపీఓ, ఏపీఓ, తదితరులు ఉన్నారు.

మేలైన విత్తనాలు అందించడమే లక్ష్యం



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రైతులకు మేలైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర విత్తనాభివద్ధి సంస్థ పనిచేస్తుందని ఆగ్రో రైతు సేవ కేంద్రం ప్రోప్రైటర్ ఎలేటి నరసింహా రెడ్డి,వరంగల్ వితనాభివద్ధి సంస్థ అధికారి భిక్షపతి తెలిపారు. మంగళవారం మండలంలోని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో విత్తన రథం ప్రచారంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సీడ్స్ వద్ధి చేసే విత్తనాలను వివిధ ఆగ్రోస్ పీఎసీఎస్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం జరుగుతుందన్నారు. రైతులు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, పిఎస్‌సిఎస్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్ : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేడు జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ కోరారు. మంగళవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పాఠ్యపుస్తకాలు అందించి, ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ అందించాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. మన ఊరు -మన బస్తీ -మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలన్నారు..ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేసి మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్న ఫీజులు నియంత్రించి, ఫీజు నియంత్రణ చట్టం చేయాలన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు ఇచ్చి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు.పెండింగ్ లో ఉన్న రూ.5,177 కోట్ల ఫీజురీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని అన్నారు. రెగ్యూలర్ కోర్సులను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా మార్చి ఫీజులు వసూళ్లు చేయడాన్ని వెనక్కి తీసుకోని రెగ్యూలర్ కోర్సులుగా మార్చాలన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలని కోరారు. గురుకులాలు, కెజీబివిలు, హస్టల్స్ సౌకర్యాలు కల్పించి, అద్దె భవనాలలో నడుస్తున్న వాటికి స్వంత భవనాలు నిర్మించాలన్నారు. నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని, విద్యార్థులందరికి ఉచితంగా బస్ పాసులు ఇచ్చి, బస్ సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



విద్యాసంస్థల బంద్‌కు సంపూర్ణ మద్దతు : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ - ములుగు

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌లో తాము ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమైన నెల రోజులు గడుస్తున్నా ఇంకా పాఠ్యపుస్తకాలు అందలేదని, అనేక స్కూళ్లలో సమస్యలు నెలకొని ఉన్నాయన్నారు.మరికొన్ని పాఠశాల మూసివేస్తున్న దుస్థితి ఉందన్నారు. ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. స్కూల్లోనే బుక్స్, షుఉస్ ఇతర సామాగ్రి ఎక్కువ రేట్లకు అమ్ముతూ తల్లిదండ్రులపే మోసం చేస్తున్నారని వీటిపై నియంత్రణ లేదని అన్నారు. నేటి బంద్‌కు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు కలువల రవిందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, ఉపాధ్యక్షులు జి రమేష్ సునీల్, తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-గోవిందరావుపేట

విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ నేడు నిర్వహించ తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను అందరూ సహకరించి జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ సభ్యులు సిరిపల్లి జీవన్ అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో మండలం సభ్యుల సమావేశం నిర్వహించారు. జీవన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించి బీసీ సంక్షేమ హాస్టల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న ఆన్లైన్ పద్ధతిని రద్దు చేయాలని అన్నారు. విద్యా రంగానికి సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. విద్యా రంగ పరిరక్షణ కోసం సాగే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మండల నాయకులు అరవింద్, అరుణ్ గణేష్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌కు డివైఎఫ్ఐ మద్దతు

నేడు విద్యాసంస్థల బంద్‌కు డీవైఎఫ్ఐ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని ఆ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు బి సంజీవ అన్నారు. మండలంలోని పస్రా గ్రామంలో స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయంలో మండల నాయకులు పిట్టల అరుణ్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సంజీవ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్స్ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా విద్యార్థులకు అవసరమైన కనీస అవసరాలతో పాటు పౌష్టికాహారం ఉపాధ్యాయుల కొరత పాఠ్యపుస్తకాలు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్‌చేశారు. జక్కువేను మాదాస్, శ్రావణ్, జిట్టబోయిన అరవింద్, గణేష్ షారుక్, శీను, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



కాటారంలో సీపీఐ(ఎం) కార్యాలయం ప్రారంభం

ప్రజలకు అండగా ఎర్రజెండా : బందు సాయిలు

నవతెలంగాణ - కాటారం

కాటారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయాన్ని పార్ట జిల్లా కార్యదర్శి బందు సాయిలు ప్రారంభించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బందు సాయిలు మాట్లాడుతూ మండల ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో తమ పార్టీ ఆఫీసును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలు, యువకులు, పోడు సాగుదారులు, గిరిజనలు, అసంఘటిత కార్మికులు, సకల జనుల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా పనిచేస్తుందని అన్నారు. కాటారం పరిసర ప్రాంతాలలో అసైన్డ్ భూములను కొంతమంది రాజకీయ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రానున్న రోజులలో పేదవాళ్ల గుడిసెలు వేసుకున్నందుకు కనీసం ప్రభుత్వ స్థలం లేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఎలాంటి సమస్య వచ్చిన పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. పోడు భూముల కోసం పోరాటం చేసిన పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. 2017లో మహాజన పేరుతో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం 450 కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు తెలిపారు. తద్వారా ప్రజా సమస్యలను గుర్తించి కాటారంలో ఆఫీస్ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కాటారంలో ఎర్ర జెండా బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్టీ జిల్లా నాయకులు కంపేటి రాజన్న మాట్లాడుతూ గుడిసెలు వేసుకున్న వారికి సీపీఐ(ఎం) అండగా ఉంటుందని అన్నారు. గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పోలం రాజేందర్ మాట్లాడుతూ... కాటారంలో పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేయడం సంతోషకరమని కొనియాడారు. పేదల పక్షాన సీపీఐ(ఎం) పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్, బిఎస్పి నాయకులు కందుగుల రాజన్న, జిల్లా కమిటీ సభ్యులు గుర్రం దేవేందర్, వెలిశెట్టి రాజయ్య, ప్రీతి, లక్ష్మి, సకినాల మల్లయ్య, బొడ్డు స్మరణ, కిషోర్, రమేష్, శేఖర్, శ్రీలత, కవిత, నవీన్, ప్రత్యూష హకీమ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

మెనూ ప్రకారం భోజనం అందించాలి : ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ-ములుగు

మెనూ ప్రకారం భోజనం అందించాలని ఏటూరు నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. మంగళవారం జాకారంలోని మినీ గురుకులం సంస్థను సందర్శించి తాగునీటి వనరుల లభ్యతపై హెడ్ మాస్టర్‌తో ఆరా తీశారు. విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేస్తూ వారితో సంభాషించి ఆహార రుచిపై ఆరా తీశారు. మెనూ అమలుపై వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యా యులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. విద్యార్థుల రోజువారీ కార్యకలాపాలు, షెడ్యూల్ ప్రకారం ప్రారంభమయ్యే సిలబస్, విద్యార్థుల రిపోర్టింగ్ స్థితి, మెనూ చార్ట్, షెడ్యూల్ ప్రకారం అన్ని అకడమిక్ క్యాలెండర్‌లను అనుసరించాలని అన్నారు. అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి, గుడ్లు, కూరగాయల పరిమాణం కొనుగోలు అందించడంపై హెడ్ మాస్టర్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తాజా వస్తువులను అందించడానికి రెండు రోజులకు ఒకసారి గుడ్లు, కూరగాయలు వస్తువులను కొనుగోలు చేయాలని ఆదేశించారు. తరగతి గదులు, డార్మిటరీలు, స్టోర్ రూమ్‌లలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్‌కు ఫోన్‌లో ఆదేశించారు.

తాడ్వాయి ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంగళవారం ఏటూర్ నాగారం ఐటీడీఏ పీవో అంకిత్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో వసతులు ఎలా ఉన్నా యో పరిశీలించారు. విద్యార్థులకు అందే నోట్ పుస్తకాలు, యూనిఫాం దుస్తులు, పాత్రలు పంపిణీ ఎలా చేస్తున్నారని ఆరా తీశారు. గత ఏడాది విద్యా సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, సిబ్బంది మరమతులు పై ప్రధానోపాధ్యాయులు పద్మతో ఆరా తీశారు. రాత్రి స్టడీ అవర్స్ మెనూ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎస్సీ వైద్యులు ఆశ్రమం పాఠశాలలో వైద్య శిబిరాలను నిర్వహి స్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను కూడా అడిగి తెలుసుకున్నారు. జిసిసి సామాగ్రి ఇంకా అందలేదని తెలపడంతో, రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని పిఓ తెలిపారు.అనంతరం వంటగదిని పరిశీలించారు. ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటిం చకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు సంక్షేమం, భద్రత కోసం హాస్టల్ నిర్వాణ మార్గదర్శకాలు అనుసరించాలని ఆదేశించారు. అనంతరం తరగతి గదులు వసతి గృహాలు అవసరమైన ట్యూబ్లైట్లను వెంటనే అందించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఫోన్‌లో ఆదేశించారు. కాంటిజన్స్ వర్కర్లకు జీతాలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల టాయిలెట్, వంటగది బ్లాక్‌లు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. హెచ్ఎం పద్మ, వార్డెన్ మోకాళ్ళ లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోస్టర్ తయారీ పోటీలు

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి ని




నవతెలంగాణ- ములుగు

ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పరికరాల సురక్షిత వినియోగం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు జనాభా దినోత్సవం పై, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కలిగి ఉండి కాలుష్యాన్ని నివారిం చడం, ప్రకతి సమతుల్యతకు తోడ్పడాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, మోసాలను అరికట్టే విధంగా అవగాహన కలిగి వారి తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని తెలిపారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్వాయి విద్యార్థిని అక్షయ మొదటి స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పస్రా విద్యార్థిని రశ్మిత రెండవ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండారుపల్లి విద్యార్థి సాత్విక్ తృతీయ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకుప్రోత్సాహక బహుమతి, ప్రశంసా పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి వ్యవహరించగా డిసిఇబి కార్యదర్శి విజయమ్మ, కోఆర్డినేటర్లు రాజు, సాంబయ్య, రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలి

జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్



నవతెలంగాణ-పాలకుర్తి

ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టి ఆర్థిక అభివృద్ధిని సాధించాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన సముద్రాల అశోక్ సాగు చేసిన ఆయిల్ ఫామ్ సాగును జిల్లా ఉద్యాన శాఖ అధికారి కెఆర్ లతతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర ప్రదర్శనలో నీటి సదుపాయం కలిగిన ప్రతి రైతు ఆయిల్ ఫామ్ పంట సాగుకు మొగ్గు చూపాలని, మొక్కలు నాటినప్పటి నుండి నాలుగు సంవత్సరాల తర్వాత దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు ఎలాంటి పెట్టుబడి లేకుండా ఆదాయం వస్తుందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడులు పొందవచ్చునని అన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగుకి ప్రోత్సాహం కింద ప్రభుత్వం నుంచి మొక్కలకు డ్రిప్పు ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుపై గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు రైతుబంధు సమితి కోఆర్డినేటర్లు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో పెద్దిరెడ్డి వరలక్ష్మి, హెచ్ఓ ధీరజ్, ఏఈఓలు సరిత కుమారి, వెంకటేష్, ఫీల్డ్ ఆఫీసర్ వరుణ్ రైతులు పాల్గొన్నారు.

వసతి గృహాలను డీపీఓ వెంకయ్య పరిశీలన



నవతెలంగాణ -తాడ్వాయి

మేడారంలో వనదేవతల దర్శనానికి భక్తుల సౌకర్యార్థం నిర్మించిన వసతి గృహాలను డీపీఓ వెంకయ్య స్థానిక పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్‌తో కలిసి మంగళవారం సందర్శించి పరిశీలించారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెలో ఉండడంతో పారిశుధ్యం లోపించడం మూలంగా పరిస్థితులను పరిశీలించారు. షెడ్ల వద్ద ఉన్న సిబ్బందితో పారిశుధ్య పనులు చేయించారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వెంకటాపురం

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభంమైందని, సీజన్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వంకా రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ దేశంలో పరిపాలన సాగిస్తున్న మతోన్మాద బీజేపిని ఓడించాలని కార్యకర్తల కు పిలుపునిచ్చారు. దేశంలో, అధికారంలోకి బీజేపీ రాకుండా అడ్డుకోవాలని అన్నారు. రాష్ట్రంలో సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, గ్యానం వాసు,చారి, ఆదినారాయణ, రాజేందర్, సంజీవ, పర్షిక రాంబాబు, ఇర్ప శ్రీను, విజయ్, ప్రసాదు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణాలు అందించాలి

తెలంగాణ రైతు సంఘం

జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గఢ్

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులందరికీ కొత్త రుణాలు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బ్యాంకు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష లోపు రుణాలను ఏకకాలంలో మాఫీ చెయ్యాలి. రైతు బ్యాంకు ఖాతాలు ఓల్డ్ లో పెట్టొద్దని పాత బాకీల కింద రైతుబంధు ధాన్యం డబ్బులు ఉపాధి హామీ డబ్బులు జమ చేయకుండా రైతులకు వెంటనే అమలు చేయాలన్నారు. బుక్కు అడ్జస్ట్మెంట్ విధానం ఆపాలని అన్నారు. రైతులు వ్యవసాయం చేయడానికి ప్రస్తుతం పెట్టుబడికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని రైతు బ్యాంకు ఖాతాలో జమ చేసిన రైతుబంధు డబ్బులు రైతులకు ఇవ్వడం లేదన్నారు. యాసంగిలో పంట నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు రూపాయి అందలేదని వానకాలం పెట్టుబడుల కోసం రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆర్బిఐ నిబంధనల ప్రకారం బ్యాంకుల్లో ప్రజల వద్ద సేకరించిన డిపాజిట్ల నుండి 18శాతం చిన్న స్వల్పకార రైతులకు పంట రుణాలు ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ బ్యాంకు మేనేజర్లు అమలు చేయడం లేదని మండిపడ్డారు.ఆర్.బి.ఐ నిబంధనలు అమలు చేయని బ్యాంకు మేనేజర్లపై చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్క యాకయ్య, కాట సుధాకర్, వేల్పుల పెద్ద రాములు, నీరటి కొమురయ్య, ఎర్ర రవి, ఎస్కే ఇక్బాల్, కుమార్, మొగిలి,ప్రసాదు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - స్టేషన్ ఘన్‌పూర్

రాష్ట్ర శాసనమండలి సభ్యులు, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘన్‌పూర్, చిల్పూర్ మండలంలో ఘనంగా జరిగాయి. చిన్న పెండ్యాల గ్రామంలో జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, రాష్ట్రంలోనే రెండో తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, బీఆర్ఎస్ నాయకులు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి, జనగామ అమ్మ ఫౌండేషన్, జిల్లా ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి వేదపండితులచే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుల కుమార్, పోలేపల్లి రంజిత్ రెడ్డి, సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్, లోడెం రజిత రవీందర్, ఎంపిటిసీ తాళ్ళపల్లి ఉమాసమ్మయ్య, దయాకర్, గుర్రం రాజు, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, భూక్య రమేష్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, వైస్ ఛైర్మన్ చిర్రనాగరాజు, డైరెక్టర్లు చల్లారపు శ్యాం రెడ్డి, బత్తుల రాజన్ బాబు, సరిత, రంగు హరీష్, మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య అర్చకులు రవీందర్ శర్మ సౌమిత్రి శ్రీ రంగాచారర్యులు, క్రిష్ణమాచార్యులు, జనగాం యాదగిరి, తాళ్ళపల్లి సమ్మయ్య, ఇల్లందుల హరిబాబు, ఏఎంసీ ఎండి యాకుబ్ పాషా, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

16 నుంచి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర

సీపీఎస్ ఉద్యోగ సంఘం

జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్



నవతెలంగాణ- ములుగు

తెలంగాణ రాష్ట్రంలో పాత పెన్షన్ పునరుద్ధరణకై పోరాటం చేస్తున్న సీపీఎస్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో 33 జిల్లాల మీదుగా జులై 16 నుండి జులై 31 వరకు జరిగే పాతపెన్షన్ సాధన రథయాత్ర లో భాగంగా జులై 22న ఉదయం 11 గంటలకి ములుగు జిల్లా కేంద్రంలో జరగబోయే రథయాత్రను విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యోగ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ముందు యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు మడుగురి నాగేశ్వర్ రావు పాల్గొని మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఉద్యోగులను పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులుగా మార్చి ఉద్యోగుల వద్ధాప్య భవిష్యత్తును పెట్టుబడిదారీ దళారి చేతిలో పెట్టిన దళారి పెన్షన్ విధానంను అంతమొందించాలన్నారు. అబ్ నహీ తో కబీ నహీ అన్న నినాదంతో ఈ రథయాత్ర కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగ సంఘం జిల్లా ట్రెజరర్ నయీముద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు సానికొమ్ము వినీత్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ వినాయక్, మీడియా ఇన్చార్జ్ సమ్మయ్య, జిల్లా పరిషత్ సూపరిండెంట్ సుధాకర్, మండల పరిషత్ సూపరిండెంట్ భాస్కరరావు, వెంకటాపూర్ మండల పరిషత్ సూపరిండెంట్ వైస్ చందర్, జిల్లా పరిషత్ ఉద్యోగులు సౌమ్య రెడ్డి, మండల పరిషత్ ఉద్యోగులు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

నవతెలంగాణ-గణపురం

సింగరేణి గనులలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు పని విధానాల పద్ధతులు పై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథులుగా కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్ మేనేజర్ భాను ప్రసాద్. భూపాలపల్లి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి ఎల్ ప్రసాద్ హాజరై మాట్లాడారు. కార్మికుల రక్షణ అవగాహన పెంపొందించుట కోసం యాజమాన్యం ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందన్నారు. ఏబిసిడి ల మంత్రం, గనుల్లో రక్షణ గురించి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి అవగాహన కల్పించారు. ఏబిసిడిల మంత్రం మీద దృష్టి సారించాలని సూచించారు. ఇది పని ప్రదేశాలలో ప్రమాదాలను నివారిస్తుందని అభిప్రాయపడ్డారు. ఏ అంటే ఆటిట్యూడ్ బి అంటే బిహేవియర్ సి అంటే కల్చర్ డి అంటే డిసిప్లేన్ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరివర్తన చెందాలని రక్షణతో ఉత్పత్తి తీసుకురావాలని సూచించారు. కార్మికులందరూ వారి భద్రత విషయంలో పద్ధతులను మార్చుకొని రక్షణతో పని చేయాలని అన్నారు. తద్వారా వారి కుటుంబ రక్షణకు, సంస్థ రక్షణకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మేనేజర్ సిద్ధిరాములు. వర్క్ మైన్ ఇన్స్పెక్టర్ మాదాసు సుదర్శన్, ఎస్‌పీ ఈసి ఇన్‌చార్జి శ్రీకాంత్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

18న సీఎం కేసీఆర్‌కు అర్చక ధన్యవాద తీర్మాణసభ

నవతెలంగాణ-ములుగు

జూలై 18న జనగామలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు అర్చక ధన్యవాద తీర్మాణసభ ఏర్పాటు చేసినట్లు తెలంగాణ అర్చక సంఘం అధ్యక్షులు దక్షిణామూర్తి తెలిపారు. జిల్లా కేంద్రంలోని శివాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ధూప దీప నైవేద్య అర్చకులు మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ అర్చక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దక్షిణామూర్తి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అర్చకుల గౌరవ వేతనం 6000 నుండి పదివేలకు గాను పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలియజేయుటకు జూలై 18న జనగామలో జరుగు తీర్మాన సమావేశానికి అర్చకులు అందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో గల అన్ని దేవస్థానాల అర్చకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



చినుకు పడితే చికటేనా : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఒక పక్క ఖరీఫ్ సీజన్, మరోపక్క సీజనల్ వ్యాధులు ప్రారంభం నేపథ్యంలో తేలికపాటి చినుకు పడితే అప్రకటిత కరెంట్ కోతతో మండలంలో ప్రజలు, రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నట్లు ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు విద్యుత్ శాఖ అధికారులపై మండిపడ్డారు. మంగళవారం మండల పరిషత్ తాడిచెర్ల కార్యాలయంలో ఎంపిడిఓ నరసింహమూర్తి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు మూడు నెలల ప్రగతి నివేదికలు ప్రవేశపెట్టారు. మండలంలోని షాత్రాజ్‌పల్లి,అడ్వాలపల్లి,కాపురం,తాడిచెర్ల పిడర్లతోపాటు పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని పిఏసిఎస్ చైర్మన్ ప్రకాష్ రావు, సర్పంచ్‌లు నుంకరి సత్తయ్య, రాజునాయక్ ఆరోపించారు. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు సమస్యలు పరిష్కారం కావడం కావడం లేదని ఎంపిపి అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మరుగు దొడ్లు లేనివి తమ దష్టికి తీసుకురావాలని ఎంపిపి కోరారు. తాడిచెర్లలోని రైతు వేదిక తాళాన్ని అక్రమంగా పగలగొట్టి ఇష్టారాజ్యంగా సిమెంట్ బస్తాలు వేశారని వ్యవసాయ అధికారి మహేష్ సభ దృష్టికి తీసుకరావడంతో పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎంపీపీ ఆదేశించారు. మిషన్ భగీరథ నీటిని సంపూర్ణంగా అందించాలని, పల్లె సమగ్ర సేవా కేంద్రాలు నడుస్తున్నాయా లేదా నడిస్తే గహాల్లో కాకుండా సెంటర్లలో కొనసాగించాలని ఏపీఎంను ఆదేశించారు. అంగన్ వాడి కేంద్రాల్లో సమయ పాలన పాటించాలన్నారు.చెరువుల పెంపకంలో భాగంగా కొండంపేటలోని చెరువును జీపికి అప్పగించాలని ఎంపీటీసీ ఏనుగు నాగరాని లక్ష్మీనారాయణ కోరారు. పివి నగర్ నిర్మించిన చెక్ డ్యామ్‌కు సైడ్‌కు కరకట్ట పోయలేదని అధిక వర్షాలు కురిస్తే రైతుల పొలాలు కోతకు గురయ్యే ప్రమాదం ఉందని కొయ్యూర్ సర్పంచ్ సిద్ది లింగమూర్తి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ సరస్వతి, మిషన్ భగీరథ,ఇరిగెస్,ఉపాది హామీ,ఆర్టీసీ,మత్స్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోటీ కార్మికులను పెడితే అడ్డుకుంటాం

గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ రత్నం రాజేందర్

నవతెలంగాణ-వెంకటాపురం

గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నారని పోటీ కార్మికులను ఏర్పాటు చేస్తే అడ్డుకుంటామని గ్రామ పంచాయతి ఉద్యోగుల జిల్లా జెఏసి చైర్మన్ రత్నం రాజేందర్ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 6 వరోజు దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ.. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం 19000రు.లు చెల్లించాలి అన్నారు. కార్మికులు సమ్మె చేస్తుంటే పిలిచి చర్చలు జరపాల్సిన ప్రభుత్వం పోటీ కార్మికులను పెట్టి సమ్మె ను నీరుగార్చాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అధికారులు ఆ ప్రయత్నం విరమించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలు నెరవేర్చడంలో పాలక వర్గాలు విఫలం అయ్యాయని అన్నారు. దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్న తరుణంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని విస్మరించి కార్మికుల వేతనాలు పెంచకుండా అన్యాయం చేశారని అన్నారు. జిఓ 51 సవరించి మల్టిపార్పస్ విధానం రద్దు చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్ లకు అసిస్టెంట్ కార్యదర్శులుగా అర్హులందరికీ ప్రమోషన్ కల్పించాలి, ఇన్సూరెన్స్, ప్రమాద భీమా 10 లక్షల వరకు పెంచాలి, గ్రామ పంచాయతీ సిబ్బందికి పీఎఫ్,ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండలం కార్యదర్శి కట్ల నర్సింహా చారి, గ్రామపంచా యతీ కార్మికులు రంజిత్, శ్రీను, బుచ్చిబాబు, సమ్మయ్య, నరేష్, అనూష, బాలరాజు, ఆంజనేయులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మండలంలోని కాళేశ్వరం గ్రామ పంచాయతీలో వేరే కూలీలను పెట్టి శానిటేషన్ పనులు చేపిస్తున్న కూలీలను గ్రామ పంచాయతీ సిబ్బంది మంగళవారం అడ్డుకున్నారు. వారికి దండం పెట్టి మా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఏ పనులు చేయవద్దు అని వేడుకున్నారు. బెగుళూరు గ్రామంలో సర్పంచ్ ఆకుల సమ్మక్క కొడుకు రాజయ్య ట్రాక్టర్ నడుపు కుంటూ పనులు చేస్తుండగా సిబ్బంది అడ్డుకున్నారు. తమకు అందరూ సహకరించాలని కోరారు.

పుస్తక పఠనోత్సవంలో భాగస్వాములు కావాలి



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో పఠనోత్సవ అవశ్యకత ర్యాలీ గ్రామంలో ఇంటింటికి నిర్వహించారు. మంగళవారం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో గ్రామంలో పఠనోత్సవం ఆవశ్యకతను చాటి చెప్పేందుకు గ్రామంలో విద్యార్థులతో ఇంటింటికి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, బాబురావు, పరిష వేణి జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అలంఖాని ఇంటింటికీ మొక్కలు పంపిణీ



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

భూమిపై సమస్త జీవకోటికి ప్రాణాధారమైన మొక్కల పెంపకం చేపట్టి భవిష్యత్ తరాల మనుగడకు దోహదపడాలని అలంకానిపేట సర్పంచ్ అనంతలక్ష్మి రవి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అలంఖానిపేటలో హరితహారంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, వార్డుసభ్యులు చీకటి యాకలక్ష్మీ ఉపేందర్, పసునూటి వెంకన్న, డెక్క శోభారాణి బాబు, పార్టీ అధ్యక్షులు చీకటి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ మంగిశెట్టి శ్రీ నివాస్, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నగరంలో కాలనీపార్కులు అభివృద్ధి చేస్తాం

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ

త్వరలో హనుమకొండ నగర వ్యక్తంగా కాలనీ పార్కుల అభివృద్ధి చేస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం దాస్యం వినయ్‌భాస్కర్ హనుమకొండ బాలసముద్రం ప్రాంతంలోని కాలనీలలో నూతనంగా ఏర్పాటు చేసిన పలు పార్కు లని సందర్శించి వాకర్స్, కాలనీ అభివృద్ధి కమిటీల సభ్యులతో మాట్లాడి పార్క్ ల అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి సూచన మేరకు అన్ని పార్కులలో త్వరలో కుడా మరియు మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో మౌళిక సదుపాయాల కల్పనకి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పార్కుల సంరక్షణ మరియు నిర్వహణలో వాకర్స్, కాలనీల అభివృద్ధి కమిటీలు పాలు పంచుకొని ఇతర ఏ విధమైన సమస్యలు ఉన్న వాక్ అండ్ టాక్ విత్ ఎంఎల్ఏ కార్యక్రమం ద్వారా తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్, కుడా అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులందరికీ ఓపీఎస్ అమలు చేయాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ


ఇతర రాష్ట్రాలలో మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులందరి కీ ఓపిఎస్ విధానం అమలయ్యేలా చూడాలని వరంగల్ వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి బివి. రాహుల్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్ ప్రధాన కార్యాలయం వద్ద సిపిఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు అనినాదాలు చేశారు. ఈసందర్భంగా బివి.రాహుల్ మాట్లాడుతూ ఒకే చోట ఒకే పని చేస్తున్న ఉద్యోగులలో కొందరికి సిపిఎస్ మరికొందరికి ఓపిఎస్ అమలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగులందరికీ ఓపీఎస్ వర్తింపచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధి అశోక్, బియబాని, రాము, కృష్ణ మీనన్‌రావు, శ్రీనివాస్‌రాజు,నరసింహనాయక్, కుమార్, కన్నయ్య, రమణ, స్వప్న, రాజేశ్వరి, పద్మ, లత పాల్గొన్నారు.

నాన్ మైనారిటీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-మట్టెవాడ

జక్కలొద్ది శివారులోని తెలంగాణ మైనారిటీ గురుకుల (బాలుర) పాఠశాలలో ఖాళీ అయినా నాన్ మైనారిటీ సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఖాళీలకు సంబంధించిన వివరాలను తెలియజేశారు 6వ తరగతిలో ఎస్సీ-1, బీసీ-1, 7వ తరగతి ఎస్సీ-1, బీసీ-2, 8వ తరగతిలో ఓసి-2 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అర్హులైన ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 15 లోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశాల నిబంధనల మేరకు ముందుగా అనాథ విద్యార్థులకు ప్రాముఖ్యత ఇచ్చి మిగతా సీట్లను కేటగిరీల వారీగా ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు.

పురుగుల మందుతాగి రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలకేంద్రానికి చెందిన అయితసదానందం (45) మద్యానికి బానిసై అనారోగ్యంతో మనస్థాపం చెంది పురుగుల మందుసేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎ స్సై జక్కుల పరమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు సోమవారం సాయంత్రం ఇంటి వద్ద పురుగులమందు సేవించగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారని చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందినట్లు తెలిపారు. భార్య స్వరూప ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కేయూలో ఇద్దరికి డాక్టరేట్లు






నవతెలంగాణ-కేయూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ పరిశోధకుడు ధర్మేందర్ పల్లెర్ల కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ధర్మేందర్ పల్లెర్ల 'స్టడీఆఫ్ కంట్రోల్డ్ డ్రగ్ డెలివరీత్రు పోలిమేరిక్ మాట్రిసెస్' అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య ఎస్.జ్యోతి పర్యవేక్షణలో పూర్తి చేశారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ధర్మేందర్ పల్లెర్లను అభినందించారు. కాకతీయ విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ పరిశోధకుడు జేకే ప్రశాంతకుమార్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ జేకే.ప్రశాంతకుమార్ సింథసిస్, క్యారక్టరైజేషన్ అండ్అప్లికేషన్స్ ఆఫ్‌సాలిడ్ ఆసిడ్ క్యాటలిస్ట్ ఫర్ ఆర్గానిక్ రియాక్షన్స్' అనే అంశంపై విభాగ గైడ్, హైదరాబాద్ ఐఐసిటి ఆచార్యులు ఆచార్య బి.మహిపాల్‌రెడ్డి పర్యవేక్షణలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులును అభినందించారు.


కలెక్టర్ ఆదేశాలతో కదిలిన రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను పైశాచికంగా రియల్ వ్యాపారులు పెట్రోల్‌తో దగ్ధం చేసిన ఘటనపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతోపాటు విచారణ జరిపించాలని గ్రీవెన్స్‌లో బాధిత నిరుపేదలు ఫిర్యాదు చేయడంతో స్పందించి న కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని ఆదేశించారు. దీంతో మంగళవారం నెక్కొండలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 436, 32లలో విచారణ చేట్టారు. పేదలకు పంచిన ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేందర్, సర్వేయర్ కుషల్ కుమార్ వీఆర్ఏలు ప్రభుత్వ భూములను సందర్శించి వివరాలు సేకరించారు. సర్వే చేపడతామని అధికారులు చెప్పగా సర్వే చేసేంతవరకు ఈ భూమి నుండి జరిగేది లేదని పేదలు ప్రభుత్వ భూమిలో నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొక్కపాటి వెంకటేశ్వర్లు, రాధా హైమా సంధ్య సంతోష సరూప రామక్క ఎల్లమ్మ పద్మ ఎల్లయ్య ఉప్పలయ్య సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు .

హసన్‌పర్తి ఎస్ఐగా కే.కిషోర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి ఎస్సైగా కె.కిషోర్‌ను నియమిస్తూ సీపీ ఏవి. రంగనాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అడ్మిన్ ఎస్సైగా పనిచేస్తున్న దేశిని విజయ్‌కుమార్‌ను రాయపర్తి పోలీసు స్టేషన్‌కు బదిలీ చేయగా వీఆర్‌లో ఉన్న ఎస్సై కే.కిషోర్‌ను హసన్‌పర్తికి బదిలీ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

పనులు నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

పనులు నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకుసాగాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రెవెన్యూకి సంబంధించిన వివిధ అంశాల మీద కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నీ మండలాల తహసీల్దార్ లతో సమీక్ష చేసి పలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 58,59 జీవో కీ సంబందించిన పట్టాలను త్వరగా పంపిణీ పూర్తి చేయాలన్నారు. 2023 సంవత్సరానికి సంబంధించి 58,59 జీవో కింద వచ్చిన దరఖాస్తులను వచ్చే వారంలోగా వెరిఫికేషన్ చేయాలన్నారు. సోషల్ వెల్ఫేర్‌కి సంబంధించిన పట్టాలకోసం వచ్చిన దరఖాస్తు లను పరిశీలించి లబ్ధిదారులను గుర్తించాలన్నారు. లేఅవుట్ మాప్స్ తయారు చేసిన అనంతరం లేఅవుట్ కమిటీ అప్రూవల్ తీసుకొని ప్లాటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అలాగే కొత్త వాళ్ళు దరఖాస్తు చేసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. పీఓటీ కేసులకు సంబందించి జీవో, రూల్స్ ప్రకారం అప్లికేషన్ లను వెరిఫై చేసి ధరణిలో ప్రాసెస్ చేసేందుకు సిద్ధంచేయాలన్నారు. ధరణి మద్యూల్స్ లో ఉన్న పెండింగ్ త్వరగా క్లియర్ చేయాలన్నారు. తహశీల్దార్‌ల వద్ద ఉన్న ధరణి అప్లికేషన్ లను త్వరగా వెరిఫై చేసి డిస్పోస్ చేయాలన్నారు. అలాగే తహసీల్దార్ ల వద్ద అన్నీ రకాల సర్టిఫికెట్‌లను నిర్దేశిత సమయంలో జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపుకలెక్టర్ శ్రీవాత్స,ఆర్‌డీఓ మహేందర్‌జీ పాల్గొన్నారు.

బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు

వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-హసన్‌పర్తి / హన్మకొండ

మద్యందుకాణాల పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం సేవించిన వారితో పాటు మద్యం షాపు యజమానిపై కఠినచర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ హెచ్చరించారు. రాత్రి సమయాల్లో మద్యం దుకాణాల పరిసరాల్లోని ఇతర వ్యాపారసంస్థల ముందు ఇష్టానుసారం మందుబాబులుబహిరంగంగా మద్యం సేవిస్తూ చుట్టుపక్కల నివాసం ఉండే ప్రజలకు ఇబ్బందులకు గురిచేయడంతో పాటు మద్యం దుకాణాల ముందు వాహనాలను ఇష్టానురాజ్యంగా పార్కింగ్ చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయని పలు ఫిర్యాదులు రావడంతో దీనిపై సీపీ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఇకపై మద్యం దుకాణాల పరిసరాల్లో బహిరంగంగా ఎవరైన మద్యం సేవిస్తూ, మద్యం దుకాణాల ముందు పార్కింగ్ చేసిన వాహనాల వలన ప్రజలు ఏదైనా ఇబ్బందులకు గురవుతు న్నట్లుగా, మీ దృష్టికి వస్తే తక్షణమే ప్రజలు సెల్ ఫోన్ ద్వారా ఫోటో లేదా వీడియోను చిత్రీకరించి వరంగల్ పోలీస్ కమిషనర్ వాట్సాప్ నెంబరు 8712685100కు పోస్ట్ చేయాల్సిందిగా సీపీ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు పోస్ట్ చేసే ఫోటోలు, వీడియోల ఆధారంగా చర్యలు తీసుంటామన్నారు. అంతేకాకుండా మద్యం దుకాణం యజమానులకు సీపీ పలు సూచనలు చేశారు.

మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు మద్యం సేవించకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మద్యం దుకాణం యాజమాన్యంపై వుందని, ముఖ్యంగా మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చే వారి వాహనాలను సరైన క్రమంలో మద్యం షాపుల ముందు పార్కింగ్ చేయించేందుకుగాను ప్రత్యేక వ్యక్తులను నియమించుకోవాలనితెలిపారు. ఏవరైనా మందుబాబులు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ మద్యం షాపుల పరిసరాల్లో మద్యం సేవించినట్లయితే సేవించిన వారితో పాటు దుకాణం యజమానిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడుతా యని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ హెచ్చరించారు.

గుడిసెవాసులకు జీవో నెం.58 వర్తింపచేయాలి : సీపీఐ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూశివారు లోని సర్వేనెంబర్ 633లో ఏడాదికాలంగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేదలకు 58 జీవో వర్తింపజేసి, ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యావరణాన్ని సర్వనాశనం చేస్తున్న క్వారీలను మూసివేయాలని, గుడిసెవాసులకు ఇళ్లస్థలాలకు పట్టాలు ఇవ్వాలని, జీఓ నెం.58 వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పరకాల ఆర్డీవో కార్యాలయానికి ఎర్రదండు కదలి వెళ్లారు. అనంతరం ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంచేపట్టి తొమ్మిదేళ్లకు పైగా గడుస్తున్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందనిద్రాక్షలా మిగిలిందన్నారు. దీంతో వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భూ పోరాటాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తూ, విలువైన భూములను క్రషర్ల పేరుతో లీజులకు తీసుకొని ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారనివిమర్శించారు. ప్రకృతి సంపదను కొల్లగొడుతూ పర్యావరణాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పెద్దకోడపాక రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 633 లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికీ 58 జీవో ప్రకారం ఇళ్ల స్థలాలు అందించి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేదలకు న్యాయం జరగకపోతే రాబోయే ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట బిక్షపతి, సదాలక్ష్మి, దుప్పటిసాంబయ్య, బత్తిని సదానందం, అనుకారి అశోక్, అరికిళ్ళ దేవయ్య, మారపల్లి క్రాంతి కుమార్, గుడిసెవాసులు పాల్గొన్నారు.

సామూహిక ఇంకుడు గుంతలు నిర్మించాలి : డీపీఓ కల్పన



నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామాల్లో సామూహిక ఇంకుడు గుంతలు త్వరగా నిర్మించాలని డీపీఓ కల్పన సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ బృందాలు జూలై 15 నుండి అన్ని గ్రామాల్లో పర్యటించ నున్నాయని, అన్ని గ్రామ పంచాయతీలలో వాల్ పెయింటింగ్స్, సామూహిక ఇంకుడు గుంతలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అన్ని గ్రామాల్లో తడిచెత్త, పొడిచెత్త నిర్వహణ సరిగా నిర్వహించాలని డిపిఓచెప్పారు. అనంతరం ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇంటిలో నుండి వెలువడే మురుగునీటి నిర్వహణ కొరకు ఇంకుడు గుంతలేదా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీల రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని డీఎల్‌పీఓ ప్రభాకర్ అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలని ఎంపీఓ పాక శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పర్వతగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర రావు ఆధ్వర్యంలో డిపిఓ కల్పన రికార్డులను తనిఖీ చేశారు. నర్సరీని సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ ప్రభాకర్,ఎంపీఓపాక శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శిరఘు, వనసేవకులు రాజు, ఫీల్డ్‌అసిస్టెంట్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలి : నాయిని




నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని 5వ డివిజన్‌లో కొత్తూరుజెండా కమ్యూనిటీ హాల్‌లోజరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అను సరించాల్సిన వ్యూహాలను, ప్రతివ్యూహాలను కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాజేందర్‌రెడ్డి హాజరై నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులకు పర్సంటేజీ ల మీద ఉన్న ఇంట్రస్ట్ అభివృద్ధిపై లేదని నిలదీసిని వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ వారిపై దాడులు చేయిస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి కమిషన్లపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని కమీషన్లకు కక్కుర్తిపడుతూ అభివృద్ధి పనులలో అంతులేని అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు.

ఈ సమావేశంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, సతీష్, మోహన్, జి.సురేందర్, కే.లచ్చన్న, తిలక్, విజ్జం, అనిత, రాజేశ్వరి, స్వప్న, శివ, రేణుక, మానస, వరుణ్, నాఫి, విజ్జి, వరుణ్, బంక సరళ, మిర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ పి.రామకృష్ణ, బొమ్మతి విక్రం, పులి రాజు, అలువాల కార్తిక్, బంక సంపత్ యాదవ్, మొహమ్మద్ ముస్తాక్ నేహాల్, కేతిడి దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని విమర్శిస్తే తరిమికొడతాం



నవతెలంగాణ-ఆత్మకూర్

కోట్లాది రూపాయలతో పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని విమర్శిస్తే తరిమికొడుతామని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. సోమవారం ఆత్మకూరు మండలం కేంద్రంలో ఉద్యమకారులు, ఏఎంసీ మార్కెట్ వైస్ చైర్మన్ గజ్జి విష్ణు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పై చేసిన ఘాటు వ్యాఖ్యలకు మంగళవారం బిఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు స్పందించారు. మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారులు చింతం సదానందం మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించి పదవులు అందించిన ఘనత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికే దక్కుతుందన్నారు. అందరికీ ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాలు తెచ్చి నిరుపేదలకు అందిస్తున్న చల్లా ధర్మారెడ్డిని విమర్శించడం ఎంతవరకు సమంజసమా ? అని ప్రశ్నించారు.స్థాయిని మరిచి ఉద్యమకా రులు విమర్శించడం సిగ్గుచేటన్నారు.మంత్రులు తమ నియోజకవర్గాలలో చేయలేని అభివద్ధి పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేస్తున్నారని కొనియాడారు.

ఎమ్మెల్యే చల్లధర్మారెడ్డిని ఎవరైనా విమర్శిస్తే కోరుకునేలేదని ఉరికించి కొడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ గదె బాబు,వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అర్షం బలరాం, సాగర్ రెడ్డి,మచ్చిక యాదగిరి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ,పాక్స్ వైస్ చైర్మన్ అంబటి రాజస్వామి, బిఆర్ఎస్ నాయకులు మార్క రజినీకర్,కాగితాల శంకర్, కక్కెర్ల రాజు,మాదాసి రమేష్, రవీందర్,భగవాన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్,రేవూరి ప్రవీణ్ రెడ్డి, పొగాకుల సంతోష్, అంకుస్ తదితరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తీరుమారని బల్దియా సూపరింటెండెంట్

ఉన్నతాధికారి ఆశీస్సులతో బ్రహ్మానందం

పనుల పూర్తికి అయిన వారికి అరక్షణం ... కానివారికి ఏళ్ల సమయం

కమిషనర్‌ను కలవడానికి సిద్ధమైన బాధితులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ సూపరింటెండెంట్ తీరు మారడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. కార్యాలయంలో ప్రతి వింగ్‌కు ఒక ఉన్నతాధికారి ఆధీనంలో ఉంటూ ఆయా విభాగాలకు సంబంధించిన పనులు నిర్వర్తించాలి. అన్ని వింగ్‌లకు తానే అంటూ తను చెప్పినదే వేదం అన్నట్లుగా అందరూ వినాల్సిందే అనే రీతిగా వ్యవహరిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. సుపరిం టెండెంట్‌కు బల్దియా కార్యాలయంలోని ఇంచార్జి ఓ వింగ్ అధికారి ఆశీస్సులతో ఆ 'నందం ఉంటే, అనుకూలంగా ఉంటే ఎలాంటి పనినైనా క్షణాల్లో పూర్తి చేస్తున్నారని, లేకుంటే ఏళ్ల తరబడి కార్యాలయం చుట్టూ తిగినా పనులు కావడం లేదని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. బల్దియా కార్యాలయంలోని ఓ ఇంచార్జి వింగ్ అధికారి పేరు వాడుకుంటూ తన ఇష్టానురీతిగా వ్యవహరిస్తున్నారని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. బల్దియ ఉద్యోగుల బదిలీలు, వర్కర్స్ పేరు మార్పిడి, ఉద్యోగుల ప్రమోషన్లు కావాలంటే సుపరింటెండెంట్‌ను ప్రసన్నం చేసుకోవాలని, లేకుంటే కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగినా కనీసం ఫైలు ముందుకు కదలదని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదో ఒక వంకతో పెండింగ్ పెడతాడనే కొంతమంది నుండి వినవస్తున్నాయి. గతంలో కూడా ఈ సూపరింటెండెంట్‌పైన ఆరోపణలు వచ్చిన ఇప్పుడున్న ఇంచార్జి ఉద్యోగి తప్పించే ప్రయత్నం చేసిన సంఘటనలు ఉన్నాయని పలువురు గుసగుస లాడుకుంతు న్నారు. కొంతమంది బాధితులు తమ ఫైళ్ల కదలటం లేదని ఏకంగా బల్దియా కమిషనర్‌ను కలవడానికి సిద్ధం అవుతున్నామని బహిర్గతంగా కొంత మంది భాదితులు చర్చించుకుంటున్నారు. ఇంతజరిగినా సంబంధిత అధికారులకు తెలిసి జరుతున్నదా ? ఉన్నత అధికారుల దృష్టికి వెళ్ళలేదా ? అనే పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేపడతారో లేదో వేచి చూడాల్సిందే.


గుండెపోటుతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారంకు చెందిన నూనె సుధాకర్ (58) శాయంపేటలో పనిముగించుకొని తిరిగి వెళుతుండగా శాయంపేట-మైలారం గ్రామాల మ ధ్య వాహనంపై ప్రయాణిస్తుండగానే గుండెపోటు రావడంతో వాహనంతో సహాకింద పడిపోయాడు. అటుగా వెళుతున్న గ్రామస్తులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడతో పరకాల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరీక్షించిన వైద్యులు సుధాకర్ మృతి చెందినట్లుగా నిర్ధారించారు. సుధాకర్‌కు ఇద్దరు భార్యలు, ఇద్దరుకుమార్తెలు, ఇద్దరుకుమారులు ఉన్నారు. ఆయన మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నందిగామ గ్రామ సమీపంలో గల సబ్ స్టేషన్ మూలమలుపు వద్ద ఎదురెదురు వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరిరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన చోటుచేసుకుంది. గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన బహందారి కిరణ్ (37), తన స్నేహితుడితో కలిసి కిరణ్ అత్తగారిల్లు అయిన నందిగామ గ్రామానికి వస్తుండగా అదే గ్రామానికి చెందిన అక్కపాక అజయ్ అతని స్నేహితుడు నందిగామ నుండి నల్లబెల్లివైపు వెళుతున్నారు. ఈ క్రమంలో సబ్ స్టేషన్ మూలమలుపు ప్రాంతంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని బహందారి కిరణ్ అక్కడికక్కడే మృతి చెందగా, అక్కపాక అజయ్ కి కాలు విరిగి తలకు తీవ్ర గాయాలు ఏర్పడ్డాయి. ఇరువురి స్నేహితులకి స్వల్ప గాయాలు కాగా గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా 108 లో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య స్రవంతి, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు సమాచారం.

మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించాలి




నవతెలంగాణ-నర్సంపేట

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఖాళీ ప్లేట్‌లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రమం తప్పకుండా రావడానికి, కళాశాలలను బలోపేతం చేయడానికి మధ్యాహ్నభోజన సదుపాయం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మధ్యాహ్న భోజనం కొరవడి అనేక మంది విద్యార్థులు పస్తులు ఉంటున్నారని తిరిగి ఇంటికెళ్లాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కళాశాలల్లో మధ్యాహ్నంభోజనం సదుపాయం కల్పించకపోవడం బాధకరమన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం సుదుపాయాన్ని కళాశాల విద్యార్థులకు కూడా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, త్యాగరాజన్, వినయ్ కుమార్, రఘు, రామకృష్ణ, ప్రసాద్, రమ్య, రవళి, సునిత, కావ్యశ్రీ, ప్రమోద్ పాల్గొన్నారు.

నేటి ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ చేపట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర, ఆగస్టు 12 ఛలో హైదరాబాద్ కార్యక్రమాల్లో భాగంగా గ్రేటర్‌వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట గోడపత్రిక ఆవిష్కరణ, జేఏసీకి ఆహ్వానం తెలిపారు. పాత పెన్షన్ సంకల్ప రథయాత్రలో భాగంగా బల్దియావింగ్ అధ్యక్షులు రావుల ఆనంద్‌కుమార్, జేఏసీ అధ్యక్షులు గౌరీ శంకర్, గోల్కొండ శ్రీను, బి.సంతోష్, బోట్ల రమేష్, రాజారపు భాస్కర్, సీపీ ఎస్, ఓపీఎస్ ఉద్యోగులు పాల్గొని జులై 21న వరంగల్-హన్మకొండ జిల్లాలో జరగబోయే పాతపెన్షన్ సంకల్ప రథయాత్ర ర్యాలీని వరంగల్ రైల్వే స్టేషన్ నుండి హనుమకొండ కలెక్టరేట్‌వరకు విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎం.రాజేష్, సీపీఎస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొంపల్లి రవీందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్ కుమార్, రాష్ట్ర , జిల్లా బాధ్యులు షేక్ అఫ్జల్, వెంకటస్వామి, పెరుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.



అర్హులైన పోడు రైతులందరికీ పట్టాలివ్వాలి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అర్హులైన పోడురైతులందరికీ పట్టాపాస్‌పుస్తకాలు జారీ చేయా లని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మోడం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్న అర్హులైన పేద రైతులందరికీ పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని, రైతుబంధు పథకాన్ని వర్తింపచేయాలని, రైతు బీమా ఇవ్వాలని ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐకి అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్ , సావిత్ర ,సోమారపు ఎల్లయ్య యాకయ్య, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన జల్తారు రజినీకాంత్ తండ్రి రాజయ్య వయస్సు 24 సంవత్సరాలు కులం యాదవ వత్తి వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడు అదే క్రమంలో అతనికి మతి స్థిమితం లేక మొతాదుకు మించి టాబిలెట్లు మింగి వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంగటన మంగళవారం చోటుచేసుకంది . అతని తండ్రి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జల్తారు రజినీకాంత్ మతిస్థిమతం లేక హనుమకొండలోమానసిక వైద్యశాలలో చికిత్స పొందుతూ మందులు వాడుతున్న వ్యాధి తగ్గలేదు. మంగళవారం ఉదయం 10 గంటలకు అతను వాడే మందులు మోతాదుకు మించి 30 వేసుకోవడం వల్ల అతను చనిపోయినట్లు అతని తండ్రి తెలిపిన వివరాలమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్‌డిఎఫ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ శశాంకకు ఎమ్మెల్యే శంకర్ నాయక్ వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన రూ.50 కోట్ల రూపాయల ఎస్‌డీఎఫ్ నిధుల పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ కోరారు మంగళవారం శంకర్ నాయక్ కలెక్టరేట్లో కలెక్టర్ శశాంక్ను కలిసి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రారంభోత్సవ సమావేశానికి బహిరంగ సభకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ పట్టణ మున్సిపాలిటీ అభివద్ధి కోసం రోడ్ల అత్యవసర పనుల కోసం స్టేట్ డెవలప్మెంట్ కాంపెన్సీ నిధుల నుంచి 50 కోట్లు మంజూరు చేశారని తెలిపారు ఈ నిధులను పట్టణంలో ఉన్న 36 వార్డులకు ఒక్కొక్క వార్డు 50 కోట్ల చొప్పున కేటాయించారని మిగిలిన నిధులతో అత్యవసర పనులు చేస్తున్నారని తెలిపారు ఈ పనులు పెండింగ్లో ఉన్నాయని కలెక్టర్ జోక్యం చేసుకొని ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో త్వరితగదన పనులు పూర్తి చేయాలని కోరారు.మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపుసోమయ్య, కౌన్సిలర్లు మారినేని వెంకన్న, ఫరీదు, జనార్ధన్, అజయ్‌సారధి, లక్ష్మారెడ్డి నాయకులు మారినేని రఘు గద్దె రవి శంకర్ దాసరి రమేష్ జగన్ పాల్గొన్నారు

రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణం-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల లో ఇంటికన్నె -కేసముద్రం అప్ లైన్ మతదేహం గుర్తించారు . మతుడు నెక్కొండ మండలం అల్లం ఖాన్ పేట గ్రామానికి చెందిన జేళ్ళ ప్రేమ్ సాగర్(23) గా గుర్తించారు. ప్రేమ్ సాగర్ కి మానసికపరమైన సమస్యల వల్ల జీవితంపై విరక్తి చెంది రైలు బండి కిందపడి ఆత్మహత్య చేసుకోగా తల , శరీర భాగాలు చింద్రమై, కాళ్ళ చేతులు విరిగి అప్ ట్రాక్ మధ్యలో పడి అక్కడికక్కడే మరణించాడని శవ పంచనామ ,శవపరిక్ష అనంతరం రైల్వే అధికారులు ఐటహెచ్ రాజు మతదేహం ను తండ్రి యాకయ్యకు అప్పగించారు.

జనాభా దినోత్సవ ర్యాలీ



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి నెహ్రూ సెంటర్ వరకు ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి హరీష్ రాజు మాట్లాడుతూ, జనాభా పెరుగుదల వల్ల కలిగే అవసరాలు, అనర్ధాలు, సామాజిక అసమానతలు ఆర్థిక సమస్యలు, పరిపాలన అంశాలు ప్రకతి పరిసరాలు మౌలిక వసతులు మరియు మానవ జీవన ప్రమాణాల గురించి అవగాహన మరియు మేధోమదనం జరుపుటకు ముఖ్యఉద్దేశం అని పేర్కొనడం జరిగింది. మన దేశ ప్రస్తుత జనాభా సుమారు 140 కోట్లు ప్రపంచ జనాభాలో 17.85 శాతంతో ప్రస్తుతం మన దేశ జనాభా పెరుగుదల 0.99గా ఉన్నదని మనదేశంలో ఒక చదరపు కిలోమీటర్ పరిధిలో 464 మంది నివసిస్తున్నారని, జనాభా పెరుగుదలకు ప్రధాన కారణాలు నిరక్షరాస్యత, బాల్యవివాహాలు. పెళ్లి జరిగిన వెంటనే పిల్లలు కనడం కానుపు కానుపుకు మధ్య ఎడం లేకపోవడం మగ పిల్లల కోసం ఎదురుచూడడం కారణంగా జనాభా పెరుగుదల జరుగుచున్నదని, ప్రతి సంవత్సరం వెయ్యి జనాభాకు అదనంగా పదిమంది జమవుతున్నారని, ప్రజలందరు అవగాహన కలిగి చైతన్యులుగా జనాభా స్థిరీకరణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని కోరడం జరిగింది.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ మహబూబాబాద్

లివిద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు డిమాండ్ చేశారు. మంగళవారం కురవి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు రఫీ ఉద్దిన్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతి బస్సు మాట్లాడుతూ కుర వి మండలంలోని చాలా పాఠశాలలు సరైన భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోటమున్నారు అని అన్నారు. మన ఊరు - మన బడి పథకం కాం ట్రాక్టర్లకు తప్పు, ఎవ్వరికి మెలు జరగలేదు అన్నారు. మండంలో ప్రభుత్వం పాఠ శాలలో సరిగ్గా మూత్ర శాలలు కూడా లేవు అన్నారు..చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ,మారుమూల గ్రామాల విద్యార్థులకు విద్యా అందని ద్రాక్షగా మారింది అన్నారు...చాలా పాఠశాలలో సరిపడ టీచర్లు లేక విద్యార్థులు పాఠాలకు దూరం అవుతున్నారు అన్నారు... మండలంలో ఉన్న సంక్షేమ హస్టల్లకు అద్దే భవనంలో కొనసాగుతుంది అని అన్నారు..తక్షణమే మండలంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని హెచ్చారించారు.. ఈ కార్యక్రమంలో కురవి మండల అధ్యక్షుడు కొలిపాక వీరెందర్, మహేష్,వినోద్ ,లింగన్న ,ప్రవీణ్,వెంకన్న పాల్గొన్నారు

గుండెపోటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-బయ్యారం

గుండెపోటుతో వ్యక్తి మతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని గంధంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని గంధంపల్లి గ్రామానికి చెందిన తోట రఘు(28) ఆకస్మికంగా గుండెపోటు రావడంతో మతి చెందినట్లు తెలిపారు. మతుడు రఘుకు భార్య మంజుల, కుమార్తె గీతిక ఉన్నట్లు తెలిపారు.

మైనార్టీ గురుకులం సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నర్సింహులపేట

డోర్నకల్ మండలం కేంద్రంలోని ఉన్నటువంటి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో అనేక సమస్యలతో విద్యార్థినులు ఇబ్బందులు కు గురి అవుతుంటే జిల్లా ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారని ఎస్ఎఫ్ఐ.జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగమ్ లోకేష్ లు అన్నారు.. నరసింహుల పేట మండల కేంద్రంలోమంగళవారం వారు మాట్లాడుతూగతంలో కురవిలో ఉన్నప్పుడు సకల సౌకర్యాలు తో వున్న మైనార్టీ గురుకుల పాఠశాల ఇప్పుడు డోర్నకల్ మండల కేంద్రంలో మార్చడంతో బిల్డింగ్ సౌకర్యం లేక, నీళ్ల సౌకర్యం లేక, త్రాగనికి మంచినీళ్ల సౌకర్యం లేక , ఏ రాత్రులు ఎటునుంచి పాములు వస్తాయో తెలియని పరిస్థితిలో విద్యార్థులు భయంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తక్షణమే జిల్లా మైనార్టీ అధికారులు , సెక్రటరీ స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గత ఐదు రోజుల నుండి విద్యార్థినుల తల్లిదండ్రులు భయంతో పాఠశాలలో ఉంచలేక వారి పిల్లలను వాళ్ళు తీసుకెళ్తున్నారన్నారు. సమస్యలను పట్టించుకోని గురుకుల బాధ్యులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే మైనార్టీ గురుకుల సమస్యలను పరిష్కరించలని లేని యెడల దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు రైతుబంధు అందాలి : కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలోని ఆర్వోఎఫ్ఆర్ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రైతుబంధు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో రైతుబంధు కార్యక్రమంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోడు రైతులు సుమారు 20వేల మందికి పైగా రైతుబంధుకు అర్హత పొందినట్టు తెలియజేశారు. మొత్తంగా గతంలో రైతుబంధు పొందిన రైతులతో కలిపి 2.13 లక్షల మంది రైతుబంధుకు అర్హత పొంది ఉన్నట్లు పేర్కొన్నారు అటవీ హక్కు పత్రాలు పొందిన 20,000 మంది రైతులు కూడా రైతు బీమా కు అర్హులుగా తెలిపారు ప్రభుత్వం పోడు రైతులకు అండగా నిలిచిందని రైతు భీమా ద్వారా భరోసా కల్పించిందన్నారు. రైతుబంధు రాని రైతుల వివరాలు వెంటనే తీసుకొని బ్యాంకు ఖాతానెంబరు, ఆధార్ నెంబరు, వారి సెల్ నెంబరు లను పరిశీలించి తక్షణం చర్యలు తీసుకోవాలని జాప్యం తగదని వ్యవసాయ అధికారులు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ సహాయ కలెక్టర్ పింకేష్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు ఎర్రయ్య వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మీనారాయణ శోభన్ బాబు వ్యవసాయ శాఖ పరిపాలన అధికారి నరేందర్ ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన పనులు నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలి

నిర్దేశించిన అభివద్ధి పనులను నిర్ణీత వ్యవధి లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మున్సిపాలిటీ గ్రామపంచాయతీలలో చేపడుతున్న అభివద్ధి పనులపై జిల్లా అధికారులతో ఇంజనీరింగ్ అధికారులతో మున్సిపల్ కమిషనర్లతో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబాబాద్ మున్సిపాలిటీ పనులకు 50 కోట్లతో చేపడుతున్న పనులను 461 గ్రామపంచాయతీలలో పది లక్షలతో చేపడుతున్న పనులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలో తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్మించే కళాక్షేత్రం పనులను గుముడూరు వద్ద నిర్మించే తహసిల్దార్ కార్యాలయం పనులను రోడ్లు భవనాలు అధికారులు నివేదికల ను రూపొందించాలన్నారు. మున్సిపాలిటీ లో అభివద్ధి పనులను కూడా త్వరితగతిన చేపట్టాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో 10 లక్షలతో చేపట్టే రహదారులు డ్రైనేజీల పనులు 461 గ్రామపంచాయతీలలో 1600 కు పైగా ఉన్నాయని వాటిని సత్వరమే ప్రారంభించాలని ఆగస్టు మాసంలోగా పూర్తి చేయాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు మరిపెడ డోర్నకల్ మున్సిపాలిటీలలో చేపడుతున్న ట్యాంక్బండ్ పనులను వెంటనే చేపట్టాలన్నారు.

అదేవిధంగా మున్సిపాలిటీకి వాహనాలు కొనుగోలు చేపట్టాలన్నారు ఆక్రమణలను తొలగిస్తూ మునిసిపాలిటీని అందంగా తీర్చిదిద్దాలని అన్నారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు త్రాగునీటి పథకాల పనులను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ సిపిఓ సుబ్బారావు విద్యుత్ అధికారి నరేష్ పంచాయతీరాజ్ అధికారి సురేష్ ఆర్ అండ్‌బి అధికారి తానేశ్వర్ ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారి హేమలత ఇంజనీరింగ్ అధికారి ఉమా మహేష్ మహబూబాబాద్ తొర్రూరు డోర్నకల్ మరిపెడ మున్సిపల్ కమిషనర్లు ప్రసన్న రాణి సరస్వతి మున్వర్ అలీ రాజులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు భూ పోరాటం ఆగదు

సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

పేదలకు ఇళ్లస్థలాలు దక్కే వరకు భూ పోరాటం ఆగదని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం సీపీఎం పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాంనాయక్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాదుల శ్రీనివాసు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహబూబాద్ లిజిల్లాలో ఇళ్ల స్థలాలు దక్కే వరకు భూ పోరాటాలు ఆగవని స్పష్టం చేశారు. మహబూబాద్ పట్టణంలోని కొరివిగేట్ సమీపంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన భూ కబ్జాదారులను ప్రోత్సహించిన ప్రభుత్వ అధికారులు. జానెడు జాగ కోసం పోరాటం చేస్తున్న పేద మహిళలపై అక్రమ కేసు లు బనాయించి లాటి చార్జ్‌చేయటం ఏమైనా చర్య అని దుయ్యబట్టారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు ఓట్లేసిన ప్రజలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని ప్రజల చేతుల్లో శిక్ష పడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాలలో 64 భూ పోరాట కేంద్రాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, ఎక్కడలేని నిర్బంధం జిల్లాలో జరుగుతుందని విమర్శించారు. పేదలు ఇళ్ల స్థలాలకోసం పోరాటం చేసే పరిస్థితిఎందుకొచ్చిందో అధికార బీఆర్ఎస్ ఆలోచించాలన్నారు. ఈ నెల 3నజిల్లా కేంద్రంలో గుడిసవాసులపై పోలీసు రెవెన్యూ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పేదల గుడిసెల్ని కూల్చి మహిళలనే విచక్షణ లేకుండా! లాకప్‌లో లాఠీ చార్జి చేసి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన పోలీసుపై ప్రజలు వీధిపోరాటంలోకి రాకుండా వ్యవహరించాలని కోరారు. జిల్లాలో వేలఎకరాలు కబ్జాకుగురైన అధికారులు పట్టించుకోవడంలేదని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అందులో భాగస్వామ్యం అయ్యారని విమర్శించారు. ప్రభుత్వ భూములు కాపాడిన పేదలపై నిర్బంధాన్ని ప్రయోగించటం జైలకు పంపడం అన్యాయం అన్నారు. రాబోయే కాలంలో ప్రజాపోరాటాలను ఉధృతం చేసి పేదలకు భూములు దక్కేవరకు పోరాటం జరుగుతుందన్నారు. అనంతరం భూ పోరాటం లో వీరోచితంగా పోరాడి జైలుకువెళ్లిన మహిళలను వారి పోరాట స్ఫూర్తిని కొనియాడి పూలదండలతో సత్కరించి సన్మానించారు.

ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి, రావుల రాజు, చీపిరి యాకయ్య, తోటశ్రీనివాస్,చాగంటిభాగ్యమ్మ, బానోత్ వెంకన్న, యమగాని వెంకన్న, ఫర్వీన్, కొమ్ము శ్రీను నూనె శ్రీనివాస్, మచ్చ వెంకన్న, మహేందర్, సురేషు వినోద, పబ్బోజు రమేషు నిజాం విజయలక్ష్మి విటల్ రాంబాబు, వేణు, తక్కలపల్లి శ్రీనివాస్, బడోజు సునీత, పార్వతి, ధనమ్మ, శైలజ, ఉమా గోపి సునీత జ్యోతి పాల్గొన్నారు.

నేటి విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ-మహబూబాబాద్

జూలై 12న జరిగే పాఠశాలలు, కళాశాలల బంద్‌ను జయప్రదంచేయాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్‌దేవేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం భట్టు అంజయ్య స్మారక భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా పాలకుల నిర్లక్ష్యానికి గురైందని, ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలన్నీ అందలం ఎక్కిస్తుందని వారు విమర్శించారు. విద్యాసంస్థలు ప్రారంభమై నెలరోజులు కావస్తున్న ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ విద్యార్థులకు అందించడంలో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, బోధన బోధనేతర అధ్యాపకులు లేక విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, సుమారు 30వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీలుగా ఉన్నప్రభుత్వాలు ఎందుకు భర్తీ చేయడం లేదని వారు ప్రశ్నించారు. మన ఊరు-మనబడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపచేసి నిధులు సక్రమంగా ఖర్చు చేసే విధంగా యంత్రాంగం కృషి చేయాలని, స్కూల్స్ మరియు కళాశాలలో వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నేడురాష్ట్రంలో ప్రైవేటు మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల వద్ద నుండి ఫీజుల దోపిడికి పాలకులకు ఫీజుల దోపిడీని నియంత్రిం చడంలో ఏమా త్రం పట్టింపు లేదని, ఫీజుల దోపిడీని అరికట్టుటకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నిటిని పరిష్కరించాలని కోరుతూ జులై 12న జరిగే బందుకు ప్రభుత్వ విద్యార్థులు, యాజమాన్యులు బందులో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మనోజ్, అరవింద్, మహేందర్, ప్రణయ్, శ్యామ్, గోపాల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : నేటి పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలల బంద్‌ను జయప్రదం చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బంద్‌ను జయప్రదం చేసేందుకై మంగళవారం సన్నహక సమావేశం నిర్వహించారు.ఈ సన్నాహక సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతకాని రాకేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బందు మహేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.మధులు పాల్గొని మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్యారంగం పూర్తిగా విస్మరించబడుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటివరకు కూడా పాఠ్యపు స్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు పూర్తిస్థాయిలో పంపిణీ చేయకపోవడం శోచనీయమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్‌కంటే తెలంగాణ ఏర్పడిన తర్వాత బడ్జెట్ కేటాయింపులో చాలా నిర్లక్ష్యంచేస్తుందని వారు విమర్శిం చారు. ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకే తర పోస్టులు భర్తీ చేయాల ని వారు డిమాండ్ చేశారు. ఇటువంటి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగాబుధవారం జరగబోవు బందును విజయవంతం చేయాలని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అమీర్, నాయకులు అజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కి ప్రతిరోజు మంచినీరందించాలి

మంత్రి ఎర్రబెల్లి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు తీవ్ర మంచినీటియొద్దడిని ఎదుర్కొంటున్నారని, ప్రతిరోజు మంచినీరందించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అధికారులను కోరారు. మంగళవారం తొర్రూర్ లో గత 10రోజులుగా మంచినీళ్లు రాకపోవడంతో రాజీవ్ నగర్ లో మహిళలు బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, తొర్రూర్ మున్సిపాలిటీ అభివద్ధి చెంది డివిజన్ కేంద్రం అయినప్పటికీ కూడా తొర్రూర్ పట్టణంలో మంచినీటి సమస్య రోజురోజుకు తీవ్రమవుతుందనారు. 16 వార్డులుగా విస్తరించిన మున్సిపాలిటీలో నిత్యం ఏదో ఒకవార్డులో పైప్లైన్ లీకేజీలు, పైపులు పగలడం వంటి సమస్యలతో తాగునీరు అందడం లేదని అన్నారు. ఒకవార్డులో సమస్య వస్తే పది రోజులైనా తాగునీరు సరఫరా చేయడం లేదని ఆరోపించారు. మిషన్ భగీరథ అధికారులు రోజు రెండు లక్షల లీటర్ల తాగునీరు అందిస్తున్నామని చెబుతున్నారని, అలాంటప్పుడు వారంరోజులుగా వార్డుల్లో ఎందుకు సరఫరా చేయడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో భగీరథ అధికారులు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ వాటర్ సిబ్బంది చెప్పిన సమాధానాలు పొంతన లేకుండా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. మున్సిపాలిటీ అధికారులు కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమీ చేయకపోవడం దురదష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దుబ్బతండ దగ్గర మిషన్‌భగీరథ పైప్‌లైన్ రిపేరు వస్తే మున్సిపాలిటీలో మొత్తం నీళ్ల రాకుంటా ఆగిపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. గతంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తోరూర్ మున్సిపాలిటీకి ప్రతిరోజు మంచినీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. హామీ, హామీగానే మిగిలింది తప్ప అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా, నీటిపన్ను చెల్లించకుండా అక్రమంగా ఉన్న నల్లాలను గుర్తించి వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ, జనరల్ ఎన్నికలు వస్తున్నా కూడా అమలు కాకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

మంత్రి ఇలాకాలోనే, మంచినీళ్లకు కరువు వస్తే ఎవరికి చెప్పుకోవాలని వారు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు, స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ మంచినీటి సమస్య పరిష్కరించాలని లేనియెడల ప్రజలందరూ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని బొల్లం అశోక్ అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేష్, రవి, మమత, ఎల్లమ్మ, శ్రీదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రూ.1లక్ష రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-నర్సింహులపేట

ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని సిపిఎం రైతుకూలీ సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధరణిలో లోపాలను సవరించాలి సాగుచేసుకున్నటువంటి రైతులకు పట్టాలు ఇవ్వాలి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు ఇవ్వాలి, బీసీ బంధు ఇవ్వాలి, వడగండ్ల వర్షాల వలన రైతులు నష్టపోయిన పంటకి కనీసం ఎకరానికి 10, వేలు ఇవ్వాలి, భూ యజమాని నష్టం జరిగితే ప్రభుత్వమే పరిహారం చెల్లించే విధంగా నిరుపేదలకు మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

పాత పెన్షన్ సాధన సంగ్రామ రథయాత్ర పోస్టర్ ను మండల కేంద్రంలోని జెడ్పిపిఎస్ బాలుర పాఠశాలలో స్థానిక గెజిటెడ్ హెడ్మాస్టర్ పోడెం కాంతారావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యమాన్ని ఉద్దేశించి టీఎస్ సీపీఎస్సీయు మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్నటువంటి నూతన పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని (ఓ పి ఎస్) అమలు చేయాలనే ఉద్దేశంతో టీఎస్ సీపీఎస్సీ యు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ ఆధ్వర్యంలో ఈ రథయాత్ర ఈనెల 16న జోగులాంబ గద్వాలనుండి ప్రారంభమవుతుందని, తెలంగాణలోని 33 జిల్లాల్లో ఈ రథయాత్ర సాగుతుందని అన్నారు. ఈనెల 20వ తారీకునా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే రథయాత్రలో గూడూరు మండలంలోని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు , పెన్షనర్లు అధిక మొత్తంలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ సీపీఎస్సీయూ మండల ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, సిపిఎస్ సభ్యులు . కొండమ్మ, . షైనాబి, సంధ్యారాణి, అనీల్ కుమార్, మహబూబ్ అలీ, నర్సయ్య సదశివుడు, నిర్మల, సులోచన, కళ్యాణి, శ్రీనివాస్, హరిశంకర్, శరత్ బాబు, సునీత, యాకలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని కాపాడితేనే మనుగడ

నవతెలంగాణ-కొత్తగూడ

ఆధునిక పోకడలతో నేడు వ్యవసాయ రంగాన్ని మరిచిపోతున్నామని ఆ వ్యవసాయ రంగాన్ని కాపాడితేనే మనకు మనుగడ ఉంటుందని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ ఎస్ వి వేణుగోపాల చారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు,గ్రామస్తుల నుండి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, విద్యుత్ సరఫరాలో అంతరాయం, విద్యుత్ పోల్స్, విద్యుత్ బిల్లులలో లోపాలు సరిచేయుట వంటి వివిధ రకాల ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కషి చేస్తామన్నారు. కరంట్ సరఫరాలో తరచూ అంతరాయం, హెచ్చు తగ్గులు, మీటర్ సమస్య, ఎక్కువ బిల్లులు, ట్రాన్స్‌ఫార్మర్లలో ఓవర్‌లోడ్‌తో దగ్ధమవడం, బిల్లుల పేరులో మార్పు, స్తంభాల మార్పు, లూజ్‌లైన్లు వంటి సమస్యలపై అధికారులు సకాలంలో స్పందించాలన్నారు. వీటిని వెంటనే పరిష్కరించకుంటే సంబంధిత అధికారికి జరిమానా విధించి వాటిని వినియోగదారులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆర్ చరణ్ దాస్, నిలారపు నరేందర్, విద్యుత్ శాఖ మహబూబాబాద్ జిల్లా ఎస్ఈ జనగాం నరేష్, ఏ డి ఏ, ఏఈలు, సర్పంచులు, రైతులుతదితరులు పాల్గొన్నారు.

గుట్టుగా గుప్తనిధుల తవ్వకాలు



నవతెలంగాణ- నర్సింహులపేట (డోర్నకల్)

గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ఘటన సోమవారం ములకలపల్లి గ్రామంలో చర్చనీయాంశమైంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊరి సమీపంలో పాండవుల గుట్ట ఉంది. అక్కడ పూర్వం పాండవులు సంచరించినట్లుగా స్థానికులు నమ్ముతారు.దీంతో గుప్త నిధులు ఉంటాయని భావించిన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గత కొద్ది రోజులుగా త్రిభుజాకారంలో 15 అడుగుల లోతైన తవ్వకాలు జరిపారు.ఈ విషయాన్ని సోమవారం సాయంత్రం గుర్తించిన యువకులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.గతంలోనూ ఈ గుట్టకు తవ్వకాలు జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు.తవ్వకాల్లో పక్క మండలాల వ్యక్తులతో పాటు స్థానికుల భాగస్వామ్యం ఉండవచ్చని ఆ గ్రామస్తులు భావిస్తున్నారు. పూర్తిస్థాయి విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

ఇదే విషయమై సీఐ ఉపేందర్‌రావును వివరణ కోరగా స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. రెండు వాహనాలు తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలిపారు.

సీసీ రోడ్లకు జెడ్పీచైర్‌పర్సన్ శంకుస్థాపన

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో రూ.18.12 లక్షలఅంచనా వ్యయంతో జెడ్పీ స్టేట్ మాచింగ్ గ్రాంట్ 2022-23 నిధుల నుండి మంజూరీ చేసిన 05 సీసీ రోడ్ల నిర్మాణాలకు మంగళవారం జెడ్పీ చైర్మన్ బిందునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ బిందు మాట్లాడుతూ గత జెడ్పిటిసి ఎన్నికలలో అభిమానాలతో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కేసిఆర్ ఆదరించి తనను జెడ్పీ చైర్ పర్సన్ గా చేశారని అప్పటి నుండి జెడ్పీ నిధులు, ఇంకా రాష్ట్ర మంత్రి సత్యవతీ రాథోడ్ సహకారంతో మండలంలో ఉన్న ప్రధాన సమస్య పోడు భుముల పట్టాలను ఇచ్చామని, అలాగే కోట్ల రూపాయల నిధులతో అనేక అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినామని తెలిపారు. జగ్గుతండా గ్రామంలో మంచి నాయకత్వం మరియు ప్రజల సహకారం వల్ల సుమారు రూ.60.00 లక్షలతో జగ్గుతండా గ్రామంలో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టినామని భవిష్యత్తులో కూడా అభివద్ధి పనులు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఇక ముందు కూడా ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తామని, గతంలో కంటే ఇప్పుడు కేసిఆర్ పాలనలో బాగుందని భవిష్యత్తులో కూడా బాగుండాలంటే మన సీఎం కేసిఆర్ నాయకత్వంను బలోపేతం చేయాలని, రాబోయే ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్థులను కోరారు. ఈ సందర్భంగా జగ్గుతండా గ్రామస్థులు జెడ్పీ చైర్మన్ ను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, సర్పంచ్ బోడ రమేష్, ఎంపిటిసి తమ్మిశెట్టి కుమారి, ఉప సర్పంచ్ గుంజా వీరస్వామి, సొసైటి డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాబా, మాజీ ఎంపీటీసీ మంగిలాల్, బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి కొత్త సోమిరెడ్డి, ఎంపిడివో బి.వి చలపతి రావు, పిఆర్ ఎఇ రాజశేఖర్, ఎంపిఓ వెంకట రమణ, పంచాయతీ కార్యదర్శి ఉష, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బిసి సంక్షేమ సంఘం జిల్లా మహిళా ఉపాధ్యక్షులుగా సాగంటి మంజుల



నవతెలంగాణ-కాజీపేట

బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా ఉపాధ్యక్షులుగా సాగంటి మంజులను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు బైరిరవికష్ణ గౌడ్ ప్రకటించారు. మంగళవారం ఫాతిమా నగర్ లోని వైష్ణవి గ్రాండ్ హెూటల్ లో జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి అరుంధతి ఆధ్వర్యంలో రవికష్ణ గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు శాయశక్తుల బీసీల అభివద్ధికి కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్ లు పాల్గొన్నారు.

స్వచ్ఛ్ సర్వేక్షన్‌పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం స్వచ్ సర్వేక్షన్ గ్రామీణ ప్రత్యేక పరిశీలనపై ఏపిడి సాయిచరణ్ మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులకు, అంగన్వాడి టీచర్లకు, ఆశ కార్యకర్తలకు, వివో సంఘాల నాయకులకు, మహిళ సమాఖ్య సభ్యులకు, స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన కల్పిస్తూ గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలుపుతూ గ్రామాలలో వృథాగా పోతున్న నీటి నిర్వహణ, తడి పొడి వ్యర్థాలను వేరు చేయడం, బయోడి గ్రేడబుల్ వ్యర్థాలను సురక్షితంగా నిర్వహించడం, మల వ్యర్థాల నిర్వహణ, దశ్య పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపిఓ ప్రకాష్, ఏపీవో వెంకటనారాయణ, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, పద్మనాభస్వామి, శ్రవణ్, యాదగిరిలు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలు ప్రారంభం

నవతెలంగాణ-చెన్నారావుపేట

చదువు మానేసి రెగ్యులర్ గా చదవలేని వారికి చదువు మధ్యలో ఆపివేసి పదవ తరగతి పూర్తి చేయలేక పోయిన వారికి ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తెలంగాణ ఓపెన్ స్కూల్ సెంటర్ లో అడ్మిషన్లు కల్పిస్తున్నామని , ఈ సువర్ణ అవకాశాన్నివినియోగించుకోవాలని హెచ్ ఎం జన్నపురెడ్డి ఉమారాణి, ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ పిన్నింటి బాలాజీ రావు కోరారు. ఆదివారం,సెలవు దినాలలో మాత్రమే క్లాసులు ఉంటాయని, ఏడాదిలో 30 రోజుల పాటు క్లాసులకు హాజరైతే చాలన్నారు. వార్షిక పరీక్షల్లో ఐదు ప్రశ్నపత్రాలు మాత్రమే ఉంటాయని, మనకు నచ్చిన, ఇష్టం ఉన్న సబ్జెక్టులే పరీక్ష రాయొచ్చని తెలిపారు. పదో తరగతి పూర్తికాగానే మరో రెండేండ్ల వ్యవధిలోనే ఇంటర్మీడియట్ చదువుకోవచ్చని, ఆ తర్వాత ఈ సర్టిఫికెట్లతో ఉన్నత విద్యనభ్యసించొచ్చని, ఇలాంటి చక్కటి అవకాశం కల్పిస్తున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ప్రవేశాలకు 2023 -24 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు ఈనెల 10న నోటిఫికేషన్ విడుదల య్యిందన్నారు. ప్రవేశాలకు గడువు ఆగస్టు 10 వరకు ఉందని, ఆలస్య రుసుముతో ఆగస్టు 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఉమారాణి, బాలాజీ రావు తెలిపారు.వివరాలకు 9866776286 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవాలని కోరారు.

సిరికొండకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని పూజలు

నవతెలంగాణ-శాయంపేట

ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరి కొండ మధుసూదనాచారికి రాను న్న అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని మండ లంలోని ఆరెపల్లి గ్రామానికి చెంది న మహిళలు మంగళవారం గ్రా మంలోని శ్రీ లక్ష్మీ భూలక్ష్మి సమేత బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ దుంపల శ్రీలతమహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిరికొండ హయాంలో భూపాలపల్లి నియోజ కవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జల్లి ఉన్నత పాఠశాల విధులు నిర్వహిస్తు న్న జగన్మోహన్ స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్, బంధు మిత్రులైన కొడకండ్ల శ్రీనివాసులు, ఇమ్మడి అనంత , డాక్టర్ గన్ను వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జల్లీ హైస్కూల్ విద్యార్థులకు విలువైన షూ, టై,బెల్టుల ను మంగళవారం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేద విద్యార్థులకు మవంతు సహాయంగా రూ.40 వేల విలువగల షూ, టై బెల్టులను ప్రధానం చేశామని తెలిపారు. వారి దాతృత్వానికి హెచ్ఎం బి.సరళ,ఎస్ఎంసి ఛైర్‌పర్సన్ బి.రజిత, సర్పంచ్ సతీష్ ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సారయ్య, ఎస్ఆర్‌పీ చారి పాల్గొన్నారు.

రేవంత్ వాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణుల మండిపాటు

దిష్టిబొమ్మ దహనం..నిరసన



నవతెలంగాణ-నర్సంపేట

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత విద్యుత్‌పై రేవంత్ రెడ్డి వాఖ్యలను ఖండిస్తూ దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ రైతు వ్యతిరేక ఆలోచనలో భాగమే రేవంత్ రెడ్డి ఈ వాఖ్యలు చేశారన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అవసరంలేదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామ న్నారు. సాగుకు అవసరమయ్యే విద్యుత్‌సరఫరా చేయకుండా రైతులను గోస పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందనివిమర్శించారు. తెలంగాణ రైతులు రేవంత్ వ్యా ఖ్యలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని మరో కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, కౌన్సిలర్‌లు మినుముల రాజు, జుర్రు రాజు, ఎండీ.పాషా, గందె రజిత చంద్రమౌళి, గోల్యానాయక్, గ్రంథాలయ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి,ఉపాధ్యక్షులు పెరుమండ్ల ప్రభాకర్ రెడ్డి, పెండ్యాల యాదగిరి, రాయరాకుల సారంగం, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ.ఇర్ఫాన్, వార్డుఅధ్యక్షులు పెరుమండ్ల రవి, సంపంగి సాలయ్య, గుండెబోయిన కోటి, బీరం నాగిరెడ్డి, రావుల సతీష్, అప్పాల సుదర్శన్, రచ్చ రఘు, దోనాల రవి, పల్నాటి సాంబయ్య, మద్దెల సాంబయ్య విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సీతాల భవాని వేడుకలు




నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని జల్లి తండా లో బంజారాల కులదైవమైన సితాల భవాని వేడుకలను కుల పెద్దలు కొర్ర శ్రీను, బాదావత్ బాలు, పూజారి బాబు, మోహన్ నాయక్, ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి బంజారా సోదర సోదరిమణులు ప్రతి సంవత్సరం జూలైఆషాడ మాసం మొదటి రెండో మంగళవారం నిర్వహించుకుంటామని తెలిపారు. తండాల పొలిమేర్ల చెరువు గట్ల వద్ద చెట్ల కింద ఏడుగురు సితాల భవాని మాతలైన మేరియా , తుల్జా, సితాల , మంత్రాల, హింగ్య ద్వాల్ , అంగల్, కంకల్ ఇలా ఏడు రూపాల్లో ఉన్న మాతల తో పాటు ఎదురుగా లుంకిడియ ప్రతిమను ప్రతిష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శివ, సుమన్, శ్రీను, బద్రు, కిషన్, హిందూ, రమేష్, జాత, వీరు , సోమ్లా, శంకర్, శ్రీ పాల్, నారాయణ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : ఓడీసీఎంఎస్ ఛైర్మన్ ఆహ్వానం మేరకు మండలంలో జరుపుకుంటున్న గిరిజనుల ఆరాధ్యదైవం సీత్ల భవాని పండుగ వేడుకలలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సీత్ల భవాని దేవత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని దేవున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, నాయకులు వల్లెపు శ్రీనివాస్, కుల పెద్దమనుషులు, తండావాసులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి చంద్రబాబు ఏజెంట్ : ఎమ్మెల్యే పెద్ది







నవతెలంగాణ-నర్సంపేట

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబు ఏజెంట్‌గా వ్యవహరిస్తూ అతని ఏజెండాను కాంగ్రెస్ రూపంలో అమలు చేయడానికి సంకల్పించాడని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఉచిత కరెంట్‌పై రేవంత్ రెడ్డి వాఖ్యలపై ఎమ్మెల్యే పెద్ది ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌మూలాలన్నీ చంద్రబాబు వద్ద ఉన్నాయడానికి ఈ వాఖ్యలు మరోసారి రుజువు చేశాయన్నారు. నేడు ఉచిత కరెంట్ వద్దంటున్నారని కాంగ్రెస్‌ను నమ్మితే రేపు రైతుబంధు, రైతుబీమా, ధరణీని చేయడమే కాదు ఆసరా పింఛన్, కళ్యాణలక్ష్మీ వంటి సంక్షేమ పేదల పథకాలన్నీ రద్దు చేయడానికైనా వెనుకాడరన్నారు. మూడుఎకరాలకు మూడు గంటల కరెంట్ సరిపోతుందని రేవంత్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. ఒక గంటలో ఎకరం ఎలా పారుతుందో కాంగ్రెస్ సమాధానం చెప్పాలన్నారు. తిరిగి తెలంగాణ రైతులను ఆగాదంలోకి నెట్టాలని ఆంధ్ర పెద్దల కుట్రలను రేవంత్ రెడ్డి అమలు చేయడానికి సంకల్పించాడని విమర్శించారు. రైతులను ఆత్మహత్యలవైపు నెట్టేందుకు కాంగ్రెస్ పూనుకుంటుందా కాంగ్రెస్ సమాధానం చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి వాఖ్యలపై నిరసన చెప్పే ధైర్యం..ఖండించే దమ్ము కాంగ్రెస్ నేతలకు ఉందా అనేది తేల్చుకోవాలన్నారు. నాడు బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పులు జరిపి చంపిన చంద్రబాబు బాటలోనే నేడు రేవంత్ పయనిస్తున్నాడన్నారు.

డిక్లరేషన్ పేరుతో వేదికలపై ఉపన్యాసాలు చేసిన రాహుల్ గాంధీ ఈ వాఖ్యలపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రేవంత్ వాఖ్యలతో కాంగ్రెస్ వైఖరి ఎంటో తేలిపోతుందని వీళ్లను నమ్మితే తిరిగి రైతులకు యమపాశంగా మారుతారని దుయ్యపట్టారు. దేశం గర్వించిన 24 గంటల ఉచిత విద్యుత్‌ను ఎత్తివేయాలనడం హేయమైన చర్యని ఇది కాంగ్రెస్ పతనానికి నాంది పకలక తప్పదని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని నేడు నియోజకవర్గంలో 179 గ్రామపంచాయతీల ఎదుట రైతులచే నిరసన కార్యక్రమం చేపట్టబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్‌కు కనువిప్పు కలిగేలా ఈ నిరసనలో రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ, వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచన విధానానికి వ్యతిరేకంగా మంగళవారం, బుధవారం తెలంగాణ వ్యాప్తంగా నిరసనలకు భారత రాష్ట్ర సమితి పిలుపునివ్వగా మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని, రైతులకు అందించే ఉచిత విద్యుత్ను రద్దు చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీ దురాలోచన అని అన్నారు. తెలంగాణ రైతులందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటి లింగాచారి, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీను, స్థానిక ఎంపీటీసీ జన్ను జయరావు, క్లస్టర్ ఇన్చార్జులు గందె శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్ , మోహన్ రెడ్డి, శివాజీ, ఇతర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ ఇన్చార్జులు, బిఆర్ఎస్ మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : తెలంగాణ రైతాంగానికి 3 గంటల కరెంటు సరిపోతుందని, ఉచిత విద్యుత్ ఎత్తివేయాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వాక్యాలను నిరసిస్తూ ఖానాపురం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మండల బిఆర్ఎస్ నాయకత్వంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్ సౌకర్యాన్ని ఇస్తున్నారని, ఉచిత కరెంటును రద్దు చేయాలని రైతులను మోసగించే ప్రకటన చేసిన రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను చీకటిలో నెట్టేందుకు కుట్ర పూనుతుందని అన్నారు. రానున్న కాలంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు రైతు బీమా, రైతు బంధు పథకాలను కూడా ఎత్తివేస్తారని విమర్శించారు. గతంలో ఎరువులు దాన్యం కావాలంటే ఉదయమే రైతులు రోడ్లమీద బారులు తీరే పరిస్థితి ఉండేదని మళ్లీ కాంగ్రెస్ వారికి అధికారం ఇస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారంలోకి వేసినట్టే అవుతుందని దీన్ని ప్రజలు గమనించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకట్ రెడ్డి, రాగంపేట సర్పంచ్ భాషబోయిన ఐలయ్యమనుబోతులగడ్డ సర్పంచ్ వల్లపు సోమయ్యరైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు బొప్పిడి పూర్ణచంద్రావు,సోషల్ మీడియా కన్వీనర్ దాసరి రమేష్,ఉప సర్పంచ్లు మేడిద కుమార్, మూడు కిషన్, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ యాకుబ్ పాషా,పైండ్ల యాదగిరి నాయకులు వేములపల్లి కష్టారావు, బోడ బాలరాజు బుస అశోక్,వెన్ను పూర్ణ చందర్,గంగాపురం రాజు జలంగి నాగరాజు,కోరే రాము, నజీర్, యుగేందర్, రాజేశ్వర రావు, కోయగూరి కుమారస్వామి,అక్కినపల్లి యాకచారి,పోలోజు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె ఆగదు





నవతెలంగాణ-నెక్కొండ

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ, మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆవరణలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ అధ్యక్షతన గ్రామ పంచాయితీ కార్మికులు నిరవధిక సమ్మె ఆరవ,రోజు కు చేరుకుంది.ఈ నిరవధిక సమ్మెలో మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులకోసం పోరాడుతుంటే మమ్మల్ని కాదని వేరేవాల్లను తీసుకుంటామని, పంచాయతీ కార్యదర్శులకు అధికారులు ఆదేశాలు ఇవ్వడం సరికాదని మండిపడ్డారు. ఆరవ రోజు సమ్మెలో భాగంగా అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించడంతోపాటు పూల మాలవేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షుడు ఈదునూరి సాయిలు, ప్రధాన కార్యదర్శి చేలకలపల్లి వీరస్వామి, కారోబార్ గజ్జల శివరాజు శ్రీనివాస్ భాష గుగులోతు రవి సతీష్, కృష్ణ, వెంకటేశ్వర్లు, బర్ల రాజు,మాదారు రాకేష్, సంతోష్, రాజు, బీమా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల సమస్యలను పరిష్కరించాలని సమ్మె కొనసాగిస్తున్న సందర్భంగా మండల గ్రామ పంచాయతీ జేఏసీ నాయకులు కొత్తూరు ఏశుబు, గ్రామ శాఖ అధ్యక్షులు కొండేటి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట యాకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమ్మె ఆరవ రోజు సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బొక్కల నారాయణ, జిల్లా నాయకులు బరిగల వెంకటస్వామి, గ్రామపంచాయతీ సిబ్బందికి సంఘీభావం తెలిపినారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కరించి వారి డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

కమలాపూర్ : గ్రామపంచాయతీ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు షడ్రక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెకు అంబేద్కర్ యువజ న సంఘం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్ జిల్లా నాయకులు హేమంత్ కుమార్, పుల్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని 11వ పిఆర్‌సి ప్రకారం కనీస వేతనం 19.వేలు కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఆర్ ఎస్ పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ డిమాండ్ చేశారు.మండల కేంద్రం లో కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెకు రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు గజ్జల మౌనిక, గౌరవ అధ్యక్షులు దొమ్మటి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు నకిరేకంటి రామచందర్, ఈదుల వెంకన్న, వడ్డే కుమారస్వామి, దీనమ్మ, డెక్క కనకయ్య, కొమురయ్య, నాగెల్లి వెంకన్న, ఈ. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు






నవతెలంగాణ-వేలేరు

రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాగట్టు మల్లన్న స్వామి దేవస్థానంలో ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరితల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేలేరు అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి ఎమ్మెల్సీ పల్లాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి అంబేద్కర్ సెంటర్ నుండి రైతువేధిక వద్దకు ర్యాలీగా వెళ్లి సుమారు వెయ్యి మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంపత్, మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, బిల్లా యాదగిరి, మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ లు సంధ్య , జ్యోతి, బాల్లే వెంకటేశ్వర్లు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాయిత మాధవరెడ్డి , సర్పంచ్‌లు గోదల రాజిరెడ్డి, ఉపసర్పంచ్ సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : తెలంగాణ రాష్ట్ర రైతు బంధు సమితి చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ డిసిసిబి డైరెక్టర్, స్థానిక పిఎసిఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఎస్సీ కమిటీ భవనం వద్ద నుండి బస్టాండ్ అమరవీరుల స్థూపం వరకు కళాకారుల డప్పు సప్పుతతో ఆటపాటలతో డీజే పాటలతో బానసంచ పేలుల్లతో ఘనంగా నిర్వహించారు.అనంతరం మండల కేంద్రంలో ఉన్న సుస్మిత గార్డెన్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర రైతు బంధు అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం వేడుకల్లో భాగంగా భారీ కేక్ ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారికి ఆ భగవంతుడు మనిషి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని ఆయన వంతు పార్టీ బలోపేతానికి మా వంతుగా మేము సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటామని ఈ సందర్భంగా అన్నారు. ఆనతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యురాలు జుబేద లాల్ మహమ్మద్, వైస్ ఎంపీపీ బండారు రవీందర్, కర్ర సోమిరెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ మునిగెల రాజు, మాజీ మండల అధ్యక్షులు గుడి వెనుక దేవేందర్, బొడ్డు సోమయ్య, యువజన నాయకులు మెరుగు రాజు, బొడ్డు ప్రభుదేవా, సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్, రాజుగారి రఘు, భైరపాక బాలస్వామి, ఆరోగ్యం,ఆయాగ్రామల సర్పంచులు, ఎంపీటీసీలు పళ్ళ యువసేన యువసేన నాయకులు మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కాటన్ క్రాప్ కమిటీ సమావేశానికి బొమ్మినేని



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాటన్‌కార్పొరేషన్ ఆఫ్ఇండియా ఆధ్వర్యంలో ముంబైలో ఏర్పాటు చేసిన నేషనల్ కాటన్ క్రాప్‌ఉత్పత్తి, ప్రెస్సింగ్, బ్యాలెన్స్ షీట్ డాటా సేకరణస మావేశానికి తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, కక్కిరాల రమేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాటన్ ఉత్పత్తి ప్రెస్సింగ్ డాటా సమాచారాన్ని అందించినట్లు తెలిపారు. సమావేశానికి దేశవ్యాప్తంగా ఉన్న స్పిన్నింగ్ మిల్స్ యజమాన్యాలు, టెక్స్‌సీల్ ప్రతినిధులు, మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులు, కాటన్ ఉత్పత్తి చేసే పదకొండు రాష్ట్రాల కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు, సీసీఐ కాటన్ క్రాఫ్ కమిటీ మెంబర్లు హాజరై ప్రస్తుత భారత జాతీయ పత్తి పంట ఉత్పత్తి, ప్రెస్సింగ్ మొదలైన అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు ఆయన తెలిపారు.

కేయూ వీసీని కలిసిన చిర్ర రాజుగౌడ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య తాటికొండ రమేష్‌ను కలిసి డాక్టర్ రాజుగౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కాకతీయ విశ్వవిద్యాలయం న్యాక్ ఏ గ్రేడ్ సాధించిన సందర్భంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగం నుండి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మామి డి లింగయ్య, కేయూ ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ కర్రే సదాశివ్ పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి సహకరిస్తా

మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని అక్కంపేట గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి సహకరిస్తారని తెలంగాణ శాసనసభ మాజీ తొలి స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి అన్నారు.మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో రాష్ట్ర విశ్వకర్మ -విశ్వబ్రాహ్మణ మహిళ ప్రచార కార్యదర్శి ఓదెల హైమావతి ఆధ్వర్యంలో మధుసూదనాచారిని కలిసి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి సహకరించి అక్కంపేట గ్రామాన్ని అభివద్ధి చేయాలని కోరారు. వెంటనే స్పందించిన మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ స్వగ్రామం అక్కంపేట గ్రామంలో ఆలయ నిర్మాణానికి ప్రజలు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. అక్కంపేట గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్సీ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి వీరబ్రహ్మము, ఓదెల సత్యనారాయణ, మోహన్, శివ, కృష్ణ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేటి విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి



నవతెలంగాణ-నర్సంపేట

విద్యారంగ సమస్యల పరిష్కారా నికై వామపక్ష విద్యార్థి సంఘాలు ఈ నెల 12న చేపడు తున్న విద్యాసంస్థల బంద్‌ను జ యప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైస గణేష్ కో రారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యా సంస్థలను సందర్శించి బంద్ జయప్రదం చేయాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రయివేటు విద్యా సంస్థలు అధిక ఫీజులను వసూళ్ల చేస్తున్నా ప్రభు త్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఫీజుల నియంత్రణకై మంత్రివర్గ ఉప సంఘం, తిరుపతిరావు కమిటీ నివేదికను బహిర్గతం చేయకుండా కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సమస్యలు తిష్టివేసి ఉన్నాయని, కనీస వసతులు లేకవిద్యార్థులు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నారన్నారన్నారు. పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్‌లను పూర్తి స్థాయిలో పంపిణీ చేయలేదన్నారు. గురుకులాల్లోనూ విద్యార్థులు మౌళిక వసతుల లేమితో సతమతమౌతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు ఎలా చదువులను కొనసాగించగలుగుతారని ప్రశ్నించారు.ఈ సమస్యలపై పోరాటాలే శరణ్యమని విద్యార్థులు బంద్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకలు కొయ్యల మోహన్, నితిన్, సర్వేష్, మహేష్, పార్థు, కిరణ్, సందీప్, శశి, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యానికి పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణానికి చెందిన గణపురం సోమయ్య ను మంగళవారం అరెస్టు చేసినట్లు తొర్రూరు ఎస్సై గంగ్రాతి సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొర్రూర్ మండలం లోని కొన్ని భూమిలకు సంబంధించి రెవిన్యూ రికార్డ్స్ లో వున్న లోపాలను ఉపయోగించుకొని కొంతమంది కొన్న భూముల పైకి వెళ్లివారిపై దౌర్జన్యం చేయడమే కాకుండా, మున్సిపాలిటీ అనుమతి లేకుండా అట్టి భూమిలో నిర్మాణాలు చేపడుతుండటంతో పాటు, కులం పేరు తో కేసులు పెడుతాఅని ఇబ్బందులకు, భయభ్రాంతులకు గురిచేస్తున్న ఘనపురం సోమయ్య అనే వ్యక్తిని చిన్న వంగర గ్రామానికి చెందిన రావుల శ్రీనివాస్ అనే వ్యక్తి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మంగళవారం అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్సై గంగాతి సతీష్ తెలిపారు. ఇతని మీద గతం లో 10 కేసు లు ఉండి రౌడీ షీట్ కూడా ఓపెన్ చేయబడిందని ఆయన తెలిపారు.

విద్యార్థినీలకు మెడికల్ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలోనూ విద్యార్థినీ లకుహెూమియో మెడికల్ కిట్లను హెూమియో వైద్యాధికారి ఆర్ రజిత అందజేశారు. మంగళవారం పాఠశాల ఆవరణంలో 9,10 తరగతి విద్యార్థినీలకు 116 కిట్లను అందజేశారు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా హో మి యో మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం సాయిబాబా, హెూమియో సిబ్బంది సంజీవయ్యలు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో అటకెక్కుతున్న మధ్యాహ్న భోజనం



వేతనాలు అందక వంటచేయమంటున్న వర్కర్లు

పెండింగ్‌లోనే మధ్యాహ్న భోజన బిల్లులు

విద్యార్థులకు అందని రోజువారీ పౌష్టికాహారం

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ బడుల్లో వంటలు చేస్తున్న వంట కార్మికులకు బిల్లులు సకాలంలో రాకపోవడంతో సమ్మె ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనం అందక కొన్ని పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఇంటి వద్ద నుండే టిఫిన్ బాక్సులు తెచ్చుకుంటుంటే మరికొన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఏకంగా వంట చేసుకుంటూ తింటున్న పరిస్థితి దుస్థితి నెలకొని ఉంది. బాలుల హక్కుల చట్టం ప్రకారం బాలకార్మికుల నిర్మూలన చేయాలని ప్రభుత్వం ఒకవైపు ప్రచారాలు చేస్తుంటే, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం చేసేవంట కార్మికులు సమ్మె చేయడం ద్వారా ఏకంగా విద్యార్థులు వంట చేసుకొని తింటున్న పరిస్థితులను చూసినట్లయితే ఏదైనా పరిస్థితి జరగడానికి జరిగితే ఈ ప్రమాదానికి కారకులు ఎవరని కొంతమంది ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించాలనే ప్రతిష్టాత్మకమైన పథకం ప్రవేశ పెట్టడం గమనార్హం. ఇది ఇలా ఉంటే కూరగాయలు ధరలు, నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజు కు ఆకాశానికి అంటుతుంటే పేద విద్యార్థుల కోసం వంట కార్మికులు తమ పనులు పక్కన పెట్టి,విద్యార్థులకు మెను ప్రకారం మధ్యాహ్నం భోజన వంట చేసి పెట్టితే పాత రేట్ల ప్రకారం ప్రభుత్వం ఇస్తున్నది,అవి కూడా బిల్లులు సక్రమంగా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వంట కార్మికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం భోజనం పెట్టాలనే ఆలోచనతో సక్రమంగా బిల్లులు రాకున్నా,అప్పులు తెచ్చి నిత్యవసర సరుకులు కూరగాయలు,గ్యాస్ సిలిండర్ కొనుకవచ్చీ,వంట చేసి పెట్టితే కనీసం నెలల తరబడి బిల్లులు పెండింగ్ ఉండడం తో అప్పుల్లో కురుకు పోయిన వంట కార్మికులు చేయలేము అంటూ సోమవారం నుండి వంట చేయకుండా ఏకంగా సమ్మెకు దిగిన పరిస్థితి నె లకొని ఉంది. అందువల్ల ప్రభుత్వం బడుల్లో చదువుకుంటున్న విద్యార్థులు వాళ్ళేవంట చేసుకుని తినేపరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన మధ్యాహ్నం భోజన పథకం అట కెక్కుతదనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మధ్యాహ్నం భోజన పథకం కింద వంటలు చేసే కార్మికులకు బిల్లులు చెల్లించి నాణ్యత మైన బో జనం అందించాలని పలువురు అనుకుంటున్నారు

బిల్లులు వెంటనే చెల్లించాలి : రజనీ



ప్రభుత్వ బడుల్లో కొన్ని ఏళ్ల నుండి మధ్యాహ్నం భోజన పథకం కింద వంటలు చేస్తున్నాం.నేడు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సేవ చెయ్యాలనే దక్పదం తో వంటలు చేసి మెను ప్రకారం ఆహారం అందిస్తే కనీసం బిల్లులు రాకపోవడంతో అప్పులు తెచ్చి పెట్టితే, మిత్తిలు కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నం ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బిల్లులు ఇవ్వాలి

బిల్లులు ఇచ్చే వరకు సమ్మె కొనసాగిస్తాం : మేరి



చాలా నెలల నుండి బిల్లులు రావడం లేదు.బిల్లులు వచ్చే వరకు సమ్మె కొనసాగిస్తాం. ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే వంట కార్మికులకు బిల్లులు సకాలంలో చెల్లించి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యతమైన బోజనం అందించాలి.

పశువుల పాకగా మారిన బస్‌స్టేషన్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల కేంద్రంలో ఉన్న బస్ స్టేషన్ పశువుల పాకగా మారిం దని, వెంటనే పునరు ద్ధరించాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో భారత కమ్యూని స్టు పార్టీ(సిపిఐ) ఆధ్వర్యంలో బస్ స్టేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్‌లు మాట్లాడుతూ దేశంలోనే అత్యుత్తమ వ్యవసాయ మార్కెట్ గా గుర్తింపు, అవార్డు పొందిన మార్కెట్ ఉందని, పారిశ్రామికంగా మండలకేంద్రం అభివృద్ధి చెందుతుందని,మండల కేంద్రానికి వివిధ ప్రాంతాల నుంచి ,గ్రామాల నుంచి రోజూ వేలాది మంది ప్రజలు, ప్రయాణీకులు బస్సులు, ఆటో ద్వారా ప్రయాణం చేస్తున్నారన్నారు. ప్రయాణీకుల సౌకర్యార్థం మండల కేంద్రంలో బస్ స్టేషన్ ను లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించినప్పటికీ అది ఉపయోగంలో లేకపోవడం బాధాకరమన్నారు.దీంతో ప్రయాణికులు బస్సు కోసం వేచి ఉండేందుకు దుకాణాలు, హెూటళ్ల ,చౌరస్తాలో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ప్రయాణికులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్ స్టేషన్ ఉన్న నిరుపయోగంగా ఉండడం బాధాకరమ న్నారు.

ప్రయాణీకుల అవస్థలను దష్టిలో ఉంచుకొని బస్ స్టేషన్ లో మరమ్మత్తులు నిర్వహించాలన్నారు. ప్రజాప్రతినిధులు ,అధికారు లు నిర్లక్ష్యం వీడివెంటనే స్పందించి బస్‌స్టేషన్‌ను వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనను ఉద్ధతం చేస్తామని హెచ్చరించారు.ఈ పరిశీలనలో సీపీఐ నాయకులు పిన్నోజు బాలచారి తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకోరల్లో పడమటి, బంధం చెరువులు

ప్రభుత్వ భూములకు హద్దులు నిర్ణయించి రక్షణ కల్పించాలి

చెరువులను సైతం మాయం చేస్తున్న రియల్ మాఫియా

నిర్లక్ష్యపు నిదలో రెవెన్యూ అధికారులు : డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్



నవతెలంగాణ-హసన్‌పర్తి



దేవన్నపేట గ్రామంలోని పడమటి చెరువు, బంధం చెరువు,ఈపగడ్డ ప్రభుత్వ భూమిని సర్వే చేసి, హద్దులు నిర్ణయించి, భూములను కొల్లగొడుతున్న భూ కబ్జాదారుల నుండి చెరువులను, ప్రభుత్వ భూములను కాపాడాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ జిల్లా అధికారులను కోరారు. దేవన్నపేటలోని పడమటి చెరువు, బంధం చెరువు, ఈపగడ్డ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో నుండి రక్షణ కల్పించాలని అర్ డిఓ వాసుచంద్రకి డిబిఎఫ్ అధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 289లో 14-18 ఎకరాల పడమటి చెరువు అదేవిధంగా సర్వేనెంబర్ 365లోని బంధం చెరువు 7-20 ఎకరాల, గ్రామంలోని సర్వే నెంబర్ 257 లో 1-17 ఎకరాల ఈపగడ్డ ప్రభుత్వ భూములను భూకబ్జా దారుల నుండి కాపాడి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పేదోడు 50 గజాల భూమి అడిగితే ఇవ్వని ప్రభుత్వం, ప్రభుత్వ, చెరువు శిఖం భూములను ఎంచక్క కొల్లగొడుతున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సత్యం, నాయకులు సురేష్, క్రాంతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఎంశ్రీ పథకానికి ఎంపికతో మెరుగవనున్న వసతులు

విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టేలా చర్యలు

మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యం



నవతెలంగాణ-దుగ్గొండి

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అభివద్ధి పనులు చేపట్టేందుకు కేంద్రం అమలు చేస్తున్న పిఎంశ్రీ (ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకానికి మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఎంపిక కావడంతో దశతిరగనుంది. పథకం కింద పాఠశాలల మౌలిక వసతుల కల్పన, జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. పిఎంసి పథకానికి జిల్లాలో 10 పాఠశాలలు ఎంపికయ్యాయి. ఈ బడుల్లో అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు కేటాయిస్తాయి. పాఠశాలల్లో వసతులతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన వంటి అంశాలను పరిశీలిస్తారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన, స్మార్ట్ తరగతి గదులు, క్రీడా వసతులు, డిజిటల్ గ్రంథాలయం, ఆర్ట్స్ గదులు నిర్మాణానికి ఏటా రూ. 40 లక్షల చొప్పున ఐదేళ్లలో రూ.2కోట్లను కేటాయిస్తారు.

ప్రత్యేకంగా సౌర విద్యుత్ ఏర్పాటు, ఇంకుడు గుంతలు, యోగ, సంగీతము, కూరగాయ తోటలు, ప్లాస్టిక్ నిషేధము, శుద్ధజలం, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్, ల్యాబ్, ఇంటర్నెట్ సదుపాయం, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. పిఎంశ్రీ కింద ఎంపికైన పాఠశాలల్లో వత్తి విద్యా కోర్సుల వైపు విద్యార్థులను ప్రోత్సహించి, ఉపాధి కల్పనకు తోడ్పాటు నందిస్తారు.

పాఠశాలలోల్యాబ్, గ్రంథాలయ గదులు, వంటగది, భోజనశాల, బాలురకు మెరుగైన మరుగు దొడ్లు, క్రీడా మైదానం, ప్రహరీ నిర్మాణం, ఫర్నిచర్, గదుల రిపేరింగ్, విద్యుత్ సరఫరా తదితర వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

డిజిటల్ పద్ధతిలో బోధన : ఆర్. ప్రవీణ్ కుమార్, హెచ్‌ఎం



పీఎం శ్రీ పథకానికి ఎంపిక కావడంతో పాఠశాలలో డిజిటల్ పద్ధతిలో బోధన చేపట్టామన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బోధనా పద్ధతులు చేస్తున్నామన్నారు. ప్రత్యేక నిధుల విడుదలతో వసతులు మెరుగై, విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

స్టేషన్‌ఘన్‌పూర్ నీదా ? నాదా ?

సై అంటున్న కడియం, రాజయ్య

వేడెక్కుతున్న రాజకీయం టికెట్ ఎవరిది ?

ప్రజల్లో జోరుగా జరుగుతున్న చర్చ





నవతెలంగాణ-వేలేరు

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ స్టేషన్‌ఘనపూర్ శాసన సభ టికెట్ ఎవరికి వస్తుందనే చర్చ వేలేరు మండలంలో జోరుగా జరుగుతున్న పరిస్థితి ఉంది. ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ప్రజలలో మమేకమై తిరుగుతున్నారు. ఇటీవల రాజయ్యపై వచ్చిన ఆరోపణలు ఆయనకు ఇబ్బందికరంగా ఉన్నా తగ్గేదెలా అంటున్నారు. కార్యక్రమాలలో మాట్లాడుతూ అధిష్టానం ఆశీస్సులు తనకే ఉండటంతో పాటు ప్రజల ఆశీస్సులు కూడా ఉన్నాయని సిఎం కెసిఆర్ ఆదేశాలమేరకు ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతానికి నిరంతరం కషిచేస్తున్నామని అంటున్నారు. టికెట్ తనదేనని విశ్వాసంవ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని ఒకగ్రామంలో జరిగిన కార్యక్రమంలో కడియంకులాన్ని కుటుంబాన్ని ఉదహరి స్తూ కులంపై చర్చ జరగాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల మండల కేంద్రం వేలేరు రెడ్డి కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సి కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ అభ్యర్థి ఎవరైనా గులాబి జెండా ఎగరాలె అధిష్టానం బలపరిస్తే పోటీ చేస్తా, ప్రజలకు మచ్చ తెచ్చే రాజకీయం నాకు రాదు, చేసిన అభివద్ధి చూపే ఓట్లడుగుతా, లాలుచీలు, వెకిలి చేష్టలు, పనిచేస్తానని చెప్పి డబ్బులు దండుకోవడం వంటివి నాకు పడవని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు వేలేరు గ్రామం మండలం గా అవతరించక ముందు నుండే వేలేరుకి అనేక అభివద్ధి పనులు శంకుస్థాపన చేసి పనులు పూర్తి చేశానని గుర్తుచేశారు.

తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివద్ధి కేవలం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే సాధ్యమౌతుందని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుతమైన పథకాలు, అభివద్ధి తెలంగాణ లో మాత్రమే జరుగుతున్నాయని అది బీఆర్ఎస్ తోనె సాధ్యం అని అన్నారు.స్టేషన్ ఘనపూర్ లో ఎదురు లేకుండా ఘన విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పాటు పడాలని, అధిష్టానం బలపరిస్తే తప్పక పోటీ చేస్తాననీ అన్నారు. మా నాయకుడు కడియం అని ప్రతీ ఒక్కరూ గర్వకరంగా చెప్పుకునే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

కడియం జన్మదినోత్సవ సందర్భంగా ఆయన అనుకూల వర్గీయులు కార్యక్రమాలు ఏర్పాటు చేసి కడియం సేవలు రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోవాలని తెలుపుతూ స్టేషన్ టికెట్ కడియందేనని విశ్వాసము వ్యక్తం చేసారు. ఇటువంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివద్ధి కేవలం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే సాధ్యమౌతుందని ఇద్దరు నాయకులు అంటున్నారు. మండలంలో స్టేషన్ టికెట్ ఎవరిదనే చర్చ ప్రజలలో జోరుగా జరుగుతుంది.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం సీత్లా



నవతెలంగాణ-కొత్తగూడ

ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న గిరిజన లంబాడీల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా సీత్లా భవాని పండుగ నిలుస్తుందని సర్పంచ్ అజ్మీర మంగమ్మ రవి అన్నారు. మంగళవారం మండలంలోని పోగులపల్లి గ్రామ పంచాయతీ పరిధి బోరింగ్ తండా, ముడుచెక్కల తండా గ్రామాలలో గిరిజనులు ప్రతి ఏటా పెద్దపుశాల కార్తెలో నిర్వహించుకునే సీత్లాభవాని పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామ పొలిమేర వద్ద గిరిజనుల ఆరాధ్య దేవతలను ఏడుగురిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుళ్ళతో యువతులు, మహిళలు, చిన్నారులు సాంప్రదాయ నత్యాలు చేసుకుంటూ దేవతల వద్దకు సమూహంగా వెళ్ళినైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సర్పంచ్ మంగమ్మ రవి, గ్రామ పెద్దలు మాట్లాడుతూ పశుపక్షాదులు ఆ రోగ్యంగా ఉండాలని, వర్షాలు బాగా కురువాలని, పాడి పంటలు సమద్ధిగా పండాలని, పిల్లా, పాపలు ఆయురారోగ్యాలతో ఉండాలని సీత్లా భవానికి ధూప దీప నైవేద్యాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళ్యాణి,వార్డ్ మెంబర్ లు భూక్య పూల్ సింగ్, భూక్య రవీందర్, తేజావత్ వీరమ్మ, గ్రామ పెద్దలు అజ్మీరా శ్రీను, మూడు బాలు, బానోత్ సారంగం,మూడు సాంబయ్య, వీరన్న, లింగయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : లంబాడీల ఆచార సాంప్రదాయ పండుగ అయిన సీత్లా పండుగ వేడుకలను మంగళవారం మండలంలోని అన్ని గిరిజన గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బాల్యాతండాలో జరిగిన సీత్లా (దాటోడు) పండుగ వేడుకలలో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ విందు నాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిందు మాట్లాడు తూ తండాల్లో ప్రకతిని ఆరాధిస్తూ పశు సంపదను కాపాడు కొవడానికి ప్రతి యేటా బంజారా గిరిజనులు జరుపుకునే పండుగ సీత్లా భవాని పండుగ అని, సమాజ శ్రేయస్సు కోసం ఈ పండుగ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రకతితో మమేకమై జీవనం సాగిస్తున్న బంజారా గిరిజనుల జీవన విధానం ఆదర్శ ప్రాయమైనదని ఈ సందర్భంగా అందరికి సీత్ల భవాని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, సర్పంచ్ బానోత్ లక్ష్మి - సుధాకర్, ఎంపిటిసి జర్పుల కవిత - శ్రీనివాస్, నాయకులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : ప్రకతి దేవతలను ఆరాధిస్తూ పశుసంపద వర్ధిల్లాలని, చెరువులు, కుంటలు నిండి సమద్ధిగా పంటలు పండాలని గిరిజనులు జరుపుకునే పురాతన సంప్రదాయ పండుగ సీత్లాభవాని (దాటుడు) పండుగ మంగళవారం తొర్రూరు మండలంలోని గుడిబండ తండాలో ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ లకావత్ శోభన యాకూబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పండుగలో తండా పొలిమేర వద్ద గిరిజనుల ఆరాధ్య దేవతలను ఏడుగురిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుళ్ళులతోయువతులు,మహిళలు, చిన్నారులు నత్యాలు చేసుకుంటూ దేవతల వద్దకు సమూహంగా వెళ్ళి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు బాగా కురువాలని, పంటలు బాగా పండి, పిల్లా, పాపలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.అనాదిగా వస్తున్న జంతుబలి (గొర్రెపోతు) ఇచ్చి ఓ పేగును భవానీల ప్రతిమల నుంచి లుంకడ్యా ప్రతిమ వరకు పరిచి, తండా పశువులన్నింటి పరిచిన పేగు పైనుంచి దాటించారు. పూజారి వాంసిడో మిశ్రమాన్ని అన్ని పశువులపై చల్లారు.ఈ పండుగలో భాగంగా గిరిజన మహిళలు ఆటపాటలతో నత్యాలు చేసి సందడి చేశారు.బలిచ్చిన మాంసంతో సలోయి వండి తండావాసులంతా అమ్మవార్లకు సమర్పించుకున్నారు.

మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే అరూరి





నవతెలంగాణ-ఐనవోలు

ముఖ్య మంత్రి కేసిఆర్ సహకారంతో ఐనవోలు మండలాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని అన్నారు. బిఆర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరిరమేష్. ఐనవోలు మండల కేంద్రంలోని మల్లీకార్జున గార్డెన్స్ లో జరిగిన ఐనవోలు మండల ప్రజా ప్రతినిధులు ఆత్మీయ సమ్మేళనం లో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొన్నారు. అధికారుల గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల సహకారంతో గ్రామాల అభివృద్ధికి అనుకూలంగా ఎప్పటికప్పుడు ప్రణాళికలు తయారు చేస్తూ అవసరమైన నిధులు మంజూరు చేపించుకుంటు గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నమని ఇప్పటికే ఐనవోలు మండల అభివద్ధికి 173 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసామని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి సహకారంతో మరిన్ని నిధులు తిస్కొచ్చి మండలాన్ని అబివద్ది చేసుకుందమాని అన్నారు. ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు గ్రామాల్లో సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కషి చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటు వారి కష్టసుఖాల్లో పార్టీ పరంగా ,వ్యక్తిగతంగా తోడుగా ఉంటామని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,ఎంపిపి మార్నేని మధుమతి - రవీందర్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి అరూరీ విశాల్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ,నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి,మండల రైతుబంధు కో-ఆర్డినేటర్ సమ్మయ్య,ఐనవోలు టెంపుల్ చైర్మన్ జైపాల్, వైస్ ఎంపిపి మోహన్, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ బాబు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,మండల కో ఆప్షన్ గుంశవాలి, అధికార ప్రతినిధి రవీందర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంరయ్య,బీసీ సెల్ అధ్యక్షులు విజయ్ భాస్కర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేష్,మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ అలీ, ప్రచార కార్యదర్శి కోమలత, యూత్ అధ్యక్షులు నరేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ

రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్తు రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు ఆలోచన చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా ఐనవోలు మండల కేంద్రంలో రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ టిపీసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఏనాడు ఆలోచించని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్ పాలనలో రైతులకు అందుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను అధికారంలోకి వస్తే అందకుండా చేస్తామంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నాడు తెలంగాణ ఉద్యమంపై తుపాకీ ఎక్కి పెట్టిన రేవంత్ రెడ్డి నేడు పచ్చబడ్డ తెలంగాణను చూసివిషం చిమ్ముతున్నాడని అన్నారు. పైశాచికత్వంతో తెలంగాణ సమాజంపై పగబట్టినట్టు వివక్షచూపుతున్న కాంగ్రెస్‌పార్టీకి ఆపార్టీ అధ్యక్షుడుకి రాబోయే ఎన్నికలలో రైతులే కరెంట్ షాక్ ఇస్తారని పేర్కొన్నారు. మొన్న ధరణి వద్దన్నారు, నేడు ఉచిత విద్యుత్ వద్దంటున్నారు, రేపు రైతు బంధు, రైతు భీమా వద్దంటారు. తెలంగాణ రాష్ట్ర రైతులు, ప్రజలు ఆలోచించాలి. ఖాబర్దార్ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతంగానికి రేవంత్ రెడ్డి వేంటేనే క్షమాపణ చెప్పాలి. అన్ని మండల కేంద్రాలలో, నియోజకవర్గ కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరంలేదు అని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగ మంగళవారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో రైతులతో కలిసి బానోత్ శంకర్ నాయక్ ధర్నా చేసి రోడ్డుపై రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో రైతులకు 3 గంటలు కరెంట్ ఇస్తే చాలు, కేసీఆర్ అనవసరంగా 24 గంటల ఉచితం ఇస్తున్నారని అనవసరంగా ఉచితాలు ఇవ్వొద్దని అని మరొకసారి వీళ్ళ ఆక్రోశాన్ని వెళ్లగక్కారనీ, రైతుల మీద ఉన్న దొంగ ప్రేమను మరోసారి చూపెట్టారు అని రైతులు ఇలాంటి నాయకుల పట్ల తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా, సాగునీరు, త్రాగునీరు ఇస్తున్నదని రైతులందరూ సీఎం కేసీఆర్ వైపు ఉన్నారని ఏదో ఒక చిచ్చు పెట్టి తెలంగాణలో మళ్లీ అధికారం పొందాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని ఇలాంటి రైతు వ్యతిరేక కుట్రలు చేస్తే రైతులు రేవంత్ రెడ్డికి అతని పార్టీ కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు అందోళన

నవతెలంగాణ-గార్ల

మండలంలోని శేరిపురం, దుబ్బ తండా లలో ఇటీవల పంపిణీ చేసిన పోడు భూముల పట్టాల పంపిణీలో విచారణ జరిపించి న్యాయం చేయాలని ఎఐకేయంఎస్ జిల్లా కార్యదర్శి గుగులోత్ సక్రు డిమాండ్ చేశారు.అర్హులైన వారికి కాకుండా అనర్హులైన పోడు సాగుదారులకు పట్టాలు ఇచ్చారని అయా గ్రామాలకు చెందిన పోడుసాగుదారులు మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు సాగుదారులు మాట్లాడుతూ శేరిపురం ఉమ్మడి పంచాయతీకి చెందిన పోడు సాగుదారులు సుమారుగా 30 మందికి పైగా గత ఏడాది ఆన్ లైన్ చేసుకుని హద్దులు రాయించి నప్పటికీ సాగు భూములకు పట్టాలు రాలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వకుండా అధికార పార్టీ అనుచరులకు పట్టాలు ఇచ్చారని దీంతో అసలైన హక్కుదారులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు.

స్థానిక ఎమ్మెల్యే హరిప్రియా ఇప్పటికైనా స్పందించి జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి అసలైన పోడుసాగుదారులకు పట్టాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే పిఎ కు అందించారు. ఈ కార్యక్రమంలో పోడు సాగుదారులు ఎన్. నరసింహారావు,వి. రాజరత్నం, టి.రాజయ్య,దూప్ సింగ్, బి.లాలు, బి.వెంకటేష్, ఈశ్వరమ్మ, అంజమ్మ బచ్చలి, రవి, కొండయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



రాకపోకలకు అంతరాయం లేకుండా ఎస్సై కృషి

నవతెలంగాణ-మహదేవపూర్



కాళేశ్వరం టూ మహాదేవపూర్ జాతీయ రహదారి పై వర్షం కారణంగా దారికి అడ్డంగా సోమవారం రాత్రి చెట్టు విరిగి పడింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ లక్ష్మణరావు మంగళవారం తెల్లవారు జామున స్కూల్‌కి వెళ్ళే పిల్లలకు ఇబ్బంది అవుతుందని స్వయంగా వారే వెళ్లి దారిని క్లియర్ చేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. దీంతో ఎస్సైని పలువురు అభినందించారు.

జిల్లా నూతన ఆర్టీఓ శ్రీనివాస్‌కు బీఎస్పీ సన్మానం

నవతెలంగాణ- ములుగు



జిల్లా నూతన ఆర్టీఓ బి శ్రీనివాస్‌ను బిఎస్పీ జిల్లా ఇన్‌చార్జి వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ మంగళవారం జిల్లా అధ్యక్షులు శనిగిరపు నరేష్ కుమార్‌తో కలిసి సత్కరించారు. జిల్లా కేంద్రంలో నూతన ఆర్టీఓ కార్యాలయంలో ఆర్టీఓగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ మాట్లాడుతూ... ములుగు జిల్లా లో ఆర్టీఓ కార్యాలయం లేక మారుమూల గ్రామాల యువత ఇబ్బందులు పడ్డారని అన్నారు. భూపాలపల్లి దూరంగా ఉండటం వల్ల చాలామంది సేవలు వినియోగించుకోలేదని అన్నారు. నేడు ములుగు జిల్లా వాసులు అందరూ వాహనాల రిజిస్ట్రేషన్లు, వాహనదారులు లైసెన్సు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎం డి సలీమ్, మండల నాయకులు రమేశ్, పవన్ కళ్యాణ్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.



కు.ని పట్ల అవగాహన కల్పించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ- ములుగు

గ్రామాలలో కుటుంబ నియంత్రణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య వైద్య సిబ్బందికి సూచించారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రవీణ్ రెడ్డితో కలిసి జిల్లా ఆసుపత్రి వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అప్పయ్య పాల్గొని మాట్లాడారు. గామాలలో కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులపై అర్హత గల దంపతులకు వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులు ,పురుషులకు ఎన్ఎస్వి ఆపరేషన్, స్త్రీలకు డిపిఎల్ ఆపరేషన్లు స్థానిక జిల్లా ఆస్పత్రిలో చేస్తారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా చూడాలని, సాధారణ కానుపులను ఎక్కువగా జరిగేలా చూడాలని కోరారు. ప్రజలకు సేవలు అందించి వారి మన్ననలు పొందాలని అన్నారు. అనంతరం డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ... జిల్లా ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. కుటుంబ నియంత్రణలో జిల్లాలో ఉత్తమ సేవలందించిన సర్జన్ ఆపరేషన్లు చేసినందుకు డాక్టర్ జగదీశ్వర్‌ను, వారికి సహకరించిన స్టాఫ్ నర్స్, సూపర్వైజర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలను సత్కరించి, ప్రశంసా పత్రం, నగదు బహుమతి అందజేశారు. జిల్లాలో సింగిల్ చైల్డ్ కలిగి శాశ్వత కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న దంపతులు, తాత్కాలిక పద్ధతులు అనుసరిస్తున్న వారికి కూడా లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి బహుమతి అందజేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్, పల్లె దవఖాన మెడికల్ ఆఫీసర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, హెల్త్ ఎడ్యుకేటర్స్, కార్యాలయం సిబ్బంది జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ దుర్గారావు ,సంపత్ రావు, డీపీఎంఓ సాంబయ్య,హెల్త్ ఎడ్యుకేటర్స్ భాస్కర్ స్వరూప, సూపర్వైజర్స్, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఊరూరా ఎమ్మెల్సీ పల్లా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-లింగాల ఘనపురం

మండలంలోని దీప్తి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం తెలంగాణ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశానుసారం జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు వంచ మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి , వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఉచిత విద్యుత్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మంగళవారం మండల కేంద్రంలో దహనం చేశారు. ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య ఆదేశానుసారం మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. రైతులకు మూడు గంటల కరెంటు చాలు, ఉచితంగా కరెంటు ఇవ్వకూడదన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, రాష్ట్ర నాయకులు, పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్

నవతెలంగాణ-రఘునాథపల్లి



సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్, అశోక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ అన్నారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఎంఎల్సి పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగు నింపారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రతి గడపగడపకు తీసుకువెళ్లి ఎమ్మెల్యే రాజయ్య విజయం కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బీజేపీ, ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దని అనానరు. స్టేషన్ ఘనపూర్ లో ఎగిరేది గులాబీ జెండా అని అన్నారు. ఎన్నికలు ఈ క్షణంలో వచ్చిన సమర్థవంతం ఎదుర్కొనేందుకు సైనికులుగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచారకర్త మేడే స్వామి మట్లపల్లి సునీత రాజు, శివరాత్రి రాజు, యాదగిరి, మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మె @ 6వ రోజు

నవతెలంగాణ-చిట్యాల

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని జేఏసీ జిల్లా కన్వీనర్ శ్రీకాంత్ వెంకటేశులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె మంగళవారం ఆరవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం గ్రామాల్లో జీపీ కార్మికులు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలను సుందరంగా తీర్చి దిద్దుతున్నారని తెలిపారు. వారిపై వివక్ష చూపించడం సరైనది కాదని అన్నారు. వారికి కనీస వేతనం రూ.19500 చెల్లించాలని కోరారు. జీవో51, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ట్రెజరీ ద్వారా ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ బీమా వర్తింప చేయాలని కోరారు. వారి డిమాండ్లను పరిష్కరిస్తేనే సమ్మె విరమింపచేస్తామని తెలిపారు. జీపీ మండల కార్మికుల మండల అధ్యక్షులు మేదరి రాజేందర్, ప్రధాన కార్యదర్శి జిల్లెల కుమార్, జీపీ సిబ్బంది సదానందం, రాజయ్య మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం వినూత్న రీతిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగులు చేసిన సమ్మె ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తిక్క సంపత్ చిలువేరు ఓధాకర్ సంఘీభావం తెలిపారు. మండల గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌళి మండల అధ్యక్షులు చెప్పాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, కారోబార్లు శివుడు రంజిత్ మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, పొన్నం రఘు, సిబ్బంది జెన్నే రాధా, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం జీపీకార్మికుల నిరవధిక సమ్మె 6వ రోజుకు చేరుకుంది. వళ్లెంకుంట ఎంపిటిసి సభ్యురాలు ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణతో కలిసి ఆయన సమ్మెకు సంగిభావం ప్రకటించి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్మికులు రామిడి శ్రీనివాస్, రామ స్వామి, శ్రీకాంత్,అజ్మత్ హాలీ,శేఖర్, బాపు, రాముడు,గడ్డం రాజా, ఓదమ్మ, వీరమ్మ, సమ్మక్క సౌందర్య పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం కొనసాగింది. మండల అధ్యక్షులు ఠాకూర్ కేసర్ సింగ్, ఉపాధ్యక్షులు సరోజన, జేఏసీ మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి, ఐదు మండలాల ఇన్చార్జి కుమ్మరి రాజబాబు, నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

వాజేడు : గ్రామ పంచాయతీలలో మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేయాలనీ, పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి, కనీస వేతనం అమలు చేయాలనీ కోరుతూ





మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు మండల పంచాయతీ కార్మికుల జెఏసి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. మండల అధ్యక్షులు పూనెం ప్రసాద్,ఉపాధ్యక్షులు తొర్రెమ్ శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పొదిల సత్యనారాయణ, పాయం సత్యనారాయణ,సమ్మయ్య, చిన్నారి, అనసూర్య, గణపతిరావు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : రాష్ట్ర ప్రభుత్వం జిపి కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చాలని సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జిపి కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన వివిధ గ్రామాల సర్పంచ్‌లతో కలిసి మద్దతు తెలిపారు. వారం రోజుల నుండి జీపీ కార్మికుల సమ్మెతో గ్రామాల్లో చెత్తా, చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ మోటె ధర్మారావు, వేములపల్లి గ్రామ సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి, పిడిసిల్ల గ్రామ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి, అంకుషాపురం గ్రామ సర్పంచ్ గాలి చంద్రమౌళి, ఎల్లారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ పెంతల రాజేందర్ రెడ్డి, పోతుగల్లు గ్రామ సర్పంచ్ నరెడ్ల రమాదేవి, కొర్కిశాల గ్రామ సర్పంచ్ దానవేణి రాములు, జీపీ కార్మికులు కుమారస్వామి, రాయరాకుల రమేష్, జగన్నాథం, క్యాతరాజు రాజయ్య, ఎస్.కె అబ్దుల్ ముత్లిబ్ తదితరులు పాల్గొన్నారు.

కాటారం : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం ఆరవరోజు కొనసాగింది. వినూత్న రీతిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామపంచాయతీ సమ్మెకు మద్దతుగా తాపీ సంఘం కార్మికులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తాపీ సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని తీసుకువచ్చి ఏ ఒక్క హెూదాని చెప్పుకోకుండా చేశారని అన్నారు. గ్రామ సర్పంచులు, కార్యదర్శులు కార్మికుల సమ్మెకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. వారి డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. తాపీ సంఘం జిల్లా జేఏసీ నాయకులు శ్రీనివాస్, మల్లేష్, కొండయ్య, రవి, లక్ష్మీనారాయణ, శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు : గ్రామపంచాయతీ కార్మికులకు జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని,మల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని చేపట్టిన నిరవధిక సమ్మె ఆరో రోజు మంగళవారం కొనసాగింది. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జీపీ జెఏసి కన్వీనర్ రఘు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అశోక్, సాంబయ్య, సుధాకర్,సురేందర్, రామకష్ణ, రమేష్, బాబు, మాధవ స్వామి తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ- ములుగు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి రాష్ట్ర ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ కోరారు. గ్రామ పంచాయతీ జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం ఆరవ రోజు కొనసాగింది. వినూత్న రీతిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమం లక్ష్మీదేవి పేటలో నిర్వహించారు. సర్పంచ్ గట్టు కుమారస్వామి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు కెసిఆర్ పాలనలో వెట్టి చాకిరికి గురవుతున్నారని అన్నారు. పనికి తగ్గ వేతనం లభించడం లేదని అన్నారు. పనులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదాలకు గురి అవుతున్న పరిస్థితి ఉందని అన్నారు. పరిశుభ్రతలో మన రాష్ట్రం అనేక అవార్డులు సాధించిన ఘనత గ్రామ పంచాయతీ సిబ్బంది వల్లనేనని అన్నారు. కానీ వీరికి ఏమాత్రం గుర్తింపు లేదన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల కనుగుణంగా ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి వేతనం నెల కు రూ. 19వేలు ఇవ్వాలన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఎవరి బెదిరింపులకు, బుజ్జగింపులకు కార్మికులు తలొగ్గకుండా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సంఘం నాయకులు బిక్షపతి చెవుల రాజయ్య జి లక్ష్మయ్య పాలకుర్తి సురేష్ గుత్తి రవి శేకర్ కిషన్ బి.తిరుపతి కే.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్లలో ఆలయ ధర్మకర్త ఏవీఎల్ఎన్ రావు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో మంగళవారం కోటగుళ్ళ ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మునునూరు నరేష్ ఆయనకు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు.



ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు

తాసిల్దార్‌కు సర్పంచ్ ఫిర్యాదు

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేశారని అందుకుతండా గ్రామ సర్పంచ్ సిద్దంకి భాస్కర్ మంగళవారం మండల తాసిల్దార్ సుమన్‌కు దరఖాస్తు ద్వారా ఫిర్యాదు చేశారు. అందుకుతండా గ్రామ పరిధి చైన్‌పాక శివారు సర్వే నెంబర్ 209లోని 6 ఎకరాల భూమి కబ్జాకు గురైనటు పేర్కొన్నారు. స్పందించిన తాసిల్దార్ సంబంధిత రెవెన్యూ అధికారులను పంపించి దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిద్దంకి భాస్కర్ మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసిన భూమి పక్కనే తన వ్యవసాయ ఉందని పేర్కొన్నారు. తానే కబ్జా చేశానని కొందరు వ్యక్తులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారని అన్నారు. తాను కబ్జా చేస్తే భూమిని ప్రభుత్వానికి అప్పగించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. వెంటనే రెవెన్యూ అధికారులు సర్వే చేయాలని కోరారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

జెడ్పీటీసీ హరిబాబు ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట్

మండల కేంద్రానికి చెందిన గరుకు స్వరూప మంగళవారం మృతిచెందింది. జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు స్వరూప మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 4వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మహ్మద్ బాబర్ నాయకులు తుమ్మల శివ, మునిగల వెంకన్న, కిర్తి రవి, రుద్రబోయిన మల్లేష్, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసుల ఆర్థికసాయం

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రం రామ్ నగర్ కాలనీకి చెందిన జీబు డ్రైవర్ పంబాల సంపత్ రెండు రోజుల క్రితం మృతి చెందాడు. మంగళవారం బాధిత కుటుంబానికి రాంనగర్ కాలనీ వాసులు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల కేంద్ర శివారు రాంనగర్ కాలనీలో జీపు డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్న సంపత్ హఠాత్ మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కాలనీకి చెందిన ప్రముఖులు నగదు, బియ్యం బాధిత కుటుంబానికి అందజేసి అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గురుకుంట్ల కిరణ్, రాజమౌళి, రాజయ్య రాములు, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ 'గుడి' ఆర్థికసాయం

నవతెలంగాణ లింగాలఘనపురం

మండలం లోని కళ్లెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మారపక మనోహర్ తండ్రి లక్ష్మి నారాయణకు ఇటీవల గుండెపోటు రాగా ప్రస్తుతం హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు, జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆయనను పరామర్శించారు. అనంతరం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా నాయకులు బోల్లంపల్లి నాగేందర్, అంతగల్ల రామచందర్, బోయినీ రాజు, కొత్తకొండ గంగాధర్ ఉన్నారు .



జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రాఘవరెడ్డి పేటకు చెందిన నిరుపేద గీత కార్మికుడు కన్నె మహేందర్ వృత్తిలో భాగంగా 15 రోజుల క్రితం చెట్టు పైకి కల్లు తీసేందుకు ఎక్కగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి అగ్ని ప్రమాదానికి గురైయ్యారు. విషయం తెలుసుకున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గీత కార్మికుడు కుమారస్వామిని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్, డైరెక్టర్లతో మాట్లాడి మహేందర్‌గౌడ్‌కు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించినట్టు తెలిపారు. సీఎంరిలీఫ్‌ఫండ్ కూడా ఇప్పిస్తామని తెలిపారు. కుమారస్వామి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఆయన వెంట భూపాలపల్లి జిల్లా గోవ కో కన్వీనర్ బుర్ర రాకేష్ గౌడ్ ఉన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జను విజయ కుమార్ హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం ప్రాథమిక అంచనా ప్రకారం చైనా ను వెనక్కి నెట్టి భారత దేశం జనాభాలో 142 కోట్లతో ప్రథమ స్థానంలో నిలిచిందనని అన్నారు. జనాభా లెక్కల ప్రకారం రోజు రోజుకి జనసంఖ్య పెరగడం వల్ల మానవ వనరులు ఎక్కువై ఉపాధి దొరక్క నిరుద్యోగిత రేటు ఎక్కువవుతుందన్నారు. దీంతో విద్యా ప్రమాణాలు, వైద్య, ఆరోగ్యం, ఆర్థిక అభివద్ధి ఉండదని అన్నారు. డాక్టర్ రాజు, రమేష్, రాజేందర్, రజిత, పరశురాములు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ మేకింగ్‌లో విద్యార్థి అక్షయ ప్రతిభ



గోవిందరావుపేట : అంతర్జాల వినియోగం పోస్టర్ మేకింగ్ పోటీల్లో చల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మారబోయిన అక్షయ ప్రధాన స్థానంలో నిలిచినట్లు విద్యాశాఖ జిల్లా మానిటరింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం ములుగు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉన్నత పాఠశాల స్థాయి అంతర్జాల వినియోగం "పోస్టర్ మేకింగ్"పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్వాయి విద్యార్థిని మారబోయిన అక్షయ 9 వ తరగతి,ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందినది.పోస్టర్ మేకింగ్ లో విద్యార్థికి థీమ్ మరియు గైడ్ టీచర్ గా బూతుక్కారి శ్యామ్ సుందర్ రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని మరియు గైడ్ టీచర్ ను ప్రధానోపాధ్యాయులు కుంజ రాజేశ్వర్ రావు మిగతా ఉపాధ్యాయులు మోలుగూరి రమేష్,ఉప్పుతల ప్రసాద్, దామరాజు సమ్మయ్య,చల్లగురుగుల మల్లయ్య,శ్రీరాముల శ్రీనివాసరావు,అందె రమాదేవి, సుతారి మురళీధర్,పూసం శ్రీదేవి,రాయబారపు దీప్తి,కొత్త వెంకటేష్ అభినందించారు.

మహాదేవపూర్ విద్యార్థుల ప్రతిభ

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించారు. మహాదేవపూర్ విద్యార్థులు వైశాలి అంజలి పాల్గొని ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలో 2 ,3 వ స్థానాల్లో నిలిచారు. వారికి మంగళవారం డీఈవో బహుమతులను అందించారు. బొమ్మపూర్, మహాదేవపూర్ బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

దేవాదుల సృష్టికర్త ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు

టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి పుట్ట రజనీకాంత్

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

దేవాదుల సష్టికర్త ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట రజనీకాంత్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాదుల సృష్టికర్త తానేనని చెప్పుకొస్తున్న ప్రస్తుత ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, దేవాదుల ప్రాజెక్టు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబు ప్రారంభించిన విషయం మరచినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. కులం పేరు చెప్పుకొని ఆస్తులు కూడగట్టుకునే నాయకులు అవసరమాని ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో రాష్ట్ర ఏర్పాటు అనంతరం తొమ్మిది యేండ్లలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య గ్రూపు రాజకీయాలు చేస్తూ,



ఒకరిపైనొకరు నిందలు వేసుకుంటూ పబ్బం గడిపారే తప్ప నియోజకవర్గ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని ధ్వజమెత్తారు. ఆ ఇద్దరి అసమర్థ చేతగాని తనంతో నియోజక వర్గానికి రావాల్సిన టెక్స్ టైల్స్ పార్క్ పరకాలకు అమ్ముకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పాలనలో స్టేషన్ నియోజకవర్గంలో బీటీ రోడ్లు, మండల కాంప్లెక్స్ వంటి ప్రభుత్వ కార్యాలయాలు నెలకొన్నవని గుర్తుచేశారు. ఎమ్మెల్యే రాజయ్యపై విమర్శలు చేస్తున్న కడియం జరగనున్న ఎన్నికల్లో తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తోడు దొంగల్లా నియోజకవర్గంలోని దళితుల అభ్యున్నతి కోసం మాట్లాడటం విడ్డూరంగా ఉందని, దళితులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల అమలు ఎందుకు కావడం లేదని ఏనాడైనా కేసీఆర్ ను ప్రశించలేదని అన్నారు. రెండో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎమ్మెల్సీ కడియం తమరు ప్రకటించిన కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అమలు ఏమైందని అన్నారు. నియోజకవర్గంలో దళిత దొరగా పేరుగాంచిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, అవినీతిలో కూరుకుపోయి నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టిస్తున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను నియోజకవర్గ ప్రజలు ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని ప్రజలంతా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టు ప్రసాద్ బాబు, టిఎన్యుఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముంజ వెంకట్రాజ్యం గౌడ్, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మాదిరెడ్డి ధర్మారెడ్డి, బత్తిని ఎల్లయ్య గౌడ్, రాపర్తి యాకయ్య, మేకల రమేష్, కనకాచారి, సోమనర్సయ్య, కలకోట రమేష్, బొడ్డు సిద్ధిరాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నిమ్మతి శ్రీనివాస్ రెడ్డి వేధింపులు మానుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-జనగామ

సర్వే నంబర్ 401లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారిని నిమ్మతి శ్రీనివాస్ రెడ్డి ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. జనగామ పట్టణంలోని జనగామ శివారులో 401 సర్వే నెంబర్లో అల్లాడి మోహన్‌రావు, ఈశ్వరరావు వద్ద కార్మికులు పేదలు కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలను మంగళవారం జిల్లా కమిటీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ పేదలు ఇండ్లు నిర్మించుకునేందుకు ఇళ్ల స్థలాలు కొనుగోలు చేస్తే స్థలం మాది అంటూ నిమ్మతి శ్రీనివాస్ రెడ్డి అక్రమంగా ఏలాంటి డాక్యుమెంట్లు లేకుండా ప్లాట్లు కొనుగోలు చేసిన వారిపై పెత్తనం చేస్తూ ఆ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. గత 20 సంవత్సరాల క్రితం వివిధ ప్రాంతాల్లో కూలినాలు చేసుకొని పైసా పైసా పోగు చేసుకొని అల్లాడి మోహన్ రావు ఈశ్వర్ రావుల వద్ద ప్లాట్లు కొనుగోలు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఇట్టి భూమికి ఎలాంటి సంబంధం లేని శ్రీనివాస్ రెడ్డి ప్లాట్లు కొనుగోలు చేసుకున్న పేదలను భయభ్రాంతులకు



గురి చేస్తూ ఆక్రమించినందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఈ విషయంలో నాటి కొనుగోలుదారులు సీపీఐ(ఎం) కార్యాలయానికి వచ్చి వారి సమస్యను చెప్పుకోగా జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు విజేందర్, డివైఎఫ్ఐ నాయకులు దూసరి నాగరాజు, కనుక చారి, తమ బృందంతో స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారు వారి స్థలంలో జేసీబీతో చదును చేసుకుంటుంటే వారిని బెదిరించే ప్రయత్నం శ్రీనివాసరెడ్డి చేస్తున్నాడని అన్నారు. ఇప్పటికైనా ఎలాంటి ఆధారాలు లేని శ్రీనివాసరెడ్డి బెదిరింపులకు పాల్పడే చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. అతనికేమైనా హక్కులు, ఆధారాలు ఉంటే చట్ట ప్రకారం పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాధితులు, నాయకులు కానుగంటి పెంటయ్య , ఏపూరి సత్తెమ్మ, సకీర్త మంగ, నంద శ్రీశైలం, ఎర్రం వెంకన్న, మద్దూరు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాటల నివాళి కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల వేదిక ఆధ్వర్యంలో నేడు (బుధవారం) జనగామ జిల్లా కేంద్రంలో జరగనున్న తెలంగాణ ఉద్యమ అమర కళాకారులకు పాటల నివాళి కరపత్రాన్ని మంగళవారం జనగామలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగాబమ్మెర పోతన సాహిత్య వేదిక వ్యవస్థాపకులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడారు. తొలి మలి విడత తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కలం, గళంతో ఉద్యమ సెగను రగిలించిన నాటి నేటి అమర కళాకారులకు పాటలతో నివాళులు అర్పించే గొప్ప సంకల్పంతో రాష్ట్రస్థాయిలో తొలిసారిగా జనగామ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నేడు ఉదయం 11 గంటలకు నెహ్రూ పార్క్ నుండి సభాస్థలి జూబ్లీ ఫంక్షన్ హాల్ వరకు కళాకారులచే ర్యాలీ ప్రదర్శన కొనసాగుతుందని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షులు ఎస్.కె.రాజు, ప్రధాన కార్యదర్శి గట్టగల్ల సంజీవ, కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా.జేరిపోతుల పరశురామ్, కళాకారుల వేదిక నాయకులు జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, చిలుమోజు సాయికిరణ్, సురేష్ మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

జిపి కార్మికులను విస్మరిస్తే ఊరుకునేది లేదు

బిజెపి మండల అధ్యక్షుడు జవహర్ లాల్

నవతెలంగాణ- ములుగు

గ్రామాల పరిశుభ్రత ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను విస్మరిస్తే ఊరుకునేది లేదని బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్లాల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ముందు ఆరు రోజులుగా చేపట్టిన చేపట్టిన జిపి కార్మికుల నిరవధిక సమ్మెకు మంగళవారం బిజెపి నాయకులతో కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం జవహర్‌లాల్ మాట్లాడుతూ న్యాయపరం గా పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించాల్సిందే అన్నారు. వెంటనే వారి డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాసర్ల సురేష్, ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి సంగోజు రమేశ్, మండల ఉపాధ్యక్షులు కొత్త వీరాస్వామి, ఉపాధ్యక్షులు కొడారి రవి, పేరుక రాజు వెంకటేష్ రాజ్ కుమార్,గువ్వ శరత్, తంగెళ్ల పెళ్లి శ్రీధర్, అజ్మీరా రూప్ సింగ్,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు ధరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ప్రతియొక్క రైతు బిమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ మంగళవారం సూచించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఏఓ మాట్లాడారు రైతు చనిపోతే రైతు కుటుబానికి రూ.5 లక్షలు అధించే పథకం రైతు బీమా పథకమన్నారు.ఈ పథకం క్రింద 18/06/2023 వరకు పట్టా పాస్ బుక్కులు వచ్చి ఇప్పటివరకు రైతు బీమా దరఖాస్తు చేసుకొని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 నుండి 59 సంవత్సరాలు (14/08/1964 - 14/08/2005) వయస్సు వారు మాత్రమే అర్హులన్నారు. అలాగే ఇదివరకే రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులు ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామిని ని మార్చాలనుకున్న ఆయా క్లస్టర్ పరిధిలోని ఏ.ఈ.ఓను సంప్రదించేయాలన్నారు. రైతు బీమా దరఖాస్తు కి కావాల్సిన డాక్యుమెంట్స్, అప్లికేషన్ ఫామ్, పట్టాదారు ఆధార్ కార్డు జిరాక్స్ , నామిని ఆధార్ కార్డు జిరాక్స్ , పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీలు జతచేయాల్సి ఉంటుందన్నారు. పట్టాదారు రైతు స్వయంగా వచ్చి రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలో పొడు పట్టాలు పొందిన 209 మంది రైతులు కూడా రైతు భీమా చేసుకోవడానికి అవకాశం వుంది కాబట్టి పోడు రైతులు కూడా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బీమా కోసంరైతులు ధరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

కొత్తగా భూమి రిజిస్టర్ చేసుకున్న రైతులు మరియు ఇంతకుముందు రైతు భీమా చేసుకోని రైతులు ఈ సంవత్సరం రైతు భీమా (రైతు మరణిస్తే వచ్చే 5 లక్షల భీమా) చేసుకోవడానికి అవకాశం ఉన్నది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలోనే మండల వ్యవసాయ అధికారి ఎం ప్రభావతి ఏఈవోలు ధర్మేంద్ర రచన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతే స్వయంగా వచ్చి నామినేషన్ ఫారం మీద సంతకం చేసి భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ ఏఈఓకు అందజేయాలన్నారు. ఇప్పుడు భీమా చేసుకోకపోతే ఇంకో సంవత్సరం వరకు బీమా చేసుకోవడానికి అవకాశం ఉండదన్నారు. రైతు మరణించిన తరువాత వచ్చి ఎంత మంది అధికారులను, ప్రజా ప్రతినిధులను అడిగినా కూడా భీమా సొమ్ము ఇప్పించలేరన్నారు.

చెక్ డ్యామ్ నిర్మాణం సరే... కరకట్ట నిర్మాణమేదీ ?

ఆందోళనలో రైతులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

పేద్దపల్లి జిల్లా అడవిసోమన్ పల్లి,భూపాలపల్లి జిల్లాలోని పివి నగర్ మానేరు సరిహద్దుల్లో ఇరిగెస్ శాఖ ఆధ్వర్యంలో దాదాపు రూ.22 కోట్లతో నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నా పివినగర్ వైపు గుత్తేదారు కరకట్ట నిర్మాణం చేపట్టలేదని,దీంతో తేలికపాటి వర్షాలు కురిస్తే చెక్ డ్యామ్ ప్రక్కనున్న పొలాలు కోతకు గురైయ్యే ప్రమాదం ఉందని మంగళవారం రైతులు అయిత సమ్మిరెడ్డి,భాద్రపు సమ్మయ్య, బొమ్మ ప్రతాప్ రెడ్డి,డబ్బేట రవి,చందు,ఎనగంటి మధుసూదన్ రావు, ముత్తయ్య,రాజయ్య,వీరయ్య,లచ్చిరెడ్డి, ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు చెక్ డ్యామ్ ప్రక్కన సైడ్ కు కరకట్ట కట్టాలని పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు,గుత్తేదారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఇప్పటికైనా కరకట్ట నిర్మాణం చేపట్టకపోతే ప్రధాన రహదారిపై రాస్తోరోకోలు చేస్తామని రైతులు హెచ్చరించారు.

ప్రధాన రహదారిపై గుంతలను పూడ్చాలి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి నుండి స్టేషన్ ఘన్‌పూర్‌కు పోయే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు వెంటనే పూడ్చాలని బమ్మెర గ్రామ నివాసి ఆదర్శ రైతు కళ్లెం పరుశరాములు కోరారు. మండల పరిధిలోని బమ్మెర శివారులోని మాంగల్య ఫంక్షన్ హాల్ వద్ద మంగళవారం వారు మాట్లాడారు. మాంగల్య ఫంక్షన్ హాల్ ఎదురుగా సోమేశ్వర స్టోన్ క్రషర్‌కు వెళ్లే దారిలో రెండు చోట్ల బీటీ రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయని అన్నారు. రెండు నెలలు గడిచినా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఇటీవల జరిగిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రోడ్డుపై ఏర్పడిన గుంతకు ఎదురుగా గల మాంగల్య ఫంక్షన్ హాల్‌లో నాలుగైదు సందర్భాలలో సమావేశాలు జరిగినా రోడ్డుపై ఏర్పడిన గుంతలను గుర్తించకపోవడం ఆశ్చర్యకరమన్నారు. రోడ్డు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయినా స్పందించకపోవడం బాధాకరంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే తగు చర్యలు చేపట్టి రోడ్డు మరవద్దు చేయాలన్నారు.

బీఆర్ఎస్ గ్లోబల్ ప్రచారం పజలు నమ్మొద్దు

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క



నవతెలంగాణ- ములుగు

బీఆర్ఎస్ నేతలు చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు నమ్మవద్దని, మరోసారి మోసం చేసేందుకు ఇలాంటి గ్లోబల్ ప్రచారానికి బిఆర్ఎస్ నేతలు పూనుకున్నారని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. మంగళవారం సీతక్క నవతెలంగాణతో మాట్లాడుతూ దేశం లోనే మొట్ట మొదటి సారిగా రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని ఆమె గుర్తు చేశారు.రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని,రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి మరో సారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు.రైతులకు ఏక కాలంలో రైతు రుణమాఫీ చేస్తాం అని మోసం చేసింది కెసిఆర్ కదా అని,ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కొనే దిక్కు లేదనీ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే 2 లక్షల రుణమాఫీ చేస్తాం అని వరంగల్ రైతు డిక్లరేషన్ లో ప్రకటించినం,రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం కాదు నాణ్యమైన 8 గంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందని రేవంత్ రెడ్డి అంటే దానిని వక్రీకరిస్తు బీఆర్ఎస్ నాయకులు పబ్బం గడపాలని చూస్తున్నారని ఆరోపించారు.

ఆహారపదార్థాలను అధికారుల పరిశీలన

నవతెలంగాణ-మహాదేవపూర్

గిరిజన వసతి గృహాలకు అందించే ఆహారపదార్థాలను భూపాలపల్లి, ములుగు ఏటీడీఓ గుగులోత్ దేశిరామ్‌నాయక్, జీసిసి మేనేజర్ బానోత్ హరిలాల్ ఆధ్వర్యంలో గిరిజన సహకార సంఘ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 47 రకాల ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ పాఠశాల బాలికలు)జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ లత, డిప్యూటీ వార్డెన్ శైలజ. గురుకులం బాలురు డిప్యూటీ వార్డెన్ లక్ష్మీ ప్రియాంక, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శివరాజం నాగేంద్ర, శారద, శివలక్ష్మి, దివ్య శ్రీ, వార్డెన్లు శైలజ, వనిత, జీసీసీ సిబ్బంది పాల్గొన్నారు. నేటి నుండి అన్ని ఆశ్రమ పాఠశాలలకు వసతి గృహాలకు గురుకులలకు త్వరిత గతిన ఆహార పదార్థాలు సరఫరా చేయాలని ఆదేశించారు.



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ జాతీయ అవార్డు సాధనకు కృషి

జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా



నవతెలంగాణ-రేగొండ

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ జాతీయ అవార్డుకు మండలంలోని చెన్నాపూర్ గ్రామం ఎంపిక కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నాపూర్ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి గ్రామంలోని వలు అంశాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. గ్రామంలోని వ్యక్తిగత, కమ్యూనిటీ మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, సిసి రోడ్లు , అంగన్వాడి సెంటర్, జిపి బిల్డింగ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరంగ్రామంలోని ప్రాథమిక పాఠశాల లోని తరగతి పిల్లలను వారిచే వారి పేర్లను బ్లాక్ బోర్డుపై రాపించి, విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని తరగతి గదులు శిథిలావస్థకు చేరుకోవడం గమనించిన కలెక్టర్ సంబంధిత పంచాయతీ రాజ్ ఏఈ కి వెంటనే మరమ్మతులు చేయవలసిందిగా ఆదేశించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్ రూమ్ లోని స్మార్ట్ టీవీ పని తీరును కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు సందర్శించి వాటిని ఉపయోగంలో లేనట్లు గమ నించి ఐరన్ పోల్లు పెయింటింగ్ వేయాలని సూచించారు. గత హరితహారంలో బృహత్ పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కల వివరాలను అడిగి తెలుసుకుని వాటి మేరకు మొక్కలు లేకపోవడం గమనించి వాటి విలువను సంబంధిత ఎంపీడీవో,పంచాయతీ కార్యదర్శి, ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్ నుండి రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ సంవత్సరం హరితహారంలో మొక్కలు నాటే ప్రదేశాలను డిఆర్డిఏ పీడీ నుండి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ లో జాతీయ స్థాయికి జిల్లా నుంచి చెన్నాపూర్ గ్రామం ఎంపిక కావడం జరిగిందని, వచ్చేవారం నుంచి జాతీయస్థాయి నుంచి అధికారులు వచ్చి గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తారని, అప్పటిలోపు గ్రామంలో ఉన్న చిన్న చిన్న పనులను పూర్తి చేసుకోవాలని తెలిపారు.గ్రామంలోని ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డు ఉండాలని, ప్రభుత్వ కార్యాలయంలో తప్పనిసరిగా టాయిలెట్లు ఉండాలని, బావులు బోరింగ్ ల వద్ద ఇంకుడు గుంతలు వేయాలని, ఇతర అంశాలను సైతం వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనులకు అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం అందిస్తుందని, జాతీయస్థాయిలో మన గ్రామానికి మంచి గుర్తింపు వచ్చే అవకాశం లభించిందని, త్వరితగతిన పెండింగ్ పనులు పూర్తి చేసుకుంటే ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పీడీ పురుషోత్తం, ఎంపీడీవో సురేందర్ గౌడ్, ఎంపీఓ రాంప్రసాద్, ఏపీవో జమీర్ పాష, స్థానిక సర్పంచ్ ప్రణతి శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్మికులకు సమ్మెకు బీఎస్పీ ములుగు జిల్లా కమిటీ మద్దతు

బీఎస్పీ ములుగు జిల్లా ఇన్‌చార్జి వీరబోయిన రాజేందర్ ముదిరాజ్



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రము లో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ 6వ రోజు సమ్మె నిర్వహిస్తున్న పంచాయితీ కార్మికులకు బీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బీఎస్పీ ములుగు జిల్లా ఇంఛార్జి విరబోయిన రాజేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశంలోనే అధ్యధిక జీతం పెంచుకున్న ముఖ్య మంత్రి పేద బహుజనులైన పంచాయితీ కార్మికులకు ఎందుకు కనీస వేతనం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికుల కు జీవో 51 ప్రకారం అమలు చేసే మల్టీ పర్పస్ పని విధానం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బహుజన ముఖ్య మంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జిపి కార్మికుల ఉద్యమానికి పూర్తి మద్దతు తెలిపారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ అధికారం లోకి రాగానే జీపి కార్మికులను పర్మినెంట్ చేస్తామని ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ కుమార్ మాట్లాడుతూ బీఎస్పీ అధినేత్రి మాయావతి యూపీ సీఎంగా ఉన్నప్పుడు గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేశారని, తెలంగాణ ప్రభుత్వం ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. తెలంగాణ లో నిరుద్యోగుల, రైతుల, విద్యార్థులు, కార్మికుల పక్షాన కేవలం బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనునిత్యం పోరాడుతున్నారని అన్నారు. నాడు టీఎస్పీఎస్సీ లో జరిగిన అవకతవకలు, విద్యుత్ ఉద్యోగులు, పంచాయితీ సెక్రటరీలు, నేడు పంచాయతీ కార్మికులకు అండ గా పోరాటం చేస్తుంటే, ప్రతి పక్ష కాంగ్రెస్, బిజెపిలు ప్రభుత్వాన్ని ఎందుకు నిలదేయటం లేదని ప్రశ్నించారు. బీఎస్పీ మాత్రమే పంచాయితీ కార్మికులకు పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. బిజెపి అధికారం లో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు పర్మినెంట్ చేయలేదు అని నిలదీశారు. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ అగ్రవర్ణ పార్టీలు కాబట్టి బహుజనుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ములుగు అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎండి సలీమ్, మండల నాయకులు పవన్ కళ్యాణ్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

రోజుకు రూ.33 వేతనంతో వంటలెలా చేయాలి

ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య



నవతెలంగాణ- ములుగు

రోజుకు రూ.33 వేతనంతో వంటలెలా చేస్తారని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని డిఇఓ కార్యాలయం ముందు కార్మికులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఏఐటియుసి ములుగు జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ 2022 ఫిబ్రవరిలో వంట కార్మికులకు వేతనం పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించరని, కానీ జీతాలు అందని సందర్భంగా చేసిన మరొక పోరాటం వల్ల ఫిబ్రవరి 2023 న జీతం పెంచుతున్నట్లు జీవో 8 విడుదల చేయడం జరిగిందని అన్నారు. నేటికి ఐదు నెలలు కావస్తున్న వేతనం చెల్లించలేదు అన్నారు. వెంటనే వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐటియుసి నాయకులు ముత్యాల రాజు, కొక్కుల రాజేందర్,సామల రమ, గున్నాల రాజకుమారి, పోరెడ్డి ప్రమీల, జనగాం శోభ, పోచమ్మ, ప్రమీల,సరోజన, ఫర్వీణ, రమణ, ఉమ, శ్రీనివాస్ ,స్వరూప, సుజాత,సీత, మహాలక్ష్మి, ముత్యం రవీంద్ర,, సుగుణ,,శోభ,రమ,చీకుర్తి ప్రమీల, లక్ష్మి, సునిత,జయ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్లు పొందాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిపి

గిరిజన విద్యార్థులు గిరిజన గురుకుల బాలికల, బాలుర కళాశాలలో అడ్మిషన్లు పొందాలని మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర స్పోర్ట్స్ కళాశాల ఆవరణలో స్పాట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌సీఓ హాజరై పదో తరగతిలో మెరిట్ ప్రకారం 10 నుంచి 8 వరకు జీపీఏ సాధించిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి ఆయా గ్రూపుల వారీగా సీట్లను భర్తీ చేశారు. ఏటూరునాగారం స్పోర్ట్స్ కళాశాల, మహబూబాబాద్, మరిపెడ, రెడ్యాల, ములుగు, కాటారం, దామెరవంచ ఈ 8 కళాశాల్లో 51 మందిని ఇంటర్ ప్రథమ సంవత్సరంలో స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయగా ఇంకా 152 సీట్లు ఖాళీలున్నాయన్నారు. పై మూడు జిల్లాల్లోని గిరిజన బాలురు వచ్చి వెంటనే స్పాట్ అడ్మిషన్ పొందాలన్నారు. అదేవిధంగా జయశంకర్, మహబూబాబాద్, ములుగు జిల్లాలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలల్లో 170 సీట్లు ఖాళీగా ఉన్నాయని, వాటిల్లో కూడా విద్యార్థినులు వచ్చి చేరాలని ఆమె కోరారు. సర్టిఫికెట్లను పరిశీలించి నిబంధనల ప్రకారం భర్తీ చేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ నారాయణనాయక్, ముత్తయ్య, దాన్‌సింగ్, రాజేందర్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఇల్లాలి ఆరోగ్యమే ఇంటికి సౌభాగ్యం

జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఇల్లాలి ఆరోగ్యమే ఇంటికి సౌభాగ్యమని జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘణపురం 3 వెల్నెస్ సెంటర్(నబ్ సెంటర్)లో నిర్వహించిన మహిళలకు ప్రతి మంగళవారం ఆరోగ్య క్లినిక్ క్యాంప్‌ను ఆయన సందర్శించి వైద్యులు, సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో గల ప్రతి మహిళ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రపంచ ఆరోగ్య మహిళ దినోత్సవం రోజున ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు రాష్ట్రంలో 100 ఆరోగ్య మహిళా క్లినిక్లను ప్రారంభించారు. అందులో భాగంగా మన ములుగు జిల్లాలో వెంకటాపురం మండలంలోని ఎదిరా, ఏటూరు నాగారం మండలంలోని రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 3 సబ్‌సెంటర్‌లో ప్రారంభించినట్లు తెలిపారు. అప్పటినుండి ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రాలలో మహిళ డాక్టర్లచే స్త్రీలలో సంభవించే రుగ్మతలను పరీక్షించడం జరుగుతుంది. 18వ మంగళవారం కావడంతో సందర్శించామన్నారు. ఈ క్యాంప్‌లో 82 మందికి డాక్టర్ సుమలత పరీక్షలు చేసి 28 మందికి అవసరమైన పరీక్షలకు శాంపిల్స్ తీసుకొని టీ హబ్ ములుగు పంపించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా రెండు ఆరోగ్య మహిళ క్లినికల్ లో 2764 మంది స్త్రీలను పరీక్షించి 16 మంది స్త్రీలను హయ్యర్ సెంటర్ ముందు పరీక్షలు నిమిత్తం పంపించినట్టు తెలిపారు. ఇందులో 87 మందికి చికిత్స పూర్తి కాగా, 380 మందికి రెండు ఆరోగ్య మహిళా క్లినిక్ నుంచి శాంపిల్ తీసి పంపించగా 30 మందికి సాధారణమైన జబ్బు ఉన్నట్లు తేలింద్నారు. ఇందులో 9 మందికి సర్వైకల్ క్యాన్సర్, 9 మందికి రొమ్ము క్యాన్సర్, 11 మందికి హైపోథైరాయిడిజం, 31 మందికి చిన్న చిన్న అనారోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. అందుకోసం మహిళలు ముందస్తుగా పరీక్షలు చేయించుకొని ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ పవన్, డాక్టర్ సుమలత, సీహెచ్‌ఓ శారద ఉన్నారు.

జీపీ సిబ్బంది సమస్యలనుపరిష్కరించాలి : రాపర్తి రాజు



నవతెలంగాణ-జనగామ

గ్రామపంచాయతీ సిబ్బంది ఉద్యోగుల సమస్యలను సత్తనమే పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ రాపర్తి రాజు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె మంగళవారం నాటికి ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నుండి ఆర్టీసీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు గ్రామపంచాయతీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా జేఏసీ జిల్లా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా కన్వీనర్ పగిడిపల్లి మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాపర్తి రాజు హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జనగామ మండల నాయకులు గ్రామపంచాయతీ ఉపాధ్యక్షులు రామగుండం రామనర్సింహులు, దేవర శ్రీశైలం, పుట్టల సుదర్శనం, బీరుని బాల నరసయ్య.. కమటం వినయ్ కుమార్, ఎస్ కే పాష, మామిడాల రమేష్, కాజల్ రమేష్ చారి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నిరసన : పాగాల సంపత్‌రెడ్డి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

సీఎం కేసీఆర్ రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ, కేవలం 3గంటలిస్తే చాలునని అంటున్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, రేవంత్ వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఈక్రమంలో మంగళవారం చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలో జాతీయ రహదారిపై జెడ్పీ చైర్మన్, ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉన్నదని గుర్తు చేశారు. తెలంగాణ రైతన్నకి 24 గంటలు ఉచిత విద్యుత్ వద్దంటున్న కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నేడు ప్రతీ మండలం, గ్రామాల్లో, జిల్లా వ్యాప్తంగా, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మల దహనం చేయాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు రమేష్ నాయక్, పల్లా యువసేన అధ్యక్షుడు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి, యూత్ జిల్లా నాయకులు నోముల సాయి చరణ్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, మండల కోఆర్డినేటర్లు పోలేపల్లి రంజిత్ రెడ్డి, సర్పంచులు లోడేం రజితరవీందర్, స్వప్న వెంకటేష్, ఎంపిటిసిలు కంకటి రవీందర్, ఉమా సమ్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు హరిబాబు, యాకుబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



మళ్ళీ డుమ్మా కొట్టారు ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా సమస్యలను మండల ప్రజాపరిషత్ సమావేశం దృష్టికి తీసుకపోవడానికి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన నిర్వహించే సర్వసభ్య సమావేశం ప్రతి మూడు నెలలకొక్కసారి ఎంపిడిఓ నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. సభకు హాజరు కావాల్సిన 15 గ్రామాల్లో 15 మంది సర్పంచ్‌లు, ఎంపిపితోపాటు ఆరుగురు ఎంపిటిసి సభ్యులు ఉండగా వీరిలో తాడిచెర్ల సర్పంచ్ సుంకరి సత్తయ్య,ఎంపిటిసి-2 మల్కా కవిత, వళ్లెంకుంట ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, అడ్వాలపల్లి సర్పంచ్ రాజు నాయక్, కొయ్యూర్ సర్పంచ్ సిద్ది లింగమూర్తిలు మాత్రమే హాజరై, మిగతవారు గైహహజరైయ్యారు. ప్రాథమిక వైద్య, ఎక్సైంజ్, అటవీశాఖ,రెవెన్యూపశు సంవర్ధక, రోడ్డు రవాణా శాఖల అధికారులు గైహాజరైయ్యారు. సమావేశానికి తప్పకుండా హాకరు కావాలని,హాజరు కావాల్సిన బాధ్యత వారిపై ఉన్న కొన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టడం,ఖాళీ కుర్చీలు దర్శనమివ్వడం విశేషం.



పోరాటం చేస్తే అరెస్ట్ చేయడం సరికాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాము తాడిచెర్ల భూ నిర్వాసితుల సమస్యలపై పోరాటం చేస్తే కుట్రపూరిత చర్యకు పాల్పడి,కొయ్యూర్ పోలీసులచే అక్రమంగా అరెస్ట్ చేయించడం సరికాదని వార్డు సభ్యుడు బండి స్వామి,బొబ్బిలి రాజు గౌడ్, రామిడి గట్టయ్య,ఆర్ని సత్యనారాయణ, అజ్మత్ అలీ, సుంకరి రాణి ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు మంగళవారం తెల్లవారుజామున అరెస్ట్ చేసి కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో సాయంత్రం వరకు దాదాపు 12 గంటలపాటు నిర్బంధించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓసీపీకి డేంజర్ జోన్లో ఉన్న భూ నిర్వాసితులకు రెవెన్యూ, జెన్కో అధికారులు న్యాయం చేసేంత వరకు తమ పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు.

ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు కిషోర్

నవతెలంగాణ- కాటారం

ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కిషోర్ మాట్లాడుతూ విద్యా సంస్థల లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తూ విద్యార్థులకు చదువుని అమ్ముకుంటూ వారికి చదువుదూరం అయ్యేలా కార్పొరేట్ శక్తులు వ్యవహరిస్తున్నాయి విమర్శించారు. ఫీజులను నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రభుత్వ అధికార యంత్రాంగం పట్టించుకోకుండా కార్పొరేట్ వ్యక్తులకు కొమ్ము కాస్తూ విద్యను నీరుగారుస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇంటింటికి తిరుగుతూ ముందస్తు అడ్మిషన్లు చేస్తూ ముందుగా అడ్మిషన్లు చేస్తే ఫీజుల్లో రాయితీ అంటూ తల్లిదండ్రులను మభ్యపెడుతు ఆశ చూపుతున్నారని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వాధికారులు స్పందించి ఫీజులు నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరేష్ తరుణ్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలి





నవతెలంగాణ-బయ్యారం

ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులును నియంత్రించాలని ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు దేవేందర్ తెలిపారు. మండలం కేంద్రంలోని ముస్తఫా నగర్ లో పిడిఎస్యు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 17,500 ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపించడం లేదని విమర్శించారు. కార్పొరేట్ విద్యా సంస్థల మీదున్న ప్రేమ ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యాసంస్థల మీద లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రభుత్వం లాలూచీ విధానానికి నిదర్శనమన్నారు. ఎవరికి వారు ఇష్టానుసారంగా వారికి నచ్చిన విధంగా ఫీజులు నిర్ణయించుకొని విద్యార్థుల నుండి మొక్కుపిండి వసూలు చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. పాఠశాలలో వ్యాపార కేంద్రాలుగా మార్చుకొని స్టేషనరీ సైతం తమ పాఠశాలలోనే విక్రయిస్తూ విద్యావ్యవస్థకే మచ్చ తెచ్చే విధంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల తీరు కనిపిస్తుందన్నారు. డొనేషన్ల పేరుతో పాటు ఫీజులు అధికంగా వసూలు చేయడంతో పాటు యూనిఫాంలో పుస్తకాలు తమ వద్ద కొనుగోలు చేయాలంటూ తల్లితండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపించారు.

12న జరిగే బందుకు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థి తల్లిదండ్రులు బంద్ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, అబ్దుల్ కలాం, చంటి, ప్రవీణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో అడ్డగోలు ఫీజులును నియంత్రించాలని, ప్రభుత్వ విద్య సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నేడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎఐఎస్ఏఫ్ ,పిడిఎస్ యు జిల్లా నాయకులు మాగం లోకేష్ ,బానోత్ దేవేందర్ లు అన్నారు. స్దానిక సిపిఐ పార్టీ కార్యాలయం లో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 17,500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని,ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ ,నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు నిర్ణయించుకొని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ముక్కుపిండి ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నేడు తలపెట్టిన విద్య సంస్థల బంద్ కు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు బంద్ కు సహకరించాలని కోరారు.ఈ సమావేశం లో నాయకులు భరత్,నవీన్, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

పనులను అడ్డుకున్న కార్మికులు

నవతెలంగాణ-గార్ల

గ్రామ పంచాయతీ కార్మికుల కు ప్రభుత్వం ఇచ్చిన హమిలను తక్షణమే అమలు చేయాలని గత వారం రోజుల నుండి సమ్మె చేస్తుండగా సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలను ప్రభుత్వం మాను కోవాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గ్రామ పంచాయితీ కార్మీకుల జెఎసి పిలుపులో భాగంగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుండగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయివేటు వ్యక్తులను పెట్టి పనులు చేయిస్తుండగ మంగళవారం పంచాయతీ కార్మికులు పనులు అడ్డుకొని రోడ్డు పై బైటాయించి నిరసిన వ్యకం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లు గా అనేక అవస్థలు పడుతూ పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికుల కు సరైన వేతనాలు లేక, పని భారమైన ఎప్పటికైనా ప్రభుత్వం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారని చెప్పారు. గ్రామ పంచాయతీ కార్మికుల కు ప్రభుత్వం ఇచ్చిన హమిలను అమలు చేయాలని అందోళన చేస్తున్న సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బయట కార్మికుల ను తీసుక వచ్చి పనులు చేస్తూ సమ్మెను విచ్ఛిన్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పనులు చేపట్టేందుకు వచ్చిన బయట వ్యక్తులను వెంటనే పంపించాలని డిమాండ్ చేస్తూ రోడ్డు పై బైటాయించి అందోళన చేయగా సంబంధిత అధికారులు తాత్కాలిక పనులు చేసేందుకు వచ్చిన బయట వ్యక్తులను అక్కడ నుండి పంపిచగా అందోళన విరమించారు.

అనంతరం ప్రదర్శన గా వెళ్ళి స్దానిక అంబేద్కర్ విగ్రహానికి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా నాయకులు యం.గిరిప్రసాద్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి, మండల అధ్యక్షలు పిడమర్తి దాసు, కార్యదర్శి దస్తగిరి, నాయకులు ఉపేందర్, కిరణ్, కిషన్, సర్వయ్య, శ్రీను, బద్రు, అశోక్,కిషోర్, తిరుపతయ్య,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ డివిజన్ పరిధిలో ఉన్న సంక్షేమ హస్టల్లకు సొంత భవనాలను ప్రభుత్వం వెంటనే నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సూపరిండెంట్ కు అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తొర్రూర్ లో కాలేజీలకు, హస్టల్లకు సొంత భవనాలు లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..అద్దే భవనాలు శిధిలావస్థకు చేరడం వలన పెచ్చులు ఊడి పడుతున్నాయని అన్నారు. అలాగే అద్దే భవనాలో కనీస మౌలిక వసతులు లేక, సరిపడ మూత్రశాలలు లేక ఇబ్బందిగా మారింది అన్నారు. తొర్రూర్‌లో విద్యా వ్యవస్థ కుంటుపడిందన్నారు. ఏళ్ల తరబడి ఇన్చార్జి ఎంఈఓ తో కాలం వెళ్ళబుచ్చుతున్నారని, ప్రభుత్వం వెంటనే విద్యాశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి, తొర్రూర్ కు రెగ్యులర్ విద్యాశాఖ అధికారిని నియమించాలని ఆయన కోరారు. తక్షణమే తొర్రూర్ లో సంక్షేమ హస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని,అలాగే ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదురు అజిత్, మహమ్మద్ అమీర్, మండల నాయకులు శ్రీకాంత్, మహేష్, నరేష్, ప్రిన్స్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్‌పీ అనుబంధ సంఘాల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-గార్ల

బహు జనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పడిన బిఎస్ పి పార్టీ ని రానున్న ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గం లో నీలిరంగు జెండా ను ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు శ్రమించాలని రాష్ట్ర కో -ఆర్డినేటర్ డాక్టర్ వెంకట చౌహాన్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాదావత్ ప్రతాప్ లు అన్నారు. స్దానిక వర్తక సంఘం భవనంలో జరిగిన అ సంఘం పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో నూతనంగా ఎన్నుకున్న బిఎస్ పి పార్టీ అనుబంధ సంఘాల కమిటీ ని అ పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.పార్టీ మండల ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఆంగోత్ రాంకుమార్, కార్యదర్శిగా మాలోత్ సుధాకర్, మీడియా ఇంచార్జ్‌గా హలవత్ వాగ్యా, యూత్ ప్రెసిడెంట్‌గా వాంకుడోత్ సంతోష్, వైస్ ప్రెసిడెంట్ గా బానోత్ జీవన్, బివిఎఫ్ కార్యదర్శిగా వాంకుడోత్ మోహన్ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన పలువురు బిఎస్ పి పార్టీ లో చేరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ నాయకులు దయాకర్ మౌర్య, సత్యనారాయణ,కాంతారావు,బయ్యారం,కామేపల్లి మండలాల కార్యదర్శి లు వినయ్, శ్రీనివాస్, రమణి శశికళ, సంపత్ ,సతీష్ ,వినోద్, గోబిన్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ సంఘీభావం

నవతెలంగాణ-కొత్తగూడ

గ్రామ పంచాయతీలలో కరోబార్, బిల్ కలెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న వారిని తక్షణమే పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న, మిడితపల్లి యాకయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల పెంపుతో పాటు పర్మినెంట్ చేయాలని డిమాండ్ తో చేపట్టిన సమ్మె మంగళవారంకు 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు నినాదాలు చేస్తూ ఎంపీడీవో కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని అంబేద్కర్‌కు సమస్యలతో కూడిన అవినీతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం లో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మెకు మద్దతుగా జిపి కార్మికులు చేస్తున్న సమ్మె లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూర్చొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరబోయిన మొగిలి,కార్లాయి ఎంపీటీసీ వెంకన్న, కార్లాయి ఉపసర్పంచ్ ప్రసాద్,జిపి సిబ్బంది వెంకన్న, రమేష్, యాకయ్య, సుమన్ పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : ఇనుగుర్తి మండల కేంద్రంలోని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించడమైనది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. గ్రామపంచాయతీ కార్మికుల దీక్షలకు ఆటో యూనియన్ అధ్యక్షులు తమ్మడపల్లి వెంకట సాయిలు కార్యదర్శి పప్పుల యాకయ్య కోశాధికారి గోపందాస్ కష్ణ ఉపాధ్యక్షులు ఆవుల యాకయ్య సంఘీభావం తెలిపారు . గ్రామపంచాయతీ మండల అధ్యక్ష కార్యదర్శులు బోళ్ల రాములు బూర యాక లక్ష్మి ,నవీన్ శ్రీను గడ్డం యాదగిరి నాగయ్య ప్రసాద్ బూర వెంకటమ్మ ఎల్లమ్మ సుగుణ పార్వతమ్మ ఇద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : గ్రామ పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు జీఓ నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలేక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని తదితర డిమాండ్లతో జులై 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మె శిభిరం వద్దకు భారత కార్మిక సంఘాల సమాఖ్య బృందం వెల్లి గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకి సంఘీబావం తెలియచేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు మదార్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకోవడం కోసం గత 6 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని అన్నారు. సమ్మెని విచ్చినం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తాంగా 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో యాభై వేయిల మంది గ్రామ పంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారని, వీరిలో పారిశుద్ధ్య కార్మికులు, స్విపర్లు, పంపు ఆపరెటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలేక్టర్లు వివిధ కేటగిరిలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఖిల్, బాలు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.